ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

19-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 199 పేజీలు: 14 వెల: 6.50

## పార్లమెంటులో బిసి బిల్లు పెట్టండి..

## ముంబయి గణేశ మండపానికి రూ. 474 కోట్ల ఇన్సూరెన్స్

5లో



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

# విదేశీ ఉద్యోగాలలో యువతకు తోడ్పడండి

### కేంద్రమంత్రులు జైశంకర్, గడ్కరీ, నడ్డాను కోరిన లోకేష్

### విశాఖలో ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డేటా సిటీ ఏర్పాటుకు సహకరించండి

### టెక్నాలజీ హబ్‌గా మారుతున్న ఎపి: మంత్రి లోకేష్

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నుంచి ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళ్లే యువతకు సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నంలో ఎంఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్,డాటా సిటీ ఏర్పాటుకు కేంద్రం సహకారం అందించాలని రాష్ట్ర విద్య ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో సోమవారం నుంచి పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ విశాఖపట్నంలో డాటా సిటీని అభివృద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ హబ్‌గా తయారవుతుందని చెప్పారు. దీనికి సహకారం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవాన్ని కల్పించేందుకు ప్రవాస భారతీయ భీమా యోజన వంటి పథకాలను విస్తరించాలి.

ఎపిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్కిల్ కాంక్లేవ్ నిర్వహణలో భాగస్వామ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బృందం సింగపూర్ పర్యటన వివరాలు,వివిధ రంగాల్లో రాష్ట్ర అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో జరిగిన చర్చల గురించి లోకేష్ వివరించారు. ఎపికి చెందిన సుమారు 35 లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉద్యోగ,వ్యాపార రంగాల్లో ఉన్నారు. కార్మికుల భద్రత,ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం,రాష్ట్ర స్థాయిలో

>>2



సోమవారం 10 గేట్లు ఎత్తిన శ్రీశైలం

## వర్షాలపై సిఎం సమీక్ష

**విజయవాడ, ఆగస్టు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కుండపోతగా కురుస్తున్న వర్షాలపై సిఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌తో సోమవారం సచివాలయంలో సమీక్షించారు. అల్పపీడనం వాయుగుండంగా మారుతుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేయా

>>2



సోమవారం 26 గేట్లు ఎత్తిన నాగార్జున సాగర్



## హలో! మోడీజీ!

### ప్రధానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

### ట్రంప్‌తో చర్చలపై వివరించిన వైనం

**మాస్కో, ఆగస్టు 18:** రష్యా అధ్యక్షుడు పుతిన్ సోమవారం ప్రధాని నరేంద్ర మోడీకి ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కా వేదికగా జరిగిన సమావేశానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ప్రధాని మోడీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. 'డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కా భేటీకి సంబంధించిన వివరాలను పంచుకున్నందుకు పుతిన్‌కు ధన్యవాదాలు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని భారత్ మొదటి నుంచి

>>2

# రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ. 904 కోట్లు

### కృష్ణా నదిపై ఐకానిక్ వంతెనకు అద్భుత డిజైన్

### మంగళగిరి ఆత్మకూరు వద్ద జ్యుయెలరీ పార్కు

### ఈ సీజన్‌లోనే రాజధానికి సమగ్ర రూపం: సిఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సిఆర్‌డిఎ అథారిటీ సమావేశం 9 ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సిఆర్‌డిఎ అథారిటీ తన ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్‌వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్‌లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు కూడా అథారిటీ ఆమోదించింది.

మంగళగిరిలోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేసేందుకు భూ సమీకరణ చేయాలన్న సిఆర్‌డిఎ ప్రతిపాదనకు అథారిటీ అమోదాన్ని తెలియచేసింది. దీని కోసం ప్రత్యేకంగా ఎల్పీఎస్ నిబంధనలకు కూడా అథారిటి ఆమోదించింది. మరోవైపు గోల్డ్ క్లస్టర్ వద్ద ప్రత్యేక ఎకోసిస్టంవచ్చేలా మౌలికసదుపాయాలను ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రూ.5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని.. 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సిఆర్‌డిఎ అథారిటి అభిప్రాయం వ్యక్తం చేసింది. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ పంచాయితీల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ కింద రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం

>>2



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన వాహనం

## బస్సును ఢీకొన్న టెంపో

### తనకల్లు మండలంలో ఘోర విషాదం

### నలుగురు మృతి, ఒకరి పరిస్థితి విషమం

### ఏడుగురికి తీవ్ర గాయాలు

**కదిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** తమ కుటుంబం అంతా చల్లగా ఉండాలన్న పవన్ కుమార్ ఆశలు అడిఆశలు చేస్తూ మృత్యువు రోడ్డు ప్రమాద రూపంలో వచ్చి భక్తులను కబళించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఇందుకుసంబంధించిన వివరాల్లోకి వెళ్తే కర్ణాటకలోని బళ్లారికి చెదిన వేల్పుల పవన్‌కుమార్ అనే వ్యక్తి ఈ నెల 14వ తేదిన తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల దర్శనం కోసం ప్రైవేట్ టెంపో ట్రావెల్స్‌ను (కెఎ17 సి 3998) నెంబర్ గల బండిని అద్దెకు తీసుకుని వెళ్లాడు. బళ్లారి నుంచి అరుణాచలం, తిరుమల

>>2

# పర్యాటకాభివృద్ధికి కేంద్రం హామీ



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో భేటీ అయిన మంత్రి కందుల దుర్గేష్

### రూ. 270 కోట్ల మూడు ప్రాజెక్టులకు డిపిఆర్‌లు సమర్పించిన మంత్రి దుర్గేష్

### కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పర్యా టక, సాంస్కృతిక అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చెప్పినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సోమవారం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర పర్యాటక అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ సుమన్ బిల్లాలతో భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక, సాంస్కృతిక, వారసత్వ అభివృద్ధికి సంబంధించి దాదాపు రూ.270 కోట్ల విలువైన మూడు పర్యాటక ప్రాజెక్టుల డిపిఆర్‌లు సమర్పించారు. ప్రధానంగా లేపాక్షిలో కల్చరల్ సెంటర్, పర్యాటక, మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.103 కోట్లు, లంబసింగిలో పర్యాటకులకు ఆహ్లాదకరమైన, అద్భుతమైన అనుభవాల కల్పనకు రూ.99.87 కోట్లు, బుద్ధిస్ట్ సర్క్యూట్ సమీపంలో టెంట్ సిటీల ఏర్పాటుకు రూ.77.32 కోట్లు అవసరమవుతాయని సంబంధిత డిపిఆర్‌లను కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కుమంత్రి కందుల దుర్గేష్ సమర్పించారు. అదే విధంగా ప్రపంచ స్థాయి హోదా కల్పనలో భాగంగా యూనెస్కో జాబితాలో లేపాక్షికి గుర్తింపు అంశంపై చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకులకు మధురమైన అనుభవాలకు కల్పించేందుకు ఆంధ్ర కశ్మీర్‌గా పేరొందిన లంబసింగిలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్, బౌద్ధ వారసత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో తొట్లకొండ, నాగార్జున కొండ తదితర బుద్ధిస్ట్ సర్క్యూట్‌లలో టెంట్ సిటీలు, చారిత్రక, వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన లేపాక్షిలో కల్చరల్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి సమర్పించినట్లు తెలిపారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో పర్యాటకుల వసతి వ్యవధి పెరుగుతుందని, స్థానికంగా ఉపాధి కలుగుతుందని తెలిపారు. వీటన్నింటికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

లలిత కళలను ప్రోత్సహించేందుకు, యువ కళాకారులకు మద్దతుగా విశాఖపట్నంలో లలితకళా అకాడమీ ప్రాంతీయ కేంద్రంఏర్పాటుచేయాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలు చేసేందుకు విజయవాడలోని జివిఆర్ మ్యూజిక్, డ్యాన్స్ కాలేజీలో

>>2

## మాజీ మంత్రి కాకాణికి బెయిల్

### నేడు విడుదలయ్యే అవకాశం



**నెల్లూరు క్రైం, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి హై కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. రుస్తుం మైనులో అక్రమ మైనింగ్ చేపట్టారంటూ అయన పైన కేసు నమోదైంది. అక్రమ మైనింగ్ కేసులో అరెస్టు అయిన కాకాణి గోవర్ధన్ రెడ్డి గత 80 రోజుల పైబడి రోజులుగా నెల్లూరు జైల్లోనే ఉన్నారు. ఆయనపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. అన్ని కేసుల్లో బెయిల్ వచ్చినా.. మైనింగ్ కేసులో మాత్రం ఈరోజే బెయిల్‌వచ్చింది. సాంకేతికంగా ఆయన రేపు జైలు నుంచి బయటకు రానున్నారు. అయితే కాకాణి గోవర్ధన్ రెడ్డి పాస్‌పోర్ట్ కోర్టుకు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మాజీ మంత్రిపై నమోదైన 8 కేసుల్లో ఏడింటిలో ఇప్పటికే బెయిల్‌రాగా మొదటగా నమోదైన మైనింగ్ కేసులో చివరగా బెయిల్ రావడం గమనార్హం.

## మరో 24 గంటలు భారీ వర్ష సూచన

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం మరింత బలపడి సోమవారం సాయంత్రం తరు వాత వాయుగుండంగామారే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రకు మరో 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్ష సూచనలు ఉన్నట్లు పేర్కొంది. భారీ వర్షాల నేప థ్యంలో అధికారయంత్రాంగం అప్రమత్తమైంది. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసిన అధికారులు, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.రాయలసీమ జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, శ్రీకాకుళం, విజయనగరం,మన్యం అల్లూరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. విశాఖపట్నం,అనకాపలి ,,కాకినాడ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. కోసనీమ, తూ.గో.,పశ్చిమ గోదావరి,ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలుకురిసే అవకాశం ఉంది. కృష్ణా,

>>2



సోమవారం విజయవాడలో వ్యవసాయ కమిషనర్, ఇతర అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

## ఎరువుల పంపిణిలో సమస్యలు రానివ్వొద్దు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, ఆగస్టు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, ప్రణాళిక బద్ధంగా జరిగేటట్లుగా సరైన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యవసాయ అధికారులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అదేశించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఎరువుల పంపిణీ సజావుగా సాగుతున్నాకూడా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలుసుకున్న మంత్రి విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీ రావు, మార్క్ ఫెడ్ ఎండీ మనజీర్ జిలాని సాముస్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులు మొత్తం 16.73 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ఉందని, వాటిలో యూరియా 6.22 లక్షల మెట్రిక్‌టన్నులు, డిఎపి 2.60 లక్షల మెట్రిక్ టన్నులు, ఎంఒపి 0.70 లక్షల మెట్రిక్ టన్నులు, యస్‌యస్‌పి 0.94 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్‌లు-6.30లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉందని కమిషనర్ ఢిల్లీరావు

>>2

# కొత్త మద్యం పాలసీ ఆరంభం

### •సెప్టెంబరు 1 నుంచి అమలు • ఉదయం 10 నుంచి రాత్రి 12దాకా బార్లకు అనుమతి

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** మూడేళ్ల కాలపరిమితో రాష్ట్రంలో నూతన బార్ పాలసీని అమలు చేయనున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ తెలిపారు.. సోమవారం ఐహెచ్‌సీ భవన్‌లో గల ఎక్సైజ్ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తో కలిసి ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 275 ద్వారా ఈ నెల 13 న నూతన మద్యం పాలసీ విడుదల చేసిందన్నారు. సెప్టెంబర్ 1, 2025 నుంచి మద్యం పాలసీపై రాష్ట్రంలో కొత్త విధానం అమల్లోకి వస్తుందన్నారు. 1 సెప్టెంబర్, 2025 నుంచి 31 ఆగస్టు, 2028 వరకు ఈ విధానం వచ్చే మూడేళ్ల పాటు రాష్ట్రంలో అమలులో ఉంటుందన్నారు. గతంలో వేలం వేయడం ద్వారా బార్లను కేటాయించగా, ఇప్పుడు లాటరీ పద్ధతిని అమలు చేస్తున్నామన్నారు. దీనికోసం 840 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కొత్త విధానంలో ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లు తెరిచి ఉంటాయన్నారు. ప్రస్తుత పాలసీ ప్రకారం రాత్రి 11 గంటల వరకు మాత్రమే బార్లు తెరిచి ఉండేవన్నారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ. 35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ. 55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ. 75 లక్షల చొప్పున బార్ల లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఏడాది 10 శాతం లైసెన్స్ ఫీజు అన్ని కేటగిరీలకు పెరుగుతుందన్నారు. గీత కార్మికుల కులాల కోసం 10 శాతం బార్లను రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ చేసిందన్నారు. వీటికి సాధారణ బార్ ల లైసెన్సు రుసుముల్లో 50 శాతం తక్కువగా రుసుముగా ఉండనుందన్నారు. అన్ని బార్లను లాటరీ పద్ధతిన జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో తీయడం జరుగుతుందన్నారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాల్సి ఉండేదన్నారు. ఈ సారి ఈ నిబంధనను

>>2



# అమరావతిలో ఇ-పార్కు

### రూ. 5వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు: మంత్రి నారాయణ

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి పరిధిలో దాదాపు రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటయ్యే ఇ-పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు పురపాలకాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. తద్వారా 20 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రితెలిపారు. రిటర్నబుల్ ప్లాట్స్‌లో అసైన్ భూమి అని పేర్కొనటం వల్ల తాము నష్టపోతున్నామన్న రైతుల విజ్ఞప్తి మేరకు అసైన్ అనే పదాన్ని తొలగించాలని సిఎం ఆదేశించారని తెలిపారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సిఆర్‌డిఎ అథారిటీ సమా

>>2

19-8pg2exHMNWJQE.qxd:19-8pg2exHMNWJQE.qxd 1/1/02 8:01 AM Page 1






ఎన్నికల కమిషన్ నిర్వహించిన బీహార్ ఓటర్ల సవరణకు నిరసనగా సోమవారం పార్లమెంటు వద్ద ప్రదర్శన జరిపిన మల్లికార్జున ఖర్గే, అఖిలేష్ యాదవ్ ప్రభృతులు

# అమరావతిలో ఇ-పార్కు

>> వేశంలో వివిధ అంశాలపై చర్చించారు. స్పెషల్ పర్పస్ వెహికల్ కింద అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు వివిధ ప్రాజెక్టులు చేపట్టేందుకు అనుమతులు మంజూరు చేశారని వ్యాఖ్యానించారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కోసం 2 ప్యాకేజీల కింద నీటిని శుద్ధి చేసేందుకు రూ.411 కోట్లతో ఒక ప్యాకేజీ, నీటి సరఫరా కోసం రూ.376 కోట్లతో మరో ప్యాకేజీకి ఆమోదం తెలిపారని వివరించారు. ఎస్ఆర్ఎం, విట్ సంస్థలకు మెడికల్, డెంటల్, పారామెడికల్ కళాశాలల ఏర్పాటుకు చెరో 100 ఎకరాలు కేటాయింపునకు నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు.

సోమవారం సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ29 గ్రామాల పరిధిలో సిఆర్‌డిఎ అధ్యయనం చేసి ఇచ్చిన నివేదిక ఆధారంగా సిఎం నిర్ణయాలు తీసుకున్నారని వెల్లడించారు. నీటి సరఫరాకు రూ. 64.35 కోట్లు, సీవరేజ్ వాటర్‌కు రూ. 110 కోట్లు, రహదారులకు రూ. 339.04 కోట్లు, వీధి దీపాలకు రూ. 12.25 కోట్లతో పనులకు ఆమోదం తెలిపామని వెల్లడించారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ 78.01 ఎకరాల్లో ఏర్పాటు కోసం భూ సమీకరణ చేయాలని నిర్ణయించామని అన్నారు. మార్చి 31 కల్లా దాదాపు 4 వేల గృహాలను పూర్తి చేసి అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. వచ్చే మూడున్నరేళ్లలో ప్రధాన రహదారులు, వాటి అనుబంధ పనులను మరియు రెండున్నరేళ్లలో లేఅవుట్లలోని అన్ని పనులను పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి జైశంకర్‌తో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

# రూ. 904 కోట్లు

>> తెలిపింది. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధృవీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. అమరావతి రాజధాని నగరంలో సివరేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రూ. 411 కోట్లు, అలాగే వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు సీఎం అధ్యక్షతన అథారిటీ ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

**ఈ సీజన్‌లోనే రాజధానికి ఒక రూపం**

రాజధానిలో చేపట్టే నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేలా ఆన్ లైన్‌లో ఉంచాలని అన్నారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలు పూర్తి చేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్ సిటీ లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సిఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ , రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు.

రాజధాని ప్రాంతంలో కాలుష్య రహిత పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రతిష్టాత్మక బయో ఇంజినీరింగ్ యూనివర్సిటీ కూడా అమరావతికి రానుందని సిఎం పేర్కొన్నారు. దేశంలో మరే ప్రాంతానికీ లేని భౌగోళికపరమైన సానుకూలతలు అమరావతికి ఉన్నాయని... అందుకే ఇక్కడ చేపట్టే నిర్మాణాలన్నీ ఐకానిక్‌గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రాజెక్టు పరిధిలోనూ ఆర్థిక కార్యాకలాపాలు జరిగేలా ప్రణాళికలు ఉండాలని సిఎం సూచించారు. సిఆర్‌డిఎ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ కె.విజయానంద్, పురపాలక, సిఆర్‌డిఎ, ఎడిసికి చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పర్యాటకాభివృద్ధికి కేంద్రం హామీ

>> కళాక్షేత్ర ఆడిటోరియం నిర్మాణం, రాష్ట్ర విభజన అనంతరం ఎపిలో తెలుగు భాష, సాహిత్యాన్ని, సంగీత, నృత్య, నాటక కళలను సంరక్షించేందుకు, ప్రోత్సహించేందుకు, రచయితలకు అవకాశాలు కల్పించేందుకు సాహిత్య అకాడమీ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా అభ్యర్థించానన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు సూర్యరాయ ఆంధ్ర నిఘంటువును పునర్ముద్రించాలని, భవిష్యత్ తరాలకు అందజేయాల్సిన అవసరాన్ని వివరించానని తెలిపారు. సింగపూర్ విజిటర్ సెంటర్, దుబాయ్ టూరిజం హబ్ ల మాదిరిగా రాష్ట్రంలో పర్యాటక మౌలిక సదుపాయాలు, సందర్శకుల సౌకర్యాలు మరింతబలోపేతం చేసేందుకు,అంతర్జాతీయ పర్యాటక డెస్క్ లు, ప్రధాన పర్యాటక అగ్రిగేటర్లకు స్థలాలు, వీసా ఫెసిలిటేషన్ కౌంటర్లు ఏర్పాటు కోసం రూ.100 కోట్లతో అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఎక్స్ పీరియన్స్, ఇంటర్ ప్రెటేషన్ మరియు ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఏపీటీఐఎఫ్‌సీ) ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరానన్నారు. ఇప్పటికే ఈ విషయమై అమరావతిలో 5 ఎకరాల భూమికి సిఎం చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రికి మంత్రి దుర్గేష్ వివరించారు. పై అభ్యర్థలకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని రాష్ట్ర మంత్రి దుర్గేష్ కోరారు. భేటీలో భాగంగా రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, అమరావతిలో పర్యాటక భవన్ అంశం చర్చకు వచ్చిందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అదేవిధంగా గతంలో సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకించి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజాప్రతినిధులతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని సంబంధిత పర్యాటక ప్రాంతాల అభివృద్ధి అంశాన్ని ఈ సందర్భంగా కేంద్రమంత్రితో మంత్రి దుర్గేష్ చర్చించారు.

# ఏకగ్రీవంగా ఉపరాష్ట్రపతి?

### ఇవిధ విపక్షాలతో చర్చిస్తున్న ఎన్‌డిఎ నేతలు

### ఖర్గేకు ఫోన్ చేసిన రాజ్‌నాథ్

### పోటీ రహితంగా ఎన్నుకొందామన్న జెపి నడ్డా

#### తమిళనాడు నేత కావడంతో రాధాకృష్ణకు డిఎంకె మద్దతు?

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు18: మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ ప్రధాని మోదీని కలిశారు. సోమవారం మధ్యాహ్నం ఢిల్లీ చేరుకున్న రాధాకృష్ణన్ ఆ వెంటనే ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. అంతకుముందు ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, కిరణ్ రిజిజు, ప్రహ్లాద్ జోషి, భూపేంద్రయాదవ్ సహా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ థావడే స్వాగతం పలికారు. ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌ను, ఆదివారం సాయంత్రం బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఎంపిక చేసింది.ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్నికైనందుకు రాధాకృష్ణన్‌కు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలంగా ప్రజాసేవ, వివిధ రంగాల్లో ఆయనకున్న అనుభవం దేశాన్ని సుసంపన్నం చేస్తుందని ఆయన్ని అభినందించారు. ఎల్లప్పుడూ అదే అంకితభావంతో దేశానికి ఆయన సేవలు కొనసాగించాలని కోరారు.

ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జగదీప్ ధన్‌ఖడ్ అకస్మాత్తుగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తరుణంలో ఎన్‌డీఏ తదుపరి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ప్రకటించారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సహా సీనియర్ నాయకులు పాల్గొని ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా ఉపరాష్ట్రపతి ఎన్నికలు సెప్టెంబర్ 9న జరగనున్నాయి. రాజ్యాంగం ప్రకారం ఉప రాష్ట్రపతి పదవీకాలం ఐదు సంవత్సరాలు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 64, 68 నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారు.

ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎంపికయ్యేందుకు ఎన్డీయే ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తోంది. పార్టీ తరఫున కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ వివిధ పార్టీల నేతలకు ఫోన్లు చేసి తమ ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, ఏకగ్రీవంగా ఎంపికయ్యేందుకు మద్దతు ఇవ్వాలని ఫోన్లు చేస్తున్నారు. ఎన్‌డిఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతివ్వాలని ఎఐసిసి మల్లి ఖార్జున ఖర్గేను రాజ్‌నాథ్ కోరినట్లు సమాచారం.రెండు సార్లు కోయంబత్తూరు నుంచి లోక్‌సభ ఎంపీగా విధులు నిర్వర్తించిన సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఇప్పటికే విపక్షాలను నడ్డా కోరారు. మరోవైపు ఎన్‌డీఏ తరఫున ఉపరాష్ట్రపతి ఎన్నికను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పర్యవేక్షిస్తారని తెలిసింది.

పోలింగ్ ఏజెంట్‌గా పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు వ్యవహరిస్తారని సమాచారం.సీపీ రాధాకృష్ణన్ తమిళనాడకు చెందిన వ్యక్తి కావడం వల్ల ఆ రాష్ట్రంలోని అధికార డీఎంకే నుంచి మద్దతు లభిస్తుందని బీజేపీ భావిస్తోంది. ఈ క్రమంలోనే విపక్షాలు ఎలాంటి వైఖరిని అనుసరిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో భారత రాష్ట్రపతి ఎన్నిక ఉత్కంఠగా మారింది.ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడం పట్ల తమిళనాడు అధికార డిఎంకె సీనియర్ నేత టీకేఎస్ ఇళంగోవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వ్యక్తి అయినప్పటికీ ఈ నిర్ణయం వల్ల తమ రాష్ట్రానికి ప్రత్యేకంగా జరిగే మంచి ఏమీ ఉండదని అభిప్రాయపడ్డారు. తమకు ఎలాంటి ప్రయోజనం లేనప్పుడు రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇండియా కూటమి తీసుకున్న నిర్ణయానికే తమ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఇప్పటివరకు తమిళనాడును అన్నివిధాలుగా అవమానిస్తున్న కేంద్రం, వచ్చే ఏడాది రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న తరుణంలోనే తమిళులకు మేలు చేశామని చెప్పుకోవడానికి ఈ నామినేషన్ అంశాన్ని తెర పైకి తీసుకువచ్చిందని ఇళంగోవన్ ఆరోపించారు. ఉప రాష్ట్రపతి పదవిలో కొత్తగా నియమితులయ్యే వ్యక్తి ఆ హోదాలో ఐదేళ్లు కొనసాగుతారని చెప్తున్నప్పటికీ, రెండేళ్ల తర్వాత మరో వ్యక్తికి ఆ పదవిని కట్టబెడతారని వ్యాఖ్యానించారు. బీజేపీ ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో ఆ పార్టీని అధికారంలోకి రానివ్వమని అన్నారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడంపై శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్

రౌత్ స్పందించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ఎన్డీఏ అభ్యర్థి కావడం వల్ల ఆయనకు మద్దతు ఇవ్వలేమని అన్నారు. మహారాష్ట్రకు సంబంధం ఉన్న వ్యక్తులు ఇలాంటి రాజ్యాంగ పదవులకు ఎంపిక అయితే ఆనందిస్తామని చెప్పారు.

తాము ఇండియా కూటమిలో ఉన్నందున ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై ఉద్ధవ్ ఠాక్రేతో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడారని పేర్కొన్నారు. గతకొంతకాలంగా తమిళనాడు ప్రభుత్వానికి, కేంద్రానికి మధ్య విభేదాలు నెలకొన్నాయి. పాఠశాలల్లో త్రిభాషా విధానం, కేంద్ర నిధుల్లో కోత, భాషా వివాదం, రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రవర్తన వంటి విషయాల్లో ఇరువైపుల నుంచి పరస్పర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కేంద్రం హరిస్తోందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పలుమార్లు ఆరోపించారు.

# మరో 24 గంటలు భారీ వర్ష సూచన

>>ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

మత్సకారులు వేటకు వెళ్ళవద్దని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో వివరించారు.ఈ క్రమంలోవిజయవాడలో తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి.

**రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షపాతం నమోదు**

పాడేరు మండలంలో అత్యధికంగా 16.1 సెం.మీ వర్షపాతం నమోదు
చీడికాడ మండలం (అనకాపల్లి జిల్లా)లో 15.5 సెం.మీ వర్షపాతం
మాడుగుల(అనకాపల్లి జిల్లా)లో 15 సెం.మీ వర్షపాతం
కె.కోటపాడు(అనకాపల్లి జిల్లా)లో 15 సెం.మీ వర్షపాతం
పెదగంట్యాడ(విశాఖ జిల్లా)లో 14.9 సెం.మీ వర్షపాతం
దేవరపల్లి(అనకాపల్లి జిల్లా)లో 14.9 సెం.మీ వర్షపాతం
కొత్తవలస(విజయనగరం జిల్లా)లో 14.4 సెం.మీ వర్షపాతం
గాజువాక(విశాఖ జిల్లా)లో 14.1 సెం.మీ వర్షపాతం
చోడవరం(అనకాపల్లి జిల్లా)లో 14.1 సెం.మీ వర్షపాతం
ఆనందపురం(విశాఖ జిల్లా)లో 13.7 సెం.మీ వర్షపాతం నమోదైంది.ఇక సోమవారం గడిచిన 12 గంటల్లో పాడేరులో 16 సెం.మీ. అత్యధిక వర్షపాతం
7 ప్రాంతాల్లో 10 సెంటీమీటర్లకు మించి వర్షపాతం నమోదు
చోడవరంలో 14, భీమిలిలో 13, వేపాడలో 13 సెం.మీ. వర్షపాతం
అనకాపల్లిలో 12.2, నర్సీపట్నంలో 11, విశాఖలో 11 సెం.మీ. వర్షపాతం
ఎలమంచిలిలో 10, మందసలో 8, ఎస్.కోటలో 8 సెం.మీ. వర్షపాతం
రణస్థలంలో 7, తునిలో 6, విజయనగరంలో 5.9 సెం.మీ. వర్షపాతం
పలాసలో 4.7, నందికొట్కూరులో 5.4, కర్నూలులో 3.8 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

**ప్రకాశం బ్యారేజీకి ఎగువ నుంచి వస్తున్న వరద నీరు**

విజయవాడ ప్రకాశం బ్యారేజీకి ఎగువ నుంచి వస్తున్న వరద నీరు చేరుతుంది,
ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీకి 2.89 లక్షల క్యూసెక్కుల నీరు
బ్యారేజీ నుంచి దిగువకు 3.20 లక్షల క్యూసెక్కులు విడుదల
బ్యారేజీ 60 గేట్లు 8 అడుగులు, 9 గేట్లు 7 అడుగులు ఎత్తిన అధికారులు
ఒక గేటును పూర్తిగా మూసివేసినట్లు చెప్పిన జలవనరుల శాఖ
ప్రస్తుతానికి ప్రవాహం తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన షెడ్యూల్‌లో స్వల్పమార్పులు!

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన షెడ్యూల్డ్‌లో స్వల్పమార్పులు చోటు చేసుకున్నాయి.ఆయన ఈ నెల 20న ఉప రాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి నామినేషన్లల్లోను, అంతకు ముందు ఎన్డీఏ పక్షాల సమావేశంలో పాల్గొంటారని సమాచారం అందుబాటులోకి వచ్చింది.ఆయన పర్యటన షెడ్యూల్డ్‌లో తాజా మార్పులు చోటు చేసుకున్నట్లు సమాచారం!.ఆయన ఈ నెల 20న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం ఢిల్లీ వెళ్తారంటున్నారు.

## మాజీ సిఎం వైఎస్‌జగన్‌కు రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం వైఎస్‌జగన్‌కు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేసారు.ఉప రాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని రాజనాథ్‌సింగ్ ఫోన్‌లో జగన్‌ను కోరారు.బిజెపి ప్రతిపాదనపై పార్టీ నేతలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని జగన్ ఆయనకు తెలిపినట్లు సమాచారం.ఈ విషయంలో వైఎస్సార్సీ బిజెపి ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించే అవకాశమున్నట్లు ఆ పార్టీ కీలక నేతల ద్వారా సమాచారం. కాంగ్రెస్‌కు జగన్ తమ పార్టీని సుదీర్ఘం కాలం నుంచి దూరంగా ఉంటున్నారు.

## సిఎం సమీక్ష

>> లని సిఎస్‌కు సూచించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో పలుచోట్ల నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహించడం, కొండప్రాంతాలు కోతలకు గురికావడంతో అధికారులు ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలుచేపట్టాలని స్పష్టం చేశారు. భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సమాచారం అందించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని... అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సిఎం అన్నారు.

## వారం - వర్జ్యం

19-08-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
ఏకాదశి మ.3.35
ఆరుద్ర రా.1.09
వర్జ్యం : మ.12.49-2.22
దు.ఉ.8.25-9.16, 2) రా.11.34-12.25
శుభసమయం: ఉ.6.30-7.15
రాహుకాలం – మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం** :సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ప్రయాణాలు.

**వృషభం** : భూ వివాదులు కుటుంబ సమస్యలు తీరి ఊరటచెందుతారు. ధన లాభం.

**మిథునం**: రాజకీయ రంగాలలోని వారికి యోగదాయకమైన కాలం. మధ్యవర్తిత్వం లభించదు.

**కర్కాటకం** :శ్రమకు తగిన ఫలితం ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టినా ముందుకు సాగవు.

**సింహం**: ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఆరోగ్య విషయంలో మెలుకువ అవసరం.

**కన్య** : కుటుంబ సమస్యలు కొంతవరకు తీరతాయి. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**తుల** : పట్టుదలతో ముందుకు సాగుతారు. బంధువులనుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**వృశ్చికం**: వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు**: పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మకరం**: అప్రయత్న కార్యసిద్ధి. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం**: హోదాలు, ఉన్నత పదవుల్లో ఉన్నవారితో పరిచయాలు ఏర్పడతాయి.

**మీనం** : వ్యాపారాలు లాభాలబాటలో సాగుతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# యువతకు తోడ్పడండి

>> ఆయా ఒప్పందాలను అమలు చేయడంలో ఏపీ ముందంజలో ఉంటుందని మంత్రి లోకేష్ అన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్,ఇనిస్టిట్యూషనల్ పార్టనర్ షిప్స్ కోసం నూపుణ్య భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడంలో ఏపి ప్రభుత్వం చురుగ్గా పనిచేస్తోంది. వివిధ పారిశ్రామిక సంస్థలు,ఉద్యోగార్థులను అనుసంధానించే ఏకీకృత వేదికగా నేపుణ్యం పోర్టల్‌ను త్వరలో ప్రారంభించబోతున్నాం. నైపుణ్యం కల్గిన యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలను కల్పించడానికి,పెట్టుబడులు,సాంకేతిక పరిజ్ఞానాన్ని రప్పించడానికి జపాన్,కొరియా,తైవాన్లతో కలిసి మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్ షిప్ అరేంజ్‌మెంట్,ఉమ్మడి ప్రాజెక్టుల ఏర్పాట్లపై దృష్టి సారించాం.ఆంధ్రప్రదేశ్ యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు డాటా షేరింగ్ సహకారాన్ని అందించాల్సిందిగా కేంద్రమంత్రి జైశంకర్‌కు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

**కేంద్ర మంత్రులు నడ్డా, హార్దీప్ సింగ్‌లతో నారా లోకేష్ భేటీ**

ఢిల్లీ పర్యటనల్లో భాగం కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రులు జెపి నడ్డా, హార్దీప్ సింగ్‌లతో నారా లోకేష్ భేటీ అయ్యారు.లోకేష్ విజ్ఞప్తి మేరకు ఎపిలో యూరియా సమస్యను ఈ నెల 21లోగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి జెపీ నడ్డా వాగ్దానం చేసారు. ఎపిలో బిపిసిఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించాలని,ఓఎన్‌జిసికి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కేంద్రమంత్రి హార్దీప్ సింగ్ పురీని మంత్రి నారా లోకేష్ కోరారు.

## కేంద్ర మంత్రి సర్బానంద సోనేవాల్‌తో లోకేష్ భేటీ

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర షిప్పింగ్, ఓడరేవులు, జలరవాణాశాఖల మంత్రి సర్బానంద సోనేవాల్‌తో మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ భేటీకి సంబంధించిన విషయాలను మీడియాకు లోకేష్ వెల్లడించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన మారిటైమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పోర్టుల ఆధారిత అభివృద్ధి, జలరవాణా ప్రాజెక్టులకు సహకారం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద హామీ ఇచ్చిన దుగరాజపట్నం ఓడరేవును వేగవంతం చేయాలని సూచించారు. దుగరాజపట్నం నౌకానిర్మాణం, ఓడరేవు క్లస్టర్ అభివృద్ధి కోసం గుర్తించారని అన్నారు. అక్కడ ప్రధాన ఓడరేవుతోపాటు రెండు వేల ఎకరాల్లో రూ.3,500 కోట్ల పెట్టుబడితో నౌకా నిర్మాణం, మరమ్మతు కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయనిమంత్రి నారా లోకేష్.తెలిపారు.తన పర్యటనల్లో భాగంగా నారా లోకేష్ ఉప రాష్ట్రపతికి ఎన్డీఏ అభ్యర్థిగా ఎన్నికైన రాధాకృష్ణన్‌ను కలిసారు.

# సమస్యలు రానివ్వొద్దు

>> మంత్రికి వివరించారు. కేంద్రం నుండి ఆగస్ట్ నెలకు సంబంధించి రావల్సిన ఎరువులు రాష్ట్రానికి సరైన సమయంలో అందలేదని దాంతో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి ఇప్పటివరకు 10.39 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చాయని, ప్రారంభ నిల్వలు 7.13 లక్షల మెట్రిక్ టన్నులతో కలిపి మొత్తం 17.53 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉంచామని, 10.96 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందచేశామని, 6.56 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంస్థలు, ప్రైవేటు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను రైతులకు సకాలంలో అందచేశాం, అయినా కూడా పలు ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన ఎరువులు ఆర్ ఎఫ్ సీ రామగుండం నుండి 19,000 మెట్రిక్ టన్నులు, కాకినాడ పోర్ట్ కు రావాల్సిన ఎరువులు కనీసం 30,000 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్ట్‌కు రావాల్సిన 18,500 మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి వచ్చేలా చర్యలు చేపడతామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. యూరియా కొరత కావాలని సృష్టిస్తే ఎవరిని ఉపేక్షించమని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

# కొత్త మద్యం పాలసీ ఆరంభం

>> సడలించడం జరిగిందన్నారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్నిప్రభుత్వం కల్పించింది కాని కొన్ని సందర్భాల్లో ఇంకో 15 రోజుల్లోగా రెస్టారెంట్ ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి ఏడాది 10 శాతం ఫీజు పెంచుతామన్నారు. గతంలో ఒకేసారి ఆగస్ట్ లోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదన్నారు. ఈసారి 6 సార్లుగా చెల్లింపులు చేయవచ్చన్నారు. ఇవాల్టి నుంచి ఈ నెల 26 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 28 న లాటరీ తీసి బార్లు కేటాయిస్తామన్నారు. ధరఖాస్తుదారులు అప్లికేషన్లను ఆన్ లైన్, ఆఫ్ లైన్, హైబ్రిడ్ మోడ్ లోనూ ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఎంతో పారదర్శకంగా బార్ పాలసీ తీసుకురావడం జరుగుతుందన్నారు. కొత్త వారు ఈ బిజినెస్ లోకి రావడానికి కొన్ని మార్పులు చేశామన్నారు. గతంలో బార్లు ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవన్నారు. ఈసారి ఉదయం 10 నుంచి రాత్రి 12 వరకు బార్లకు అనుమతి ఉంటుందన్నారు. అన్ని కేటగిరీలో అప్లికేషన్ ఫీజు 5 లక్షలు గా నిర్ణయించామన్నారు. గతంలో కేటగిరీల బట్టి 7.5 లక్షలు, 10 లక్షల వరకు బార్ల అప్లికేషన్ ఫీజు ఉండేదన్నారు. కొన్ని చోట్ల మద్యం సిండికేట్లు కొత్త వారిని రాకుండా చేసే అవకాశం ఉందని, వాటిని ఆపేందుకు కొత్త నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గతంలో కంటే లైసెన్స్ ఫీజు 70 నుంచి 50 శాతానికి తగ్గాయన్నారు. ఎయిర్ పోర్ట్సు లో బార్ల లైసెన్స్‌కు ప్రభుత్వంనుంచి త్వరలో గైడ్‌లైన్స్ రావాల్సి ఉందన్నారు.

# హాలో! మోడీజీ!

>> పిలుపునిస్తోంది. ఈ విషయంలో అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తాం' అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ప్రధాని మోడీ, పుతిన్‌లు మాట్లాడుకోవడం పది రోజుల్లో ఇది రెండోసారి. ఈ నెల 8న కూడా ఇరు నేతలు ఫోన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను మోడీకి పుతిన్ వివరించినట్లు తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు పిఎంఒ వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధం ఆపేందుకు అలాస్కా వేదికగా ఇటీవల ట్రంప్, పుతిన్ మధ్య రెండున్నర గంటలకుపైగా జరిగిన చర్చలు ఎటూ తేలకుండానే ముగిసిన విషయం తెలిసిందే.

# బస్సును ఢీకొన్న టెంపో

>> దర్శనం అనంతరం సోమవారం తెల్లవారు జామున 4 గంటలకు కుటుంబ సభ్యులతో కలిసి తిరుగు ప్రయాణం అయ్యారు. అయితే తాను ఒకటి తలచినా, దైవం ఒకటి తలచిందన్న చందాన 9 గంటల ప్రాంతంలో సత్యసాయి జిల్లా తనకల్లు మండలం మండిపల్లి క్రాస్ వద్ద వారు ప్రయాణిస్తున్న టెంపో ట్రావెల్ వెళ్లి మరో టెంపో ట్రావెల్‌ను ఓవర్ టేక్ చేయబోయి మదనపల్లి నుంచి కదిరి వైపు వెళ్తున్న ఏపిఎస్ ఆర్టిసి బస్సును ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించారు. అదుపు తప్పడంతో మదనపల్లికి వెళ్తున్న ఆర్టిసి బస్సును ఢీ కొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్ఐ గోపి ప్రమాద విషయం తెలుసుకుని అక్కడ పరిస్థితిని సమీక్షించారు. ఈ రోడ్డు ప్రమాదంలో పవన్‌కుమార్ అత్త అనసూయమ్మ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగాగాయపడిన మణికంట(36), నాగేంద్రప్ప(35), జాన్వి(4)లు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మృతి చెందారు. రిత్విక పరిస్థితి ప్రస్తుతం అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వెనుకవైపు వస్తున్న మరో టెంపో వాహనం, ముందున్న టెంపో వాహనంను ఢీ కొనడంతో రోడ్డుప్రమాదం జరిగింది. పోలీసులు పవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే కదిరి ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ప్రమాద ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**రోడ్డు ప్రమాదంలో నలుగురు మరణించడం బాధాకరం : రవాణాశాఖ మంత్రి మండ్లిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

సత్యసాయి జిల్లా తనకల్లు మండలం మండిపల్లి వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడం బాధాకరమని, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదం జరిగిందన్న సంఘటనపై మంత్రి వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# భక్తుల భద్రతే ధ్యేయంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు



- తొమ్మిది రోజులు రద్దీ, వాహనాల రాకపోకలపై అంచనాకు సాంకేతిక సాయం
- ఆర్టీసి బస్సుల్లో భక్తులు కొండకు చేరుకునేలా ప్రణాళికలు
- జిల్లాయంత్రాంగంతో సమీక్షలో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల భద్రతే ధ్యేయంగా ప్రణాళికలు రూపొందించి సమన్వయంతో వ్యవహరించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు సూచించారు. బ్రహ్మోత్సవాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు తిరుమలకు వచ్చే భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలు అంచనా వేసేందుకు సాంకేతిక సాయం తీసుకోవాలని నిర్ణయించారు. వీలైనంత వరకు బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులను తిరుమలకు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భక్తుల భద్రత, రద్దీ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. సెప్టెంబర్ 24వతేదీ బుధవారం నుండి అక్టోబర్ 2వతేదీ గురువారం వరకు తిరుమలలో నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తుల రద్దీ నియంత్రణ, మాఢవీధుల్లో వాహనసేవల వీక్షణకు గ్యాలరీల్లో సౌకర్యాలు,అదనపు సిబ్బంది నియామకం తదితర అంశాలపై సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం జగదీశ్,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ శ్యామల రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 24నుండి మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఆలయంలోపల, గ్యాలరీల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భద్రత పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వాహనాల పార్కింగ్‌కు అసౌకర్యం కలగకుండా జిల్లా పోలీసులతో సమన్వయంతో ఏర్పాట్లు, ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇఒ ఆదేశించారు. అలిపిరి వద్ద ద్విచక్రవాహనాలు, నాలుగుచక్రాల వాహనాలు రాకపోకలు అంచనాకు, పార్కింగ్ ప్రాంతాలు, ఎక్కువగా వాహనాలు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తామని ఇఒ తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వుండేలా, భక్తులను ఆకట్టుకునేలా శ్రీవారి ఆలయం, తిరుమలలోని పలు ముఖ్యకూడళ్లను సర్వాంగసుందరంగా అలంకరిస్తామన్నారు. ఆలయ కైంకర్యాలు, వాహనసేవలు, ఇంజనీరింగ్ పనులు, వసతి గృహాలు, కల్యాణకట్ట, అన్నప్రసాదం, పారిశుధ్యం, ఉద్యానవన విభాగం అలంకరణలు, శ్రీవారిసేవకుల సేవలు, మే ఐ హెల్ప్‌యు కేంద్రాలు, మీడియా, సామాజిక మాధ్యమాల ప్రచారం, సాంస్కృతిక కార్యక్రమాలు,టిటిడి ,ఏపిఎస్ఆర్టీసి రవాణా సదుపాయాలు తదితర వాటిపై సమగ్రంగా చర్చించి ప్రణాళికలు రూపొందించారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 24వ నుండి జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు 24వతేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని టిటిడి ఇఒ శ్యామలరావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9గంటలకు పెద్దశేషవాహనసేవ ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో అశేషసంఖ్యలో విచ్చేసే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో సేవలందించాలని ఆదేశించారు. అంగరంగవైబవంగా, విజయవంతంగా ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉగ్ర లింకులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కీలక వ్యాఖ్యలు




**విజయనగరం, ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** మతోన్మాదం ఒక విష బీజంగా పెరిగే ప్రయత్నం విజయనగరం ప్రాంతంలో జరుగుతోందని, ఉగ్రవాద ప్రేరేపిత వ్యక్తులు దొరకడం పరిస్థితిని చాటి చెబుతున్నాయని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివి మాధవ్ అన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలకు కూటమి ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ కఠిన చర్యలు తీసుకుని ఉగ్రవాదాన్ని అణచి వేస్తామన్నారు. సోమవారం జరిగిన విజయనగరం జిల్లా పార్టీ విస్తృత సమావేశంలో ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. విజయనగరం సాంస్కృతిక రాజధానిగా పేరొందిందన్నారు. కాలక్రమంలో ఎంతో అభివృద్ధిని సాధించడం జరిగిందన్నారు. ఒకప్పుడు ఫైలేరియా వంటి వ్యాధులతో ప్రజలు బాధపడిన పరిస్థితి వుండేదన్నారు. ప్రస్తుతం వైద్యరంగంలోనూ అభివృద్ధి జరిగిందన్నారు. విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాల కూడా వుందన్నారు. అటువంటి విజయనగరంలో ఉగ్రవాద మూలాలున్న వ్యక్తి దొరకడం జరిగిందన్నారు. విజయనగరంలో విస్ఫోటనం సృష్టించడం ద్వారా విదేశాల్లో వున్న తమ నాయకులను ఆకర్షించి భవిష్యత్‌లో జిహాద్ కోసం యత్నించే దిగ్భ్రాంతికర పరిస్థితులున్నాయన్నారు. అంతా అప్రమత్తంగా వుండాలన్నారు. పుట్టపర్తిలో, రాయచోటిలో వెలుగు చూసిన పరిస్థితులు చూస్తుంటే ఉగ్రవాద మూలాలున్నవారు పెరుగుతున్నారని తెలుస్తోందన్నారు. భోగస్ ఓట్ల విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలని, లేదంటే ఆయన జాతికి క్షమాపణ చెప్పాలని అన్నారు.ఎన్నికల అధికారులకు మాత్రం రాహుల్ సమాధానం చెప్పడం లేదని,ఎన్నికల సమయంలో హడావిడిగా లేని విషయాన్ని ఉన్నట్లుగా చూపించడానికి రాహుల్ ప్రయత్నం చేయడం ప్రజలకు అర్థమవుతుందని అన్నారు.కడప జిల్లాతో రాష్ట్ర పర్యటనకు శ్రీకారం పార్టీ బలపడేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళతామని, శాస్త్రీయ పద్ధతిలో పార్టీవిజయనగరం ప్రాంతంలో ఎన్నో పరిశ్రమలుండేవన్నారు.

## విశాఖలో మరోసారి కాల్పుల కలకలం

### - వన్ టౌన్, చిలకపేట సమీపంలో ఘటన

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)** విశాఖ నగరంలో పెరుగుతున్న తుపాకీ సంస్కృతి గుబులు రేపుతోంది. పాత కక్షలు కావొచ్చు, ఆధిపత్యపోరు కావొచ్చు, సెటిల్‌మెంట్లు, ఇతరత్రా పంచాయితీలు కావొచ్చు. అన్నిటికీ గన్స్ తోనే నేరస్తులు పరిష్కారం కోరుకుంటున్నారు. తద్వారా ప్రశాంత విశాఖలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయానక పరిస్థితులు నెలకొంటున్నాయి.. తాజాగా విశాఖలో మరోసారి కాల్పుల కలకలం చోటు చేసుకుంది.. ఆదివారం అర్ధరాత్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి చిలకపేట ప్రధాన గేట్ సమీపంలో చేపల రాజేష్ అనే వ్యక్తిపై దుండగుడు నాటు తుపాకీతో కాల్పులు జరిపాడు. పాతకక్షలే ఈ కాల్పులకు ప్రధాన కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. బాధితుడు రాజేష్ పోర్టు పరిధిలోని స్క్రాప్, బొగ్గు వ్యాపారం చేసుకుంటాడని చెబుతున్నారు. ఈ కేసు విషయంలో హార్బర్ పోలీస్ స్టేషన్లో జనరల్ కానిస్టేబుల్ గా పనిచేసే ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్న నాయుడు కానిస్టేబులే పై పాత్ర పైనే పోలీసులు ఆరా తీస్తున్నారు.. కాల్పులు జరిపింది కానిస్టేబుల్ నాయుడు గా ప్రాథమిక దర్యాప్తులో తేలింది.. ఘటన అనంతరం కానిస్టేబుల్ నాయుడు అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకువన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుప్రారంభించారు. విశాఖ సిటీలో నాటు తుపాకీ ఎలా వచ్చిందోనన్న విషయమై ఆరాతీస్తున్నారు. నిందితులు శ్రీకాకుళంవైపు పరారై పోయారనిప్రాథమికంగా తేలడంతో ప్రత్యేక బృందాలు రంగంలోకిదిగాయి. ఈ మేరకు సోమవారం సాయంత్రం శ్రీకాకుళం చెక్‌పోస్ట్ వద్ద ఈ కేసులో కీలక నిందితుడిగా అనుమానిస్తున్న కానిస్టేబుల్ నాయుడును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..

కాల్పులకు కారణమేంటి..?

విశాఖలోని చిలకపేటలో ఆదివారం అర్ధరాత్రిజరిగిన కాల్పుల ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇరు వర్గామధ్య తలెత్తిన ఆర్థిక లావాదేవీలే ఈ కాల్పుల ఘటనకుకారణమని ప్రాథమికంగా గుర్తించారు. నాటు తుపాకీ ఎలా వచ్చింది. ఎవరుకాల్చారు, ఎంతమంది ఈ ఘటనలో పాల్గొన్నారనే అంశంపై ప్రత్యేక బృందాలు ఆరా తీస్తున్నాయి. హార్బర్ పోలీస్ స్టేషన్లో పని చేస్తూవిధులకు సరిగా హాజరు కాని కానిస్టేబుల్ నాయుడిపాత్ర కూడా ఈ కాల్పుల ఘటన వెనుక ఉందనిఅనుమానిస్తున్నారు. నాయుడు ప్రస్తుతం సస్పెన్షన్లోఉన్నాడని, కాల్పులకు పాల్పడిన నిందితుల బృందానికిఅతడే గ్యాంగ్ లీడర్గా వ్యవహరించాడని చెబుతున్నారు.

## కుప్పం ఎయిర్‌పోర్ట్‌కు పూర్తయిన సర్వే

**కుప్పం, ఆగస్టు 18 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో ప్రభుత్వం డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు నిర్మించాలని నిర్ణయించిన విషయం విదితమే. ఎయిర్‌పోర్టు నిర్మాణంకు అవసరమైన భూముల గుర్తింపుకు సంబంధించి అధికార యంత్రాంగం సర్వే పూర్తి చేసింది. కుప్పంలో దాదాపు 1829 ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తాజాగా సోమవారం 481 ఎకరాల భూసేకరణకు సంబంధి ంచి అధికారులు రైతులకు ప్రిలిమనరీ నోటిఫికేషన్ (పిఎన్) నోటీసులు జారీ చేశారు. వీరికి రెండు నెలల గడువు ఇవ్వనున్నారు. కాగా మరో 665 ఎకరాల భూములను ఎయిర్‌పోర్టు నిర్మాణంకు ఇచ్చే ఒదుకు రైతులు ముందుకు వచ్చారు. దీంతో ఎయిర్‌పోర్టు భూముల ఎకరాకు ప్రభుత్వంచే 16లక్షల పరిహారం : శాంతిపురం మండలం అమ్మవారిపేట, రామకుప్పం మండలం కిలాక్‌పోడు, గాంధీనగర్, మణీంద్రం తదితర ప్రాంతాల్లో ప్రభుత్వం అప్పట్లో కార్గో ఎయిర్‌పోర్ట్ నిర్మాణంకు 2018-19లోనే దాదాపు 642ఎకరాలను సేకరించడంతో పాటు దాదాపు రైతులకు అప్పట్లోనే పరిహారం ఇచ్చేసింది. మరో 13 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉండగా వడ్డీతో సహా కలిపి రైతులకు 25కోట్లు చెల్లించాలని సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించడంతో అది కూడా రైతులకు చెల్లించారు. కాగా 2019లో వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక కుప్పం ఎయిర్‌పోర్టును రద్దు చేసింది. మరలా 2024లో సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టడంతో కుప్పంలో డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు నిర్మాణంకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాగా ప్రస్తుతం ఎయిర్‌పోర్టు నిర్మాణంకు భూములిచ్చే రైతులకు సిఎం చంద్రబాబునాయుడు ఎకరాకు 16లక్షలు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఎయిర్‌పోర్టు ప్రతిపాదిత ప్రాంతంలో ఎకరాకు 5లక్షల ధర మాత్రమే పలుకుతున్నా సిఎం చంద్రబాబు రైతులు నష్టపోకూడదని 16లక్షల పరిహారం ఫిక్స్ చేశారు.

## జడివానతో జలాశయాలకు అంతగా చేరని నీరు



**తిరుమల,ఆగస్టు 18ప్రభాత వార్తప్రతి నిధి:** బంగాళా ఖాతంలో ఏర్ప డుతున్న అల్పపీడనాల ప్రభావంతో గత నెల రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలకు వాననీరు అంతంత మాత్రంగానే చేరుతోంది. గత నాలుగు రోజులుగా చిరుజల్లులు, జడివాన కురుస్తుం డటంతో ఈ వాననీరు ఏమాత్రం జలాశయాలకు పెద్దగా చేరలేదని టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం అంచనా. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తిరుమల, తిరుపతితోబాటు శ్రీకాళహస్తి, సత్యవేడు, చిత్తూరు, పుత్తూరు ప్రాంతాల్లో మాదిరిగానే వాన కురుస్తోంది. తిరుమలలోని ఐదు జలాశయాల్లో గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు,పాపవినాశనం 697.14అడుగులు , ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం. తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈరెండు జలాశయాలను తిరుమలలో వర్షపునీటిని నిల్వకోసం 2005లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్మించారు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం, కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం. తిరుమలలోని ఐదు జలాశయాలు కలిపి 14,304, 49లక్షలగ్యాలన్లు నీటిసామర్థ్యం ఉంటుంది. గత ఏడాది కురిసిన వరదలతో నిండిన జలాశయాల్లో నీరు ఇప్పటికీ భక్తుల అవసరాలకు ఆశించినంత ఉన్నాయి. జలాశయాల్లోని నీరు మరో ఏడెనిమిదినెలల వరకు నీటిసమస్యతలెత్తే పరిస్థితి లేదని టిటిడి అంచనా. దేవుని ఆశీస్సులతో వాన కురిసి పూర్తిస్థాయిలో జలాశయాలు నిండితే మరో ఏడాదిన్నర వరకు నీటికొరత ఉండదు.

## లంచం కేసులో వైద్యాధికారి

### తక్షణమే పెన్షన్, గ్రాట్యుటీ నిలిపివేయాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** గతంలో కర్నూలు జిల్లా వైద్యారోగ్య అధికారి(డిఎంహెచ్ ఓ)గా పనిచేస్తూ రూ.30,000 లంచానికి ఆశపడిన ఒక డాక్టరుకు నేడు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. 2017లో ఆ అధికారి ఒక ప్రైవేట్ ఆసుపత్రి మరియు స్కానింగ్ సెంటర్ సేవల కొనసాగింపునకు( రెన్యువల్) లంచం అడిగినట్లు సమాచారం అందడంతో అవినీతి నిరోధక శాఖ(ఎసిబి) అధికారులు వలపన్ని రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ విషయంలో ఎసిబి 2019లో నమోదు చేసిన కేసుపై విచారణ చేపట్టిన కర్నూలు ఎసిబి ప్రత్యేక న్యాయస్థానం గత నెల ఇచ్చిన తీర్పులో సదరు వైద్యాధికారి లంచం తీసుకున్నట్లు నిర్ధారించింది. ఈ నేపథ్యంలో 2020లో పదవీ విరమణ చేసిన సదరు అధికారికి నియమాల ప్రకారం పింఛను మరియు గ్రాట్యుటీ చెల్లింపులను తక్షణమే నిలిపివేయాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారంనాడు ఆదేశాలిచ్చారు. ముడుపుల ఆరోపణలో న్యాయస్థానంలో విచారణ ఎదుర్కొంటున్న ఆ అధికారి 2020లో పదవీ విరమణ చేశారు. నియమాల ప్రకారం ఆ అధికారికి పింఛను మొత్తంలో 75 శాతాన్ని ప్రభుత్వం చెల్లిస్తోంది. వైద్యారోగ్య శాఖామంత్రి నేటి ఆదేశాలతో ఈ నెల నుంచి పెన్షన్ చెల్లింపును నిలిపివేస్తారు. ఆంధ్రప్రదేశ్ సవరించిన పెన్షన్ నిబంధనలు,1980 ప్రకారం ముడుపుల కేసుల్లో దోషులుగా నిర్ధారణ అయిన వారికి పింఛను, గ్రాట్యుటీ చెల్లింపులు చేయబడవు. 2020లో నమోదైన ఈ కేసులో సదరు కర్నూలు జిల్లా వైద్యారోగ్య అధికారిని గత నెలలో దోషిగా నిర్ధారించి ఒక ఏడాది పాటు కఠిన కారాగార శిక్షను, రూ.10,000 జరిమానాను కర్నూలు ఎసిబి ప్రత్యేక న్యాయస్థానం విధించింది. ప్రస్తుత నియమాల ప్రకారం 62 ఏళ్లకు పదవీ విరమణ చేసిన డిఎంహెచ్ఒలకు జీవితకాలం నెలకు సుమారు రూ.1,00,000కు పైగా పెన్షన్ పొందే అవకాశముంది. దీంతోపాటు సుమారు రూ.20 లక్షలు గ్రాట్యుటీ అందుతుంది. రూ.30,000 లంచానికి ఆశపడిన సదరు కర్నూలు జిల్లా వైద్యారోగ్య అధికారి ఈ మొత్తాన్ని కోల్పోయే పరిస్థితి ఎర్పడింది.

## దొంగ ఓట్లపై ప్రశ్నిస్తే బిజెపికి నిద్ర కరవైంది

### - తిరుపతిలో కాంగ్రెస్ నేతల భారీ నిరసనర్యాలీ




**తిరుపతి, ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** దొంగ ఓట్లపై కాంగ్రెస్ జాతీయనాయకుడు,లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ప్రశ్నిస్తే బిజెని నేతలకు నిద్రకరువైందని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. బిజెపి అధికారంలోకి రావడానికి ఓట్లను దొంగతనం చేస్తోందని నేతలు మండిపడ్డారు. త్వరలో బీహార్‌లో జరగనున్న ఎన్నికల్లో ఓట్లు చోరీ గురించి రాహుల్‌గాంధీ ప్రశ్నిస్తే బిజెపి నేతలు ఉలిక్కిపడుతున్నారని ఎద్దేవాచేశారు. ఓటుచోర్‌పై ఏఐసిసి ఆదేశాలతో తిరుపతి జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సోమవారం సాయంత్రం కొవ్వొత్తుల నిరసన ర్యాలీ చేశారు. నగరంలోని కృష్ణాపురంఠాణా నుండి ఆర్టీసి బస్టాండు సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు నాయకులు కొవ్వొత్తులు చేతబట్టుకుని ఎన్నికల కమిషన్, కేంద్రప్రభుత్వ తీరుప నిరసన తెలిపారు. తిరుపతి డిసిసి అధ్యక్షుడు బాలగురవంబాబు, తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు,పిసిసి ఉపాధ్యక్షుడు రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమానికి, దేశాభివృద్ధికి పాటుపడకుండా ప్రజల మన్ననలు, మద్దతు లేకుండా అధికారంలోకి రావడానికి అడ్డదారులు తొక్కడం దారుణమన్నారు. ఈనెల 17నుండి రాహుల:గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రకు మద్దతు తెలిపాలని కోరారు. తొలగించిన బీహార్ ఓటర్ల జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచాలని సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాల్సి న పరిస్థితతి వచ్చిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ప్రక్షాళనకు ప్రజాచైతన్యం కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు ప్రజలు సంపూర్ణ మద్దతు పలకాలని కోరారు. ఈ ర్యాలీలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకటనరసింహులు, కంభంపాటి మురళీకృష్ణ, శివశంకర్, శివబాలాజీ. గొడుగుచింతల గోపీ, స్వరూప్‌నాయక్, చిరంజీవి, ధనంజయ్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## వేదోక్తంగా రెండోరోజూ శ్రీనివాస విశ్వశాంతిమహాయాగం

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ తిరుమల ధర్మగిరి వేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠంలో జరుగుతున్న సంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం రెండోరోజూ సోమవారం వేదోక్తంగా కొనసాగింది. సోమవారం ఉదయం యధాప్రకారం ఎస్వీవేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పాశివసుబ్రమణ్యం అవధాని ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా 32మంది వేదపండితులు వేదమంత్రాలతో వేదపారాయణం, సుందరకాండపారాయణం



వైదిక క్రతువులు నిర్వహించారు.

## పోలీసులకు కానిస్టేబుల్ గుర్రప్ప ఆదర్శం

### - భక్తుడికి సిపిఆర్‌తో ప్రాణాలు కాపాడినందుకు సన్మానం



**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో ప్రజలకు చిన్నకష్టమొచ్చినా వెంటనే కనిపించేది పోలీసులేనని, పోలీసులు ఎక్కడ విధులు నిర్వహించినా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, పరిసరాలను గమనించాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తెలిపారు. మరీ యాత్రాస్థలం,పుణ్యక్షేత్రం వంటి తిరుపతి,తిరుమలలో పనిచేసే పోలీసుకానిస్టేబుళ్ళు, అధికారులు సేవాభావంతో, మరింత జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నాలురోజుల క్రిందట తిరుమలలో ఆలయ పడమరమాఢవీధిలో తెలంగాణా సంగారెడ్డి జిల్లా భక్తుడు ఎం.శ్రీనివాస్(61)ఉన్నఫళంగా క్రిందపడిపోయాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న తిరుమల 1టౌన్ కానిస్టేబుల్ జి.గుర్రప్ప మానవతాదృక్పథంతో సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు. అందరూ ఇతనిని ఆదర్శంగా తీసుకుని సేవలందించాలని సోమవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పిలిచి ప్రత్యేకంగా అభినందించి,2వేల రూపాయలు నగదు బహుమానంతో సన్మానించారు.

## పటిష్టంగా రిటైనింగ్ గోడల నిర్మాణం

### - ఘాట్‌లో పూలమొక్కలు - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినుండి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో కాంక్రీట్‌తో రీటైనింగ్ గోడల నిర్మాణం నాణ్యతగా ఉండాలని, పటిష్టంగా చేపట్టాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. ప్రమాదాల నివారణకు రెండోఘాట్‌లో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులతోబాటు రీటైనింగ్ వాల్ నిర్మాణపనులను ఆయన సోమవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. తిరుమలకు వచ్చే భక్తులకు సురక్షితమైన ప్రయాణం కోసం ఘాట్‌రోడ్ల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. రెండోఘాట్‌లో అక్కడక్కడ తొట్టెలు ఏర్పాటుచేసి నీటిని నింపాలన్నారు. పారిశుధ్యానికి ప్రాధాన్యతనివ్వాలని, భక్తులు కూడా నిరుపయోగ పదార్థాలు, వస్తువులను ఘాట్‌రోడ్లపై వేయరాదని కోరారు. భక్తులకు మరింత ఆహ్లాదం కలిగించేందుకు పూలమొక్కలతో సుందరీకరించాలని, ఇందుకోసం అవసరమైన చోట భూమిచదునుచేసి మొక్కలు పెంచాలని అధికారులను ఆదేశించారు.

## నాలుగురోజులు వందవాహనాలకు ఫాస్టాగ్ సౌకర్యం

### - అలిపిరిలో సాఫీగా సాగుతున్న వాహనాలు




**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతి నిధి:** దేశంనలుమూలల నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి చేయడంతో అలిపిరిలో టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేంద్రం సేవలందిస్తోంది. ఈనెల 15వతేదీ నుండి అమలులోకి వచ్చిన అలిపిరి టోల్‌గేట్‌లో "ఫాస్టాగ్"తప్పనిసరి ఆదేశంతో ఈ సౌకర్యం లేని వాహనాలకు అలిపిరి వద్ద ఐసిఐసిఐ బ్యాంకు సాయంతో సౌకర్యం కల్పిస్తున్నారు. ఆ బ్యాంకు సిబ్బంది ఇక్కడ ప్రత్యేక కౌంటర్ తెరిచారు. గత నాలుగురోజులుగా తమిళనాడు, తెలుగురాష్ట్రాలతోబాటు మహారాష్ట్రకు చెందిన యాత్రికుల వాహనాలకు వందవరకు ఫాస్టాగ్ స్టిక్కర్లు వేయడం జరిగింది. ఇందుకుగాను 400 రూపాయలు వసూలుచేస్తున్నారు. దీనిలో 100 రూపాయలు రీఛార్జి, మరో వంద డిపాజిట్‌గా, మరో 100 రీఫండ్,ఇంకో వంద సర్వీస్‌ఛార్జీగా వసూలుచేస్తున్నట్లు కేంద్రం సిబ్బంది తెలిపారు. మొత్తంమీద ఈ వాహనాలకు ఫాస్టాగ్ సౌకర్యం బావుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫాస్టాగ్ వల్ల టోల్‌గేట్‌లో త్వరగా వాహనాలు తిరుమలకు కదిలే వీలుంటుంది. ఇదేగాక రీఛార్జి చేయించుకోని వాహనదారులు, ఏదేని సమస్యలు ఉన్న వాహనదారులు ఇక్కడ సేవలందుకుంటున్నారు.

## మొదటిదశలో రూ.2కోట్లు నిధులు

### - సిద్దేశ్వరస్వామి ఆలయం పునర్నిర్మాణ పనులకు భూమిపూజ

**యర్రావారిపాలెం,ఆగస్టు 18ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం, ఆధ్యాత్మిక క్షేత్రం తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయం మొదటి దశ పున:నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ జరిగింది. టిటిడి నుండి తొలివిడతగా 2కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేశారు. సోమవారం ఉదయం సిద్దేశ్వరస్వామి ఆలయంవద్దకు చేరుకున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,టిటిడి బోర్డుసభ్యుడు శాంతారామ్, సిఇ సత్యనారాయణ, ఎస్ఇ మనోహర్,ఇఇ జగన్మోహన్‌రెడ్డి దేవదాయశాఖ అధికారులు పాల్గొని భూమిపూజ నిర్వహించారు. సిఎం ఆదేశాలతో సనాతన ధర్మప్రచారంలో భాగంగా ఆలయాల నిర్మాణం, పున:నిర్మాణం పనులు చేస్తున్నట్లు ఛైర్మన్ నాయుడు తెలిపారు. మొదటిదశగా సిద్దేశ్వరస్వామి గర్భాలయం, అర్ధమండపం, పార్వతీదేఇఅమ్మవారి గర్భాలయం, మహామండపం పనులను పున:నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఇతర అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టి మరిన్ని నిధులు అందిస్తామని నాయుడుతెలిపారు. ముఖమండపం, రాజగోపురం, సుబ్రమణ్యస్వామి వినాయకస్వామి ,ఆంజనేయస్వామి ఆలయం, ధ్వజమండపం, నవగ్రహమండపం, కార్యాలయందులు, స్టోర్ గదులుపోటు, కల్యాణకట్ట,పుష్కరిణి పనులు చేపట్టనున్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

NIT No. 72/MAU61-EE0ED(OTH)/17/2025-ED, Dt:14/08/2025

**E PROCUREMENT TENDER NOTICE**

Name of Work: APCRDA - "Allotment of plots on Freehold Basis for Development Conventional Center at Amaravati, Andhra Pradesh".
The bid can be downloaded on AP e-procurement portal from **19.08.2025** to **04.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **04.09.2025 up to 15.00 Hrs**, Technical bid opening **04.09.2025 @ 16.00 Hrs.** For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

**E PROCUREMENT TENDER NOTICE**

NIT No. 73/MAU61-ADMN0IS(APWS)/23/2025-IS, Dated: 16/08/2025
Name of Work: APCRDA - "RFP for Selection of System Integrator for Implementation and Operation of Construction Command Centre (CCC) for Real-Time Monitoring of Construction Activities of APCRDA & ADCL for the period of 2 years".
The bid can be downloaded on AP e-procurement portal from **19.08.2025** to **04.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **04.09.2025 up to 15.00 Hrs**, Technical bid opening **04.09.2025 @ 16.00Hrs.** For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner
APCRDA, Vijayawada

# ప్రధాని మోడీ దృష్టికి బిసి రిజర్వేషన్ల అంశం

## - న్యూఢిల్లీలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా



జంతర్‌మంతర్ వద్ద బిసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ధర్నా

**చిత్తూరు, ఆగస్టు 18 (ప్రభాతవార్త):** బిసీల రిజర్వేషన్ల అంశంను ప్రధానమంత్రి నరేంద్రమోడి దృష్టికి తీసుకెళ్తామని జాతీయ బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. బిసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బిసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు పి.షణ్ముగం ఆధ్వర్యంలో సోమవారం దేశ రాజధాని న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, బిజెపి రాజ్యసభ సభ్యులు సత్యనారాయణరావులు హాజరై మద్దతు పలికారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 56 శాతం వున్న బిసీ వర్గాల న్యాయమైన హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్రమోడి కట్టుబడి వున్నారని, తప్పకుండా మిగిలిన బిసీ పార్లమెంటు సభ్యులను కలుపుకుని కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడిని మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. దక్షిణాది రాష్ట్రాల జాతీయ బిసీ సంక్షేమ సంఘం ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా బిసీ జాతీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పోరాటంతోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రభుత్వపరంగా బిసీలకు ప్రభుత్వాల పరంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. చట్టసభల్లో బిసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని 40 సంవత్సరాలుగా పోరాడుతున్నామని, మహిళా రిజర్వేషన్లు కల్పించాలని, బిసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఆంధ్రభవన్‌లో మంగళవారం జరిగే బిసీ జాతీయ సెమినార్‌ను విజయ వంతం చేయాలని ఆయనే పిలుపు నిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వున్న బిసీ నాయకులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# మహిళల్లో నూతనోత్సాహాన్ని తెచ్చిన స్త్రీశక్తి పథకం : మంత్రిగుమ్మడి సంధ్యారాణి

**సచివాలయం,ఆగష్టు 18,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణంహామీ స్త్రీశక్తి పథకం మహిళల్లో నూతనోత్సాహాన్ని ఆహ్లాదాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 2.62కోట్ల మహిళల గౌరవార్ధం 79వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఇచ్చిన కానుక అన్నారు.ఈ పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలు అవుతుందని రోజుకి దాదాపు 25లక్షల మంది మహిళలు ఐదు రకాల ఆర్టీసి బసు ్సల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని ఆమె తెలిపారు.సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 50శాతం మంది మహిళలేఉన్నారని వారి అభ్యున్నతిని సక్షేమాన్ని కాంక్షిస్తూ వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్త్రీశక్తి పథకాన్ని రాష్ట్రంలో అమలుచేయడం జరుగుతుందన్నారు. ఏపిఎస్ఆర్టీసి కి ఉన్న మొత్తం బస్సుల్లో దాదాపు 74శాతం అంటే 8,458బస్సుల్లో రాష్ట్రంలోని మహిళలు,ట్రాన్స్ జండర్లు,బాలికలు రాష్ట్రంలో ఎక్కడినుండి ఎవ్వక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని చంద్రన్న ప్రభుత్వం కలి ్పంచిందన్నారు. పల్లెవెలుగు,అల్ట్రా పల్లెవెలుగు,సిటి ఆర్డినరీ,ఎక్స్‌ప్రెస్,మెట్రో ఎక్స్‌ప్రెస్ బసు ్సల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు.ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా దూరా ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకునే వెసులుబాటు మహిళలకు కలుగుతుందని గ్రామీణ ప్రాంత మహిళలు,బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు,ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు.ఈ స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం వల్ల ప్రతి కుటుంబానికి ప్రయాణ చార్జీల రూపంలో నెలకు రూ.2నుంచి 3వేల వరకు ఆదా అవుతుందన్నారు.ఈ పథకాన్ని రాష్ట ్రంలోని అన్ని పార్టీలు సమరి ్థసు ్తంటే ఒక్క వైసీపీ ప్రతినిధులు మాత్రమే లేనిపోని విమర్శలు చేయడం సరికాదన్నారు.ప్రయాణికుల భద్రత దృష్ట్యా కొండ ప్రాంతాల్లోని ఘాట ్ రోడ ్లలో మహిళ ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతించలేదన్నారు.ఉత్తరాంధ్ర జిల్లాలో భారీ వర్గాల కారణంగా నేడు అంగన్‌వాడీలు అన్నింటికి శెలవును ప్రకటించడం జరిగిందన్నారు.భారీ వర్షాల పరిస్థితులను బట్టి మంగళవారం అంగన్ వాడీలకు శెలవు ఇచ్చేది,లేనిది కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు.రానున్న మూడేళ్లలో డోలి రహిత గ్రామాలుగా గిరిజన గ్రామాలను తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. తొలి ఏడాది రూ.7,500కోట్ల బడ్జెట్‌ను గిరిజన సంక్షేమానికి కేటాయించడం జరిగిందని,అందులో ఇప్పటికే రూ.1,300కోట్లను వెచ్చించి దాదాపు 60-70శాతం గ్రామాలకు రోడ్ల సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని,రానున మూడేళ్ళలో గిరిజన గ్రామాలు అన్నింటికి రోడ్ల కనెక్టివిటినీ కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

## నేటి నుంచి సీమ మీదుగా తిరుపతి-సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 18,ప్రభాతవార్త** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-సికింద్రాబాద్-తిరుపతిల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07097ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 18న సోమవారం రాత్రి 9.10గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07098ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18,19తేదీల్లో సోమ,మంగళవారాల్లో సికింద్రాబాద్ నుంచి సాయంత్రం 5.50గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు రేణిగుంట,రాజంపేట, కడప,ఎర్రగుంట్ల,తాడిపత్రి,గుంతకల్లు,ఆదోని,మంత్రాలయం,రాయచూరు,క్రిష్ణా, యాద్గీర్, సూలేహళ్లి(వెస్ట్) ,తాండూరు, వికారాబాద్, లింగంపల్లి, బేగంపేట్ స్టేషన్లలో నిలుస్తాయి.

# విఐపి బ్రేక్ దర్శనాల పేరుతో మోసం భక్తుల నుండి భారీగా నగదు వసూలు

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతున్న సమయంలో తెలంగాణ హైదరాబాద్ వాసులను విఐపి బ్రేక్ దర్శనాల పేరుతో దళారీలు భారీగా మోసం చేశారు. ఏకంగా 90వేల రూపాయలు నగదు తీసుకుని ఆ తరువాత విఐపి బ్రేక్ దర్శనాలు కల్పించకపోగా ఏకంగా తన చరవాణి(సెల్‌ఫోన్)లో స్పందించలేదు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన హైదరాబాద్ వాసి వై.విశ్వనాథ్ టిటిడి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఆ ఇద్దరు వనం నటరాజ నరేంద్రకుమార్, కెవెస్ నగరాజశర్మ విఐపి బ్రేక్ దర్శనాల కోసం వై.విశ్వనాథ్ నుండి డబ్బులు తీసుకున్నారు. తను ఈనెల 16వతేదీ బ్రేక్ దర్శనం చేయిస్తానని 90వేలు రూపాయలు నగదు వసూలుచేశారు. తీరా భక్తులు తిరుమలకు చేరుకుని దర్శనాలు విషయంగా ఫోన్‌చేసినా స్పందించలేదు. దీనిపై బాధితుడు తిరుమల విజిలెన్స్ వింగ్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన విజిలెన్స్ వింగ్ విఎస్ఓ ఎన్టీవిరామ్‌కుమార్ ఆ ఇద్దరు నిందితులు జంట నగరాల్లో పలువురిని మోసం చేస్తున్నారని, వీరిపై దాదాపు 12 పోలీస్ కేసులు నమోదైనట్లు తెలిపారు. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న దళారులు టిటిడి ఉద్యోగులు కారని, టిటిడికి సంబంధంలేదని పేర్కొంది. భక్తుల నుండి తరచూ దర్శన టిక్కెట్ల బుకింగ్‌పై టిటిడికి ఫిర్యాదులు అందుతున్నాయి. శ్రీవారి దర్శనం, వసతికోసం భక్తులు టిటిడి వెబ్‌సైట్‌ను ఆశ్రయించి బుకింగ్ చేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. టిటిడి సేవలకు "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"లో బుక్‌చేసుకోవాలని ,టిటిడి సమాచారం కోసం టోల్‌ఫ్రీనంబర్ 155257ను సంప్రదించాలని సూచించింది. దళారులపై అనుమానం వస్తే టిటిడి విజిలెన్స్ అధికారులు 0877-2263828నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించింది.




## విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరిస్తే సిఎంచంద్రబాబును తెలుగు జాతి క్షమించదు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త బ్యూరో** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించే యత్నాలు వేగవంతమయ్యాయని, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ జరిగితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును తెలుగుజాతి క్షమించదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు కె.రామకృష్ణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఆంధ్రుల హక్కుగా పోరాడి సాదించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేందుకు కేంద్రం వేగంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా యాజమాన్యం ఇప్పటికే 3000 మంది కాంట్రాక్టు కార్మికులను నిర్దాక్షిణ్యంగా తొలగించింది. 1140 మంది పర్మినెంట్ ఉద్యోగులను విఆర్ఎస్ ఇచ్చి ఇంటికి పంపింది. ఇప్పుడు మరో 1017 మంది పర్మినెంట్ ఉద్యోగులను పంపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోందన్నారు. అంతేకాకుండా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి సంబంధించిన టిపిపి, ఎస్ఎంఎస్-1, 2, 3, ఎంఎంఎస్ఎం, ఎస్బిఎం, డబ్ల్యూఆర్ఎం-1, 2, 6, మాదారం మైన్స్, రోల్ షాప్ అండ్ రిపేర్ షాప్-1, 2, 8, సిఎంఎస్, ఫౌండ్రీ, ఎస్టిఎం, ఈఎన్ఎండి, బ్లాస్ట్ ఫర్నిస్-1, 2, 3 వంటి ఒకేసారి 32 విభాగాలను ప్రైవేట్ వారికి అప్పచెప్పేందుకు ఉక్కు మేనేజ్‌మెంట్ టెండర్స్ రిలీజ్ చేసింది. సెప్టెంబర్ 10వ తేదిన టెండర్లు ఖరారు చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు యాజమాన్యం సిద్ధమైందన్నారు. దీనిని బట్టి కేంద్రలో నరేంద్రమోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం రెండు కుమ్మక్కై అంచెలంచెలుగా విశాఖ ఉక్కును ప్రైవేటీకరించేందుకు పావులు వేగంగా కదుపుతున్నాయని గోచరిస్తున్నది. మరోవైపు రాష్ట్రానికి చెందిన ఎంపిలు కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని కలిసి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గురించి ప్రస్తావించకుండా, అనకాపల్లిలో ఏర్పాటు చేస్తున్న మిట్టల్ స్టీల్‌కు క్యాపిటివ్ మైన్స్ కేటాయించాలని, అనుమతులివ్వాలని కోరడం సిగ్గుచేటు విషయం అన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాదని, మిట్టల్‌కు సేవ చేసేందుకు ఎంపిలు ఉద్యుక్తులవ్వడం దుర్మార్గమన్నారు. ఎంపిలు ఇదే పద్ధతుల్లో వ్యవహరిస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపకపోతే తెలుగు జాతి క్షమించదన్నారు.

చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరిస్తున్నామన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు స్పందించి విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కాపాడేందుకు ముందుకు రావాలని, తక్షణమే లఖిలపక్షక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పూనుకోవాలని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు.

## వర్షాకాలం ప్రబలే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాల నేపధ్యంలో ప్రబలే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఏపీ వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.పలు జిల్లాలో ముంపు పరిస్దితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.ఈ క్రమంలో అధికారులకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్చువల్‌గా ఆదేశాలు జారీ చేసారు. రోడ్లుపై గుంతలు .కాల్వల్లో నీటి నిల్వలు భారీ వానలకు ఉండే అవకాశాలు ఉన్నాయి. నిల్వ నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు డయేరియా, జాండీస్, టైఫాయిడ్, మలేరియా డెంగ్యూ, చికున్ గునియా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతి జిల్లా ఎపిడెమిక్ టీమ్స్, రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశాల్లో మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. స్దా నిక పరిస్థితులకు అనుగుణంగా మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రత్యేక బృందాలు, అంబులెన్స్ లు సిద్దంగా ఉంచాలన్నారు. అవసరమైన ఔషధాలు సిద్ధం చేయాలన్నారు. అప్రమత్తంగా సిబ్బంది ఉండటం వలన అప్పటి కప్పుడు ఏర్పడే సమస్యలను ప్రతి ఘటించవచ్చున్నారు.



## ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని మర్యాదపూర్వంగా కలిసిన ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో ఈ మేరకు ఆయన కార్యాలయంలో ఇతర ఎంపీలతో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలందిస్తున్నారు. అంతకుముందు ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. రాధాకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు జేపీ నడ్డా పిలుపునిచ్చిన నేపథ్యంలో కూటమి ఎంపీలు ఈ సందర్భంగా రాధాకృష్ణతో భేటీ అయ్యారు.

# దుర్గమ్మ ఆలయంలో మెరుగైన సౌకర్యాలపై ఇఒ పరిశీలన

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 18, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకందిస్తున్న సౌకర్యాలను ఇఒ వికె శీనా నాయక్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్ల పరిశుభ్రత లను పరిశీలించారు. భారీ వర్షం దృష్ట్యా తలెత్తే సమస్యలు, పారిశుధ్యం, మురుగునీటి పారుదల వ్యవస్థలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. దుర్గమ్మవారిని రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎంఒ సెక్రటరీ వి రాజమౌళి దంపతులు సోమవారం దర్శించుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇఒ వికె శీనా నాయక్ అందించారు. పండితులు వేదాశీర్వచనం పలికారు.



దుర్గమ్మ ఆలయంలో మెరుగైన సౌకర్యాలపై ఇఓ పరిశీలన

## రైల్వే కారుణ్య నియామకాల ప్రక్రియను 45రోజులలో పూర్తి చేయాలి : దక్షిణ మధ్య రైల్వే

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 18,ప్రభాతవార్త :**దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కార్మికుల,కార్మిక కుటుంబాల సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని ఆదేశిస్తూ సోమవారం సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. అథర్ ధాన్ నార్మల్ రిటైర్మెంట్ (ఓఎన్ఆర్)కేసులను 30రోజులలో సెటిల్‌మెంట్ చేయాలని, కారుణ్య నియామకాల ప్రక్రియను దరఖాస్తు చేసుకున్న 45రోజులలోను,సెకండరీ ఫ్యామిలీ పెన్షన్ ప్రక్రియను 60రోజుల్లో పరిష్కరించాలని పేర్కొంటూ షెడ్యూల్‌ను రూపొందించారు. వీటిని ప్రిన్సిపల్ సిపిఒ ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**కొడవలూరు (నెల్లూరు), ఆగస్టు 19, ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం తెల్లవారుజామున జరిగిన ఘటనలు ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. వివరాలు చెన్నై నుండి కావలికి వెళ్లి తిరిగి ప్రయాణంలో తెల్లవారుజామున కొడవలూరు మండలం నాయుడుపాలెం పరిధిలో ఆగి ఉన్న టిప్పర్ను టాటా వ్యాన్ ఢీకొనడంతో మాధవరావు (52) ఎస్.కె హుస్సేన్ (48) చెన్నై మృతి చెందారు. ఈ టాటా వ్యాన్లో ఎనిమిది మంది ప్రయాణికులు ఉండగా ముందు వైపు కూర్చున్న ఇద్దరు వ్యక్తులు మాత్రం మృతి, మరి కొంతమందిలో కొందరికి తీవ్ర గాయాలు మిగిలిన వారు క్షేమంగా ఉన్నారని సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతి చెందిన వారిని 108 ద్వారా నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం, గాయపడిన వారిని కూడా తరలించడం జరిగిందని సీఐ సురేంద్రబాబు, ఎస్సై కోటిరెడ్డి కేసు నమోదు చేస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అన్నదాతా సుఖీభవకు 20లోగా అర్జీలు ఇవ్వండి

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నదాతా సుఖీభవ పథకానికి అర్హత సాధించలేకపోయిన వారు ఈ నెల 20 లోగా అర్జీలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు కోరారు. గ్రామస్థాయిలో రైతుసేవా కేంద్రాల్లో వ్యవసాయ సహాయకుల వద్ద వినతులు ఇవ్వవచ్చని సూచించారు.గడువు తేదీ దగ్గర పడుతున్నందున వ్యవసాయ అధికారులు దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అన్నదాతా సుఖీభవ పరిధిలో అర్హత ఉన్న రైతులందరికి సాయం అందుతుందన్నారు.ఎవ్వరికైనా అర్హత ఉండి సాయం అందకుంటే,అందుకు కారణమైన సాంకేతికంశాలను పరిష్కరిస్తామన్నారు.అందరికి న్యాయం చేస్తామన్నారు.అందుకోసమే అర్జీలను స్వీకరిస్తున్నామన్నారు.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

## ఆర్‌ఎఫ్‌సిఎల్ కంపెనీపై సిబిఐ విచారణ చేయండి

### పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు సిహెచ్. వెంకట రమణ రావు, మక్కన్ సింగ్

**హైదరాబాద్, ఆగస్టు 18,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తే ఇప్పటి వరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయ్యిందని యురియా సరఫరా లో కేంద్రం విఫలం పెద్దపల్లి రామగుండం ఎమ్మెల్యేలు సిహెచ్. వెంకట రమణ రావు,మక్కన్ సింగ్ రాజ్ టాగూర్ విమర్శించారు. సోమవారం సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ 2.69 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఏర్పండిందని ఇద్దరు ఎమ్మెల్యేలు వివరించారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు స్వదేశీ యూరియా 4.34 లక్షల మెట్రిక్ టన్నులు, దిగుమతి యూరియా 3.96 లక్షల మెట్రిక్ టన్నులు మొత్తంగా 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కేంద్రపాలకులు నిర్ధేశించు కొన్నారని తెలిపారు. ఇందులో స్వదేశీ యూరియాలో 3.27 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, దిగుమతి యూరియాలో 2.05 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా మాత్రమే అయిందని వారు చెప్పారు.స్వదేశీ యూరియాలో ప్రధానంగా రాష్ట్రానికి ఆర్‌ఎఫ్‌సిఎల్ నుండి సరఫరా కావాల్సి ఉండగా ఎప్రిల్ నుండి ఆగస్టు వరకు 145 పనిదినాలకు గాను, 78 రోజులు ఉత్పత్తి జరగకపోవటం వలన రాష్ట్రానికి సరఫరా కావాల్సిన యూరియాలో పెద్ద లోటు ఏర్పడిందని అన్నారు. కేంద్రానికి ఎన్ని లేఖలు రాసినా,ఢిల్లీ కి వెళ్లి ప్రధానికి,కేంద్ర మంత్రి కి విన్నవించినా ఫలితం లేదని ఆవేదన చెందారు.మధ్యప్రదేశ్,రాజస్థాన్,కర్ణాటక,తమిళనాడు,ఏపీ,బీహార్,హర్యానా,పంజాబ్ రాష్ట్రాల్లో కూడా యూరియా కొరత ఉందని వారు తెలిపారు.యూరియా దారి మళ్ళకుండా టాస్కోఫ్బర్స్ తో ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింని చెప్పారు. రాష్ట్రంలో రైతుల కష్టాలకు బిజెపి దే బాధ్యత రాష్ట్రం లో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏమి చేయలేక పోతున్నారు మతం,కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం తప్ప మంత్రులు ఏమీ చేయరు అని నిష్ఠూరాలు పలికారు. బండి సంజయ్,కిషన్ రెడ్డి కి దమ్ముంటే ముందు యూరియా కోసం ప్రధాని ని నిలదీయాలని వారు డిమాండ్ చేశారు బిజెపి ఎంపిలు 8 మంది నోరుమూసుకొని ఉన్నారని దుయ్యబట్టారు ఢిల్లీ లో జంతర్ మంతర్ దగ్గర బిజెపి నాయకులు ధర్నా చేయాలని కోరారు.బిజెపి,బిఆర్ఎస్ నాయకులు కుమ్మక్కై మా ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని రైతులను బిఆర్ ఎస్ నాయకులు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. బిఆర్ ఎస్ వాళ్ళు రైతుల పేరుతో ధర్నాలు చేస్తున్నారు సోషల్ మీడియా లో ప్రచారం కోసం యూరియా బస్తా పేరు తో డ్రామాలు ఆడుతున్నారు బిఆర్ఎస్ నాయకులు ఎందుకు కేంద్రాన్ని,బిజెపి నాయకులను ఎందుకు నిలదీయడం లేదు? అన్నారు. ఆర్‌ఎఫ్‌సిఐఎల్ కంపెనీ ప్రైవేట్‌కు బిజెపి అప్పగించడంతో రాష్ట్రానికి ఇవ్వాల్సిన 40శాతం ఉత్పత్తిని కూడా ఇవ్వలేదని ఇప్పటి వరకు 15శాతం మాత్రమే ఇచ్చారని దీనిపై సిబిఐతో విచారణ జరుపాలని ఠాగూర్ మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఎక్సైజ్‌శాఖలో బదలీల కోసం 2 వేల మంది ఎదురు చూపులు

**హైదరాబాద్,ఆగస్టు.18,ప్రభాతవార్త:** భార్యాభర్తలిద్దరూ ఎక్సైజ్ శాఖలో ఉన్నతస్థాయి. ఉద్యోగులే. కంటి చూపులేని తల్లి. ఐదేండ్లలోపు ఇదరు చిన్నారులు.. కొన్నేండ్లుగా ఉద్యోగ విధుల్లో చెరోచోట ఉనెట్టుకొస్తూ ఉన్నారు. ఇప్పుడు వారికీ అనారోగ్య సమస్యలు తోడయ్యాయి. భార్య, భర్త శాఖ అయినా స్పౌజ్ క్యాట గిరిలో బదిలీకి దరబలస్తు చేసుకున్నాల శాఖ పట్టించుకునే దిక్కులేదు. భార్యాభర్థలు వేర్వేరుగా విధుల్లో ఉన్నాదువు మనస్థాపంతో ఒకానొక దశలో ఆ ఉద్యోగి ఆత్మహత్యకు యత్నించడాన్ని చూసి ఆ కుటుంబం మొత్తం తల్లడిల్లిపోయింది.. ఇదీ ఎక్సైజ్ శాఖలో ఓ ఇద్దరి వ్యధ.. ఇలాంటి వారు 2,000మంది వరకూ ఉన్నారు.బదిలీల కోసం వేయికండ్లతోఎదురుచూస్తూ ఉన్నారు. మంత్రి ఆదేశాలు ఇచ్చినా, సంబంధిత అధికారులు బదిలీలు చేపట్టకపోవ డంతో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నాయి. ఈ శాఖలో పనిచేసే వివాహితలైన మహిళా కానిస్టేటుకు ఎండ్ల తరబడి తమ కుటుంబాలకు దూరంగానే ఉంటున్నారు. ఈ శాఖలో గడిచిన 8 సంవత్సరాలుగా కానిస్టేబుళ్లకు బదిలీలే లేవు. ఎక్సైజ్ శాఖలో బదిలీలు త్వరితగతిన పవిట్టాలకు తో శాఖ మంత్రిజూపల్లి కృయ్యలను నాలుగైదుసార్లు ఆదికారులను హెచ్చరించారు. ఆయన కిందిస్థాయి అందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. 2017లో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబర్ 143 ప్రకారం బదిలీలకు రంగం సిద్ధమైంది. దీంతో నాలుగు రోజుల్లోనే ఎక్సైజ్ శాఖలో బదిలీలు అంటూ మంత్రి ప్రచారం కూడా చేసున్నారు.అయితే ఇది జరిగి రెండు నెలలైనా అందుకు సంబంధించి ప్రక్రియ ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా మారింది. ఇందుకు సంబంధించిన ప్రక్రియపై ఆరా తీయగా అసలు 143 డియాక్టివేట్ అయిందని తేలింది. మళ్లీ పెద్దలను ప్రక్రియ చేపడితేనే ఆ జీవో ప్రకారం బదిలీలు అవుతాయి. ఆ దిశగా ఏర్పాట్లు చేయాలిస్న అధికారుల తీవ్ర నిర్లక్ష్యంతోనే మనగుడలో లేని జీవో 143 ప్రకారం బదిలీల ప్రక్రియ చేపట్ట దంపై ఏక్సైజ్ అధికారులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని శాఖల ఉద్యోగులు పదోన్నతులు, బదిలీలతో సంతోషంగా ఉంటే ఎక్సైజ్ శాఖలోని ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని బిసి పొలిటికల్ జెవెసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగందర్ గౌడ్ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.డిపిసి గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తుందని, ఈలోగా పదోన్నతులు, బదిలీలు చేయకపోతే మళ్ళీ ఒక ఏడాది పడుతుందని, మూడు డిపార్ట్మెంట్లు వెరిఫై చేసి నెల రోజులు గడిచినప్పటికి మంత్రి ఓఎస్టీ అడ్డుపడు తున్నారని ఆయన ఆరోపించారు.8 సంవత్సరాలుగా బదిలీలు జరగకపోవడంతో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు.

## కేంద్రం పరిశీలనలో రామకృష్ణాపురం రైల్వే బ్రిడ్జి నిర్మాణం

**హైదరాబాద్,ఆగస్టు18, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా రామకృష్ణాపురం 107 రైలు క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ముఖ్యంగా రైతులు, తమ పొలాలకు వెళ్లాలన్నా, ఇతర పనుల కోసం వెళ్లాలన్నా తరచుగా రైల్వేగేట్లు మూసి ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇటీవల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర లేఖ రాశారు. అయితే ఓవర్ బ్రిడ్జి నిర్మాణనికై స్థానిక ప్రజలు, నాయకులు పలుమార్లు విన్నవించారని తెలిపారు. రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారు.

## సైబర్ నేరగాళ్ల నుంచి రూ.5489 కోట్ల నగదు స్వాధీనం

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటి వరకు సైబర్ నేరగాళ్ల నుంచి 5489 కోట్ల రూపాయల నగదును జప్తు చేశామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఢిల్లీలో సైబర్ నేరాల నివారణపై సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (సిఐఎస్) కార్యకలాపాలపై నిర్వహించిన సమీక్షలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణకు హోం శాఖ ఆయా రాష్ట్రాలతో కలిసి పక్కా గా పనిచేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా సైబర్ నేరగాళ్ల నుంచి నగదు జప్తు చేయడంతో పాటు వారికి సంబంధించిన 12 లక్షలకు పైఆ సెల్‌ఫోన్లను బ్లాక్ చేశామని, 13 లక్షలకు పైగా బ్యాంకు ఖాతాలను నిలిపివేశామని ఆయన తెలిపారు . కాగా సైబర్ నేరగాళ్ల నుంచి జప్తు చేసిన నగదును వీలైనంత త్వరలో బాధితులకు అందజేయాలని బండి సంజయ్ అధికారులను కోరారు. మహిళలు, చిన్నారులను లక్ష్యంగా సాగే ఆన్‌లైన్ నేరాలపై పోలీసులు మరింత దృష్టి సారించాలని ఆయన కోరా రు. ఇండియన్ సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్ ప్రాధాన్యతను బండి సంజయ్ అధికారులకు వివరించారు. సైబర్ మోసాలపట్ల స్థానిక భాషల్లో విస్తృతంగా ప్రచారం చేసారు.

19-8Pg5.qxd:19-8Pg5.qxd 1/1/02 7:22 AM Page 1



# పార్లమెంటులో బిసి బిల్లు పెట్టండి



## బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం

## ఢిల్లీలో భారీ ప్రదర్శన జరిపిన జాతీయ బిసి సంక్షేమ సంఘం

## మోడీ నాయకత్వంలోనే రిజర్వేషన్లు సాధిస్తాం: ఎంపి ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బి.సి బిల్లు పెట్టి చట్టసభలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీ,ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరిపారు. ఈ మహాప్రదర్శనలో పార్లమెంట్ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్, జిల్లపల్లి అంజి,పగిళ్ల సతీష్ తదితర బిసి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పార్లమెంట్‌కు రావడంతో జంతర్ మంతర్ దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా ఎంపి ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 'కేంద్రంలోని ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. కుల గణన తర్వాత బిసిలకు చట్టసభలలో 50 రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లుపెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బి.సి.లు అన్ని రంగాలలో అభివృద్ధి మోడీ ద్వారానే జరుగుతుందన్నారు. బిసిలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణి అధ్యక్షతన కమిటీ నియమించారని, ఆ రిపోర్ట్ ప్రకారం గ్రూపులు చేస్తున్నారు.

అలాగే ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెటు కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22శాతం నుంచి 50 శాతంకు పెంచాలి.

ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు. బిసిల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బిసిల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎసీ,ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బిసిలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బిసి యాక్ట్ తీసుకురావాలని కోరారు. జడ్జీల నియామకాలలో ఎస్సీ,ఎస్టీ బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బిసిలకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్,ఫీజు రియంబర్స్ మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బిసిసబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## అలాస్కా భేటీకి ఆ సూట్‌కేస్ తీసుకెళ్లిన బాడీగార్డులు!

**వాషింగ్టన్, ఆగస్టు 18:** తమ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు బయటకు చిక్కకుండా ప్రపంచ నేతలు జాగ్రత్తలు పాటిస్తుంటారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపుపై చర్చించేందుకు ఇటీవల అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇలాంటి జాగ్రత్తే తీసుకున్నారట. పుతిన్ మలవ్యర్థాలను తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా ఓసూట్‌కేసును ఆయన బాడీగార్డులు మోసుకెళ్లారట. ఆ పూప్ సూట్‌కేసులో వాటిని సేకరిస్తారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పుతిన్ ఎప్పుడు విదేశాల్లో పర్యటించినా ఇలావాటినిసేకరించి స్వదేశానికితీసుకెళతారని గతంలోనూవార్తలు వచ్చాయి.

**ఎందుకు సేకరిస్తారు?**

పుతిన్ విదేశాల్లో పర్యటించినప్పుడు ఆయన రక్షణ బాధ్యత ఫెడరల్ ప్రొటెక్షన్ సర్వీస్ నిర్వహిస్తుంది. పుతిన్‌తోపాటు ఇతర ప్రభుత్వ అధికారుల సంరక్షణనూ ఈ ఎఫ్‌పిఎస్ చూసుకుంటుంది. పుతిన్ కాలకృత్యాలకు వెళ్లిన ప్రతిసారి ఓ ఎఫ్ఎస్ఒ ఏజెంట్ (ఫెడరల్ గార్డ్ సర్వీస్) వ్యర్థాలను సేకరించి ఓ ప్రత్యేకమైన ప్యాకెట్‌లో భద్రపరుస్తారు. తర్వాత వాటిని ఓ సూట్‌కేసులో ఉంచి రష్యాకు తీసుకెళ్తారు. గతంలో ఫ్రాన్స్ పర్యటనలో పుతిన్ బాత్‌రూమ్‌కు వెళ్లినప్పుడు ఆయన వెంట ఆరుగురు బాడీగార్డులు తోడుగా ఉన్నారు. అందులో ఒక వ్యక్తి చిన్న సూట్‌కేసును తీసుకొని బాత్‌రూమ్ నుంచి బయటకు వచ్చినట్లు ఉన్న విడియో గతంలో వైరల్‌అయింది. వ్లాదిమిర్ పుతిన్ ఆరోగ్య రహస్యాలు విదేశీ గూఢచారులకు చిక్కకుండా ఉండేందుకు క్రెమ్లిన్ ఇటువంటి జాగ్రత్తలు తీసుకుంటుందని పలు కథనాలు వెల్లడించాయి.

## కాశ్మీర్‌లో భద్రతా బలగాలకు సవాల్ విసురుతున్న బెడ్‌రూం జిహాదీలు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కాశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడుతున్న భద్రతా బలగాలకు కొన్నిరోజులుగా కొత్తసమస్య వచ్చి పడింది. ఫలానా ప్రాంతంలో రెండు వర్గాల మధ్య గొడవలు తలెత్తాయని, ఈ గొడవల్లో కొందరు చనిపోయారని, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారని, గొడవలను అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారని సోషల్ మీడియాలో వస్తున్న వరుస కథనాలు కాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సోషల్ మీడియాలోవస్తున్న ఈ కథనాలను పాక్‌ప్రేరితఉగ్రవాదులకు సానుభూతి పరులుగా వుంటున్న కొందరు యువకులు తమ ఇంట్లో కూర్చుని వ్యాపింప చేస్తున్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. ఈ క్రమంలోనే వీటికి బెడ్‌రూం జిహాదీలుగా పేరు ఏర్పడింది. కాశ్మీర్ అంతటా ఈతరహా కార్యక్రమం పెరిగే అవకాశాలున్నాయని గుర్తించిన నిఘావర్గాలు పోలీసులను అప్రమత్తం చేశాయి. ఇందుకోసం ఉగ్రవాద సానుభూతిపరులు నకిలీ ఖాతాలను తెరిచి వాటి ద్వారా తప్పుడు కథనాలను వ్యాపింప చేస్తున్నట్లు నిఘా వర్గాలు నిర్ధారణకు వచ్చాయి. ఉగ్రవాదులకు సానుభూతి పరులుగా వున్న యువకులకు పాక్‌లోని ఉగ్రవాద సంస్థల నుంచి నిధులు అందుతున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి, దాదాపు రెండు నెలలుగా కాశ్మీర్‌లో కొనసాగుతున్న బెడ్‌రూం జిహాదీ ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని భద్రతా బలగాలకు కేంద్ర హోంశాఖ ఆదేశించింది. వేల సంఖ్యలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు కథనాలను వెంటనే నియంత్రించాలని భద్రతా బలగాలకు కేంద్ర హోం శాఖ ఆదేశించింది. వీరికి పాక్‌లోని హ్యాండర్లకు సంబంధం వుందని కేంద్ర హోం శాఖకు ఆధారాలు లభించాయి. కంప్యూటర్లు స్మార్ట్ ఫోన్ల సహాయంతో జిహాదీలు ఎక్కడపడితే అక్కడి నుంచి సోషల్ మీడియాలో పోలీసులను టార్గెట్‌చేస్తూ ఆయా ప్రాంతాలలలో అల్లర్లు చెలరేగాయని, అశాంతి నెలకొందని తప్పుడు కథనాలను ప్రసారం చేస్తున్నారు.

## యుద్ధం ముగింపు నమ్మేటట్లు ఉండాలి

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, ఆగస్టు 18:** రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ప్రపంచం నమ్మేలా ముగించాలి అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడితో శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన సోమవారం సాయంత్రం వాషింగ్టన్ డిసికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్, ఐరోపా నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'యుద్ధం ముగియాలనే బలమైన మా ఆకాంక్షను తెలియజేశాం. ఉక్రెయిన్‌ను రక్షించుకొంటానన్న నమ్మకం నాకుఉంది. అదే సమయంలో మా భద్రతకు హామీ కూడా పొందుతానని భావిస్తున్నాను. రష్యా ప్రారంభించిన యుద్ధాన్ని అదే ఆపేయాలి' అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. గతంలో అంతగా ప్రయోజనం లేని సెక్యూరిటీ గ్యారెంటీ కాకుండా.. ఈసారి భద్రతకు బలమైన హామీ ఇవ్వాలని జెలెన్‌స్కీ కోరారు. ఉక్రెయిన్‌వాసులు వారి భూమి, స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నారన్నారు. అమెరికా, ఐరోపా నుంచి వచ్చే ఒత్తిడితో రష్యా శాంతి ఒప్పందం వైపు మళ్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**వాటిని మర్చిపోవాల్సిందే.. : ట్రంప్**

అంతకుముందే ట్రంప్ జెలెన్‌స్కీకి పూర్తిగా భిన్నమైన ప్రకటనచేశారు. ఈ మేరకు ఆయన ట్రూత్‌లో పోస్టుచేశారు. 'ఉక్రెయిన్ అధినేత జెలన్‌స్కీ తక్షణమే యుద్ధం విరమించవచ్చు లేదా కావాలనుకుంటే కొనసాగించవచ్చు. కానీ, ఒబామా ఇచ్చేసిన క్రిమియాను మాత్రం తిరిగి పొందలేరు. మరో విషయం ఉక్రెయిన్ నాటో సభ్యత్వం పొందలేదు. కొన్నివిషయాలను మార్చలేము' అని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. జెలెన్‌స్కీ-ట్రంప్ మధ్య గతంలో వివాదం జరిగిన నేపథ్యంలో ఈసారి భేటీకి పెద్దఎత్తున ఐరోపా, నాటో నేతలు తరలివచ్చారు. బ్రిటన్ ప్రధాని స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, ఇటలీప్రధాని మెలోని, ఫిన్లాండ్ ప్రధాని అలెగ్జాండర్‌స్టబ్, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్, నాటోచీఫ్ మార్క్ రుట్టె పాల్గొననున్నారు.

**మాకూ సెక్యూరిటీ గ్యారెంటీ కావాలి: రష్యా**

భవిష్యత్తులో జరగబోయే శాంతి ఒప్పందంలో తమకు కూడా సెక్యూరిటీ గ్యారెంటీ కావాలని రష్యా పేర్కొంది. ఈ మేరకు రష్యా ప్రతినిధి మిఖాయిల్ ఉల్యానోవ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 'చాలా ఐరోపా దేశాలు భవిష్యత్తు శాంతి ఒప్పందంలో ఉక్రెయిన్ శాంతికి హామీ ఇవ్వాలని కోరుకుంటున్నారు. దీనికి రష్యా అంగీకరిస్తుంది. కానీ, అదే రక్షణ హామీ మా దేశానికి కూడా అవసరమే' అని పేర్కొన్నారు.

## కొనుగోలుదార్లను వెతుక్కుంటూ రష్యా సహజవాయువు నౌకలు



### అమెరికా ఆంక్షల నేపథ్యం

**మాస్కో, ఆగస్టు 18:** అమెరికా ఆంక్షలకు గురైన రష్యాలోని ఓ సహజవాయువు కేంద్రం నుంచి రెండు ట్యాంకర్లు కొనుగోలుదార్లను వెతుక్కుంటూ ఆసియాకు బయల్దేరాయి. ఓవైపు వాషింగ్టన్‌లో శాంతిచర్చల వేళ.. ఈ ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జి) సరఫరా చేస్తున్న భారీ నౌకలు ఆసియ వైపు రావడం చర్చనీయాంశంగా మారింది. ది ఐరిస్, వోస్కోడ్ నౌకలు సైబీరియాలోని ఆర్కిటిక్ ఎల్ఎన్‌జి-2 ప్లాంట్ నుంచి ఉత్తర ఆసియాకు బయల్దేరాయి. ఉత్తర సముద్ర మార్గంలో ప్రయాణం మొదలుపెట్టాయని బ్లూమ్‌బెర్గ్‌షిప్ ట్రాకింగ్ డేటా వెల్లడిస్తోంది. వాస్తవానికి ఈ ట్యాంకర్లు కొన్ని నెలలపాటు సముద్రంలో ఖాళీగా ఉన్నాయి.

ఆర్కిటిక్-2 ప్లాంట్‌ను నోవాటెక్ పిజెఎస్‌సి నిర్వహిస్తోంది. 2030 నాటికి రష్యా గ్యాస్ ఎగుమతులను మూడింతలు చేయాలన్న లక్ష్య సాధనకు ఈ కంపెనీ అత్యంత కీలకమైంది. ఐరోపా నుంచి పైప్‌లైన్‌లో గ్యాస్ కొనుగోళ్లు తగ్గాక ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తూ మాస్కో ఈ లక్ష్యాన్ని ఎంచుకుంది. ఆర్కిటిక్-2 ప్లాంట్ గత వేసవిలో దాదాపు ఎనిమిది కార్గోలను ఎగుమతి చేసింది. కానీ, అక్టోబర్ నాటికి మంచు తీవ్రం కావడంతో కొనుగోలుదారులు దొరక్క ఉత్పత్తి నిలిపివేసింది. ఈ ప్లాంట్‌పై బైడెన్ కార్యవర్గం ఆంక్షలు విధించింది. ఆర్కిటిక్-2 ఈ యేడాది జూన్‌లో తిరిగి నౌకల్లో ఎల్ఎన్‌జి నింపడం మొదలుపెట్టింది. ఇప్పటివరకు అక్కడి నుంచి బయల్దేరిన నౌకలు ఏ పోర్టులోనూ ఆగలేదు. ఇక్కడి నుంచి ఆసియాకు బయల్దేరిన నాలుగు నౌకలు కొనుగోలుదారులను వెతుక్కుంటూ ఆసియాకు బయల్దేరాయి. మంచులో ప్రయాణించే మరో డజన్ నౌకలను ఆర్కిటిక్-2 కోసం సిద్ధంగా ఉంచారు. రష్యా నుంచి చమురు, సహజవాయువు అత్యధికంగా కొనుగోలు చేస్తున్న దేశాల్లో భారత్, చైనా ముందు వరుసలో ఉన్నాయి. ఇప్పటికే న్యూఢిల్లీపై వాషింగ్టన్ పెనాల్టీలు విధించిన విషయం తెలిసిందే.

## ముంబయి గణేశుడి మండపానికి రూ.474 కోట్ల ఇన్సూరెన్స్!



**ముంబయి, ఆగస్టు 18:** యావత్ భారతదేశం గణపతి నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతోంది. విభిన్న ఆకృతుల్లో కొలువుదీరే వినాయకుల కోసం అంతటా మండపాలను ముస్తాబు చేస్తున్నారు. ప్రతియేటా ఖరీదైన గణేశుడి విగ్రహాలు, భారీ సెట్టింగ్‌లతో ఏర్పాటయ్యే తాత్కాలిక మండపాలు ఆకర్షణగా నిలుస్తుంటాయి. ఏదైనా జరిగితే భారీగా నష్టపోకుండా కొన్ని మండపాలకు ఇన్సూరెన్స్ చేస్తారు. ఈ నేపథ్యంలోనే ముంబైలోని ఓ గణేశుడి మండపానికి కూడా ఏకంగా రూ.474.46 కోట్లకు ఇన్సూరెన్స్ చేయించారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది. ముంబై శివారులోని మతుంగా ప్రాంతంలో గత ఏడు దశాబ్దాలుగా జిఎస్‌బి సేవామండల్ వినాయక చవితి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నది. ఈసారి 71వ వార్షికోత్సవం జరగనుంది. దేశంలోనే సంపన్న వినాయకుడిగా పేరొందిన ఈ విఘ్నేశ్వరుడి వేడుకలకు ఈ ఏడాది ఏకంగా రూ.474.46 కోట్లతో బీమా చేయించారు. ఇక్కడి విగ్రహాన్ని భారీ ఎత్తున బంగారం, వెండి ఆభరణాలతో అలంకరించనుండటమే అందుకు కారణం.

గత ఏడాది సైతం ఈ గణేష్ మండపానికి రూ.400.58 కోట్లతో బీమా చేయించినట్లు నిర్వాహకులు మీడియాకు వెల్లడించారు. ఇప్పుడు బంగారం, వెండి ధరలు పెరగడంతో బీమా విలువను కూడా పెంచారు. అందులో పూజారులు, నిర్వాహకులు, సహాయకులు, భద్రతా సిబ్బందికి రూ.375 కోట్లతో వ్యక్తిగత ప్రమాద బీమా తీసుకున్నారు. గణపయ్యకు అలంకరించే బంగారం, వెండి ఆభరణాలకు రూ.67 కోట్లతో బీమా చేయించారు. 2023, 2024 సంవత్సరాల్లో గణపయ్య ఆభరణాలకు వరుసగా రూ.38 కోట్లు, రూ.43 కోట్లు బీమా కవరేజ్ తీసుకున్నారు. అంతేగాక అగ్నిప్రమాదం, భూకంపం ముప్పు వంటి వాటికోసం ప్రత్యేకంగా మరో రూ.2 కోట్ల బీమా చేయించారు. అక్కడి ఫర్నీచర్‌కు, కంప్యూటర్‌లు, సిసిటివిలు, స్కానర్‌లు ఇన్సూరెన్స్ పరిధిలో ఉన్నాయి. పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ కింద రూ.30 కోట్లు కేటాయించారు. భక్తుల సౌలభ్యంకోసం క్యూఆర్ కోడ్, డిజిటల్ లైవ్ సేవలను కూడా నిర్వాహకులు అందుబాటులోకి తెచ్చారు. భద్రతా చర్యల్లో భాగంగా ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన రాధాకృష్ణన్

## ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

### రేపు నామినేషన్ వేసే అవకాశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్రమోడీని సోమవారం కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. రాధాకృష్ణన్‌తో భేటీ తర్వాత ప్రధాని మోడీ ఆ వివరాలను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. 'రాధాకృష్ణన్‌ను కలుసుకున్నాను. ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజాసేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను' అని ఆ ట్వీట్‌లో మోడీ పేర్కొన్నారు. కాగా, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఈ నెల 20న రాధాకృష్ణన్ నామినేషన్‌వేసే అవకాశం ఉంది. మంగళవారం జరిగే ఎన్డీయే పార్లమెంటరీ సమావేశంలో ఆయనను సన్మానించనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఆదివారం జరిగిన పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశం తర్వాత రాధాకృష్ణ పేరును సమావేశంలో ఎంపిక చేసినట్లు బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ప్రకటించారు. ఏకగ్రీవంగా యానకు విపక్షాలు మద్దతు తెలపాలని కోరారు. గత వారంరోజులుగా విపక్ష నేతలతో బిజెపి నేతలు మాట్లాడుతున్నారని, తిరిగి వారిని కలుస్తారని చెప్పారు. సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుంది. ఈ నెల 21వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది.

## ఇండియా కూటమి అభ్యర్థిగా డిఎంకె నేత, ఎంపి తిరుచ్చి శివ!

### ఉపరాష్ట్రపతి ఎన్నిక

**చెన్నై, ఆగస్టు 18:** వచ్చే నెల 9న జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డిఎ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్లు కూటమికి నేతృత్వం వహిస్తున్న బిజెపి వెల్లడించింది. అయితే విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే ఇవాళ విపక్ష కూటమిపార్టీలు సమావేశమయ్యాయి. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా డిఎంకె పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపి తిరుచ్చి శివ పేరును ఆ పార్టీ ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం డిఎంకె కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో రాజ్యసభ ఎంపి తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలుతెలిపాయి. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్‌డియే ప్రకటించడంతో అదే తమిళనాడు నుంచి డిఎంకె అభ్యర్థిని దించడం ద్వారా బిజెపి వ్యూహాన్ని తిప్పికొట్టాలని విపక్ష కూటమి భావిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## సంక్షిప్తంగా..

### నిరుపయోగంగా 13 కోట్ల జనధన్ ఖాతాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** దేశవ్యాప్తంగా 56.04 కోట్ల పిఎం జన్‌ధన్ ఖాతాల్లో దాదాపు 23 శాతం నిరుపయోగంగా ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్‌చౌదరీ వెల్లడించారు. ఈ యేడాది జూలై 31 నాటికి 13.04 కోట్ల జన్‌ధన్ ఖాతాలు ఇన్‌ఆపరేటివ్‌లో ఉన్నట్లు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. ఇటువంటి ఖాతాలు అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో (2.75 కోట్లు) ఉన్నట్లు చెప్పారు. బీహార్ (1.39 కోట్లు), మధ్యప్రదేశ్ (1.07 కోట్లు) రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఆర్బీఐ నిబంధనల ప్రకారం.. ఒక పొదుపు ఖాతాలో వినియోగదారుడి తరపు నుంచి రెండేళ్లకుపైగా ఎలాంటి లావాదేవీలు జరగకపోతే వాటిని ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణిస్తారు. 'యుపిఐ సేవలు సజావుగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం గత నాలుగు ఆర్థిక సంవత్సరాలల్లో దాదాపు రూ.8,730 కోట్ల ప్రోత్సహకాలు అందించింది' అనిచెప్పారు. 2014లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద భారతీయులకు సైతం బ్యాంకు బ్యాంకు ఖాతా సౌకర్యంకల్పించడానికి ప్రధానమంత్రి జన్‌ధన్‌పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకాన్ని ప్రారంభించి పదేళ్లు పూర్తయిందని, పెద్ద సంఖ్యలో ఖాతాలకు రీ-కెవైసి చేయాల్సి ఉందని ఇటీవల గవర్నర్ సంజయ్‌మల్హోత్రా వెల్లడించారు. రీ-కెవైసికి ఈయేడాది సెప్టెంబరు 30వరకు గడువు ఉందన్నారు.

### ఢిల్లీలో పలు స్కూళ్లకు బాంబు బెదరింపులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదరింపులు మరోసారి కలకలం రేపాయి. సోమవారం ఉదయం నగరంలోని పలు విద్యాసంస్థలకు ఇలాంటి బెదరింపులే వచ్చాయి. ద్వారకా ప్రాంతంలోని రెండు పాఠశాలలు, ఓ కళాశాలకు ఉదయం బాంబు బెదరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఇ మెయిల్ ద్వారా ఆయా విద్యా సంస్థలకు బెదరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. సోమవారం ఉదయం 7:24 గంటల సమయంలో బాంబు బెదరింపులకు సంబంధించిన సమాచారం తమకు అందినట్లు ఢిల్లీ ఫైర్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. సమాచారం అందగానే ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఆయా విద్యాసంస్థల వద్దకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలలు, కళాశాల ప్రాంగణంలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అయితే ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదు.

### ఫుడ్‌పాయిజనింగ్: 100 మంది సినీకార్మికులకు అస్వస్థత

**లేహ్, ఆగస్టు 18:** జమ్మూకశ్మీర్‌లోని లేహ్‌లో కలుషిత ఆహారం తిని 100 మంది సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. ప్రస్తుతం ఆ ఫిల్మ్ యూనిట్ వర్కర్ల ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. ఆదివారం రాత్రివేళ ఎస్ఎన్ఎం ఆస్పత్రికి ఆ పేషెంట్లకు తీసుకువచ్చారు. తీవ్రమైన కడుపునొప్పి, తలనొప్పి, వాంతులు అవుతున్నట్లు ఆ వర్కర్లు ఫిర్యాదు చేశారు. బాలీవుడ్ సినిమా షూటింగ్ కోసం ఆ బృందం లేహ్‌లో ఉన్నది. ఆ కార్మికులు ఎవరూ స్థానికులుకాదు. ఆ లొకేషన్‌లో సుమారు 600 మంది భోజనం చేసినట్లుతెలుస్తోంది. ఘటన జరిగిన ప్రదేశంనుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు.

### రైలు ఢీకొని ముగ్గురు మహిళలు మృతి

**డిస్‌పూర్, ఆగస్టు 18:** అస్సాంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఉదయం నడకకు వెళ్లిన ముగ్గురు మహిళలను రైలు ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో వారు ప్రాణాలు కోల్పోయారు. అస్సాంలోని బాముని గావ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోకో గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు ఇవాళ ఉదయం మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. ఈ క్రమంలో రైలు పట్టాలు దాటుతున్న సమయంలో పూరి ఎక్స్‌ప్రెస్ రైలు వారిని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. బాధిత మహిళలను రూమి దాస్ (55), కొరాబి మాలు (60), ఉత్తర దాస్ (60)గా గుర్తించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### కేరళలోని పద్మనాభస్వామి ఆలయ కంప్యూటర్లు హ్యాక్

**తిరువనంతపురం, ఆగస్టు 18:** కేరళలోని శ్రీపద్మనాభస్వామి ఆలయం సైబర్ దాడికి గురైంది. ఆలయానికి చెందిన కంప్యూటర్ వ్యవస్థ, సర్వర్ డేటాబేస్ హ్యాకైంది. ఆలయ నిర్వాహణ అధికారి.. సైబర్ పోలీసులకు ఈ అంశంపై ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. జూన్ 13న హ్యాకింగ్ జరిగినట్లు ఎఫ్ఐఆర్‌లో ఉన్నది. టెంపుల్ ఆపరేషన్స్‌ను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో కంప్యూటర్లను హ్యాక్ చేసినట్లు పేర్కొన్నారు. కంప్యూటర్లలో స్టోర్‌చేసిన కీలక సమాచారాన్ని ట్యాంపర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతర్గత వివాదాల వల్ల హ్యాకింగ్ ఘటన జరిగి ఉంటుందని ప్రాథమిక విచారణ ద్వారా తెలుస్తోంది.

19 -8 pg4Final.qxd:19 -8 pg4Final.qxd 1/1/02 7:32 AM Page 1



వార్త

కఠినంగా ఉన్నదాన్ని సరళంగానూ, సరళంగా ఉన్నదాన్ని అలవాటుగానూ, అలవాటుగా ఉన్నదాన్ని అహ్లాదంగానూ తయారు చేసుకో.

న- కె. స్టాన్ స్లావిస్కి

# చిక్కుల్లో ఎన్నికల సంఘం!

సమయం, సందర్భమూ ఒకటే. కానీ వాటిపై స్పందించేవారు వేర్వేరు. ఒక ఔనంటే, మరొకరు కాదంటారు. అది రాజకీయపక్షాల నైజం. కానీ ఇక్కడ ఇద్దరూ ప్రజాస్వామ్యబద్ధంగా మెలగాల్సినవాళ్లే ! అయినా ఎవరి తీరు వారిదే, ఎవరి వాదన వారిదే .మధ్యన ఓటరు హక్కులకు చిక్కొచ్చిపడింది.

బీహార్ లో ఓటర్ సమగ్ర జాబితా సవరణ ప్రక్రియ తదనంతర పరిణామాలలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్లో 'ఓటు అధికార్ యాత్ర'కి శ్రీకారం చుట్టడంతో కేంద్ర ఎన్నికల సంఘం అత్యవసరంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి 'ఓట్ చోర్' అనడమే రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. రాజకీయులు ఎవరు ఏం చేసినా విపక్షం వారు ఖచ్చితంగా దానిని కాదనడం ఇప్పుడున్న రాజకీయాల్లో ధోరణి. కానీ స్వయం ప్రతిపత్తి ఉన్న సర్వస్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం సవాళ్లతో ముందుకొచ్చింది.

ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) జరిగిన విశేషాలను, అంతకు ముందు కర్ణాటకలోని మహాదేవపురం నియోజకవర్గంలో జరిగిన దొంగ ఓట్లు తంతును విశ్లేషిస్తూ పలుమార్లు దేశమంతా యాగీ చేస్తున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. నిజానికి రాహుల్ గాంధీ ఇంత క్రితం చేపట్టిన అన్ని కార్యక్రమాలు కన్నా మిన్నగా ఓట్ అధికార యాత్రకు మంచి స్పందన లభిస్తోంది. రెండేళ్ల క్రితం జరిగిన కర్ణాటక ఎన్నికలనాటి నకిలీ దొంగ ఓట్ల విశేషాలను ఇన్నాళ్లకు పూర్తి సాక్ష్యాలతో కనుగొని ప్రచారంలోకి తేవడం ఎన్నికల సంఘానికి చికాకు కలిగించింది. త్వరలో జరగబోవు బీహార్ ఎన్నికలకు ఓటర్ల సవరణలతో ఎన్నికలకు సంసిద్ధమవుతున్న తీరును రాహుల్ గాంధీ చర్చలోకి తెచ్చారు. ఇవన్నీ ఎన్నికల కమిషనర్‌కు రుచించినట్లుగా లేదు. ఏకంగా ఎన్నికల కమిషన్ రాహుల్ గాంధీకి అల్టిమేటం జారీ చేసే స్థాయికి వెళ్లిపోయింది. ఆదివారం జరిగిన ఎన్నికల సంఘం విస్తృత మీడియా సమావేశంలో చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ స్వయంగా పాల్గొన్నారు. సాధారణంగా ఇలాంటి వివరణలకు ఇతర కమిషనర్లు పాల్గొంటారు. కానీ ఈసారి ఎన్నికల సంఘంపై వచ్చిన ఆరోపణలకు స్వయంగా ప్రధాన ఎన్నికల కమిషనరే నడుం కట్టారు. అందరి ఓటు హక్కు కాపాడటమే తమ ప్రధాన విధి అని బీహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణ అత్యంత పారదర్శకంగా కొనసాగుతోందని సిఇసి స్పష్టం చేశారు. అంతేకాదు సాదాసీదా వివరణలతో సరిపెట్టకుండా రాహుల్ గాంధీ మీద తీవ్ర ఆరోపణలు కూడా చేశారు. విపక్షాల ఆరోపణలకు అధికారపక్షాల నుంచి వివరణలొస్తుంటాయి. అందులో ప్రత్యారోపణలు కూడా ఉంటుంటాయి. "మా భుజంపై తుపాకీ పెట్టి రాజకీయాలు చేయొద్దని పరోక్షంగా రాహుల్ గాంధీని ప్రస్తావిస్తూ సీఈసీ హెచ్చరించారు. అలాంటి వారి ఆటలు సాగనివ్వబోమని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఓటర్లపై నకిలీలనే ముద్ర వేస్తే ఎత్తుగడలను తాము అంగీకరించబోమని కూడా హెచ్చరించారు.

ఓటర్లలో చైతన్యానికి బీహార్‌లో రాహుల్ గాంధీ యాత్రకు శ్రీకారం చుట్టిన సందర్భంలో అదే రోజు ఆదివారం ఇతర ఎన్నికల కమిషనర్లతో కలిసి ప్రధాన ఎన్నికల కమిషనర్ జాతీయ మీడియాతో మాట్లాడారు. ఒక పక్క ఓటు హక్కు ఉండి కూడా మృతుల జాబితాలో చేర్చబడిన కొందరు ఓటర్లతో రాహుల్ గాంధీ భేటీ అయిన వార్తలు విస్తృతంగా మీడియా కెక్కాయి. తద్వారా తాము ఆధార పూరిత ఆరోపణలే చేశామని రాహుల్ గాంధీ చెప్పజూసారు. కాగా అలాంటి విషయాలనే మీ ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. తమ వద్దనున్న ఆరోపణలకు ఆధారాలుంటే వారం రోజుల్లో ప్రమాణ పత్ర రూపంలో సంతకంతో సమర్పించాలని లేని పక్షంలో అలాంటి ఆరోపణలను నిరాధారంగా పరిగణిస్తామని వివరించారు. అనుమానాలు ఉన్నచోట ఆధారాలు తప్పుకాదు. కానీ విపక్షాలు రాజకీయం చేస్తున్నారంటూ ఆరోపించడం, సవాళ్లు విసరడం ఎన్నికల సంఘానికి అంతగా నప్పని పని. ఎన్నికల సంఘ వ్యవహార శైలి హేతుబద్ధంగా ఉండాలి. భవిష్యత్ తరాలకు అనుసరణీయంగా ఉండాలి. అందుచేత రాజకీయ పక్షాల ఆరోపణలు ఎలాంటివైనా వ్యక్తిగ తంగా తీసుకోరాదు. వాటికి వివరణలిచ్చేటపుడు అనుకోకుండా జరిగిన లోపాలను సరిదిద్దే ప్రక్రియలా కాకుండా సాగతీత వ్యవహారంలా ఉండనీయరాదు. కాగా తీవ్ర ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీ ప్రమాణ పత్రాలు దాఖలు చేయలేని పక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని హుకుం జారీ చేశారు. ఈ రెండూ తప్ప మరో ప్రత్యామ్నాయమే లేదని స్పష్టం చేశారు. 'ఓట్ల చోరీ' అనే పదాన్ని విపక్ష నేత ఉపయోగించడం రాజ్యాంగాన్ని అవమానపరచడమేనని ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆగ్రహం వెలిబుచ్చారు. దొంగ ఓట్లు, నకిలీ ఓట్లు, డబుల్‌ఓట్లు పేరిట ఓటర్లను అవమానిస్తే ఎన్నికల సంఘం మౌనంగా ఉండదని మరో హెచ్చరిక. చివరికి ఈ విషయం సిఇసి జ్ఞానేశ్‌కుమార్‌పై ఇండియా కూటమి అభిశంసన తీర్మానం పెట్టేంతవరకు వెళ్లింది. ఇలాంటి పరిణామాలు దురదృష్టకరం. ఇరువర్గాలు చెబుతున్నట్లు 'ఒక వ్యక్తికి ఒకే ఓటు' అన్న మౌలిక ప్రాథమిక హక్కు లక్ష్యగా రాజకీయ పక్షాలు, ఎన్నికల సంఘం కలిసి ప్రయాణం సాగిస్తే పది కాలాలపాటు ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.!

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

భయం వలన పొందే ఆధిపత్యం కన్నా, అభిమానంతో పొందే బానిసత్వం మిన్న.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



### చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడులసంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదికప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతందాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి. బాధితులు భయంతో మౌనంగా ఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అంతేకాదు, మత్తు పదార్థాలు, అసభ్యవీడియోలు, సోషల్ మీడియా వల్లనూ బాలబాలికలు ప్రమాదంలో పడుతున్నారు. పోక్సో చట్టం వంటి చట్టాలున్నా అమలు లోపం వల్ల నేరగాళ్లకు శిక్షలు పడటం అరుదు .న్యాయవ్యవస్థ వేగంగా స్పందించాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి

కరోనా వైరస్ కన్న ముందు నడిచిన ప్యాసింజర్ రైళ్లను తిరిగి పునఃప్రారంభించాలి. రైలు కొన్నిరోజులు నిలుపుదల చేసి తిరిగిప్రారంభించడం జరిగింది. కానీ ఎక్కువగా ప్యాసింజర్ రైళ్ల అప్పటిలాగా తిరిగి ప్రారంభించలేదు. కొన్ని ఎక్స్‌ప్రెస్ రైలు కూడా ప్రతి రైల్వేస్టేషన్లలో వచ్చేటప్పుడు పోయేటప్పుడు తప్పనిసరిగా ఆగాలి. గతంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేవు. కొన్ని రైళ్ల నడవకపోవడంతో పేద ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కరోనా వైరస్‌కన్నా ముందు గతంలో ప్రతి రైల్వే స్టేషన్లలో ఆగిన ప్రతి రైలు ఇప్పుడు కూడా నడిచే విధంగా రైల్వే ఉన్నత అధికారులు కృషి చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### మాదకద్రవ్యాలపై నియంత్రణ అవసరం

మాదకద్రవ్యాలు ఊరూరా విచ్చలవిడిగా లభిస్తూ నవతరాన్ని దారితప్పిస్తున్నాయి. వీటిని అణచివేసేందుకు ఉక్కుపాదం మోపాలి. మద్యం, మాదకద్రవ్యాలు యువతకు అందకుండా ప్రభుత్వం నిఘాఏర్పాటుచేయాలి. ఎవరైనా వీటిని అమ్మినట్లు తెలిసినా, చూసినా వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠిన శిక్షలు విధించాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అభివృద్ధికి దూరం చేయడం తగదు

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజలందరినీ సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామ పంచాయతీ అధికారులను హెచ్చరించాలి. పక్షపాత ధోరణితో గ్రామాల్లో రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు ఎక్కువవుతున్నాయి. మనుషులంటే సరేసరి. ఆ రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు గత ప్రభుత్వం నాటిన చెట్లు, మొక్కలపై కూడా చూపిస్తున్నారు. గ్రామంలో ఎవరు ఎవరికి ఓటు వేసినా, వేయకపోయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తన, మన అనే భేదం లేకుండా మనకు ఓటు వేయమని వారిని ఏ ప్రభుత్వ పథకాలు ఇచ్చి వారిని ఆ ప్రభుత్వంపై మంచి అభిప్రాయం తీసుకురావాలని ఆలోచించాలి. కానీ అలాకాకుండా వారిని ఎత్తిపొడుస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడంతోపాటు, వారిని అభివృద్ధికి దూరం చేయడం తగిన పని.

-పద్మపుత్ర మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

### అకాల వర్షాలతో అన్నదాత ఆగమాగం

రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలతో అన్న దాతలు ఆగం అవుతూ వున్నారు. బహుళ సమస్యలతో సతమతం అవుతున్న రైతన్నలను చెడ గొట్టు వానలు నిండా ముంచుతూ వున్నాయి వారం రోజుల నుండి వివిధ జిల్లాలలో గాలి వాన అలజడి చేస్తుంది ఈదురు గాలులు వడ గండ్ల తో కురుస్తున్న వర్షాల వల్ల పొలాల్లో పంటలే కాక తోటలకు నష్టం కలుగుతూ వుంది విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి రేకుల ఇల్లు కూలాయి మామిడి మునగ బొప్పాయి తోటలు నష్టం కలుగుతూ వుంది పిడుగు పాటుకు జీవాలు మరణిస్తూ వున్నాయి అకాల వర్షాల వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవాలి సర్వే చేసి వారికి పంట నష్టం అందచేయాలి.

-కె. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### విద్యావ్యవస్థపై రాజకీయ నాటకం

రాష్ట్రంలో రాజకీయ నాయకుల పిల్లలు విదేశాలలో చదువుతారు. కానీ వీళ్లు మన ఎడ్యుకేషన్‌ని మారుస్తాం అని బూటకపు మాటలు చెప్తారు. మనం కూడా అదే నమ్ముతాము. ఎందుకని వాళ్ల పిల్లల్ని మన ప్రాంతంలోనే చదువుపించరు. అంటే విద్య వ్యవస్థను వారు మార్చరు అనే భావనతోనే కదా! ఎందుకని ఇన్ని విన్యాసాలు పదవుల కోసమేకదా ! పార్టీలకు అతీతంగా ఏ ఒక్క రాజకీయ నాయకులు ఎందుకు చేయడం లేదు. వారు చేర్పించి అందరిని ఇన్స్పైర్ చేయచ్చుకదా.

- సునీల్ కుర్రే, ఆరేపల్లి,భూపాలపల్లి

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పాఠశాల విద్యలో మాతృభాష తప్పనిసరి!

***నిజానికి ఆల్ ఇండియా సర్వీసు కోసం జరిపే పరీక్షల్లో కూడా మాతృభాష వినియోగించుకొని ఉద్యోగాలు సంపాదిం చుకుంటున్నారు. ఏ భాష అయినా అవసరాలకు ఉపయోగ పడే ఆయుధంగా మారిన ఈ ఆధునిక కాలంలో మాతృ భాష ప్రాముఖ్యతను వాడకాన్ని ఎవ్వరూ కాదనలేరు కానీ దురదృష్టవశాత్తు తెలుగు భాషను స్కూలు విద్యావిధానంలో తెలుగు రాష్ట్రాలలో వెనక్కి నెట్టేసే ప్రమాదం కాలక్రమేణా ఏర్పడుతున్నది. ప్రభుత్వాలు ఆ పరిణామాన్ని గమనించి మాతృభాష స్థానాన్ని కాపాడాల్సిన బాధ్యత తీసుకొన్న నాడే మాతృభాష సజీవంగా ఉండిపోతుంది. ఇంగ్లీషును హిందీని ఎవరూ కాదనరు కానీ తెలుగు మన మాతృభాష మరుగునపడే పరిస్థితులు మనం కానీ, ప్రభుత్వం కానీ గమనిస్తున్న దాఖలాలు కనపడకపోవడం అత్యంత బాధాకరం. హిందీని ఇంగ్లీషును విద్యావిధానంలో ప్రోత్సహించండి కానీ మాతృ భాషను అవసరాల నిమిత్తం పరాయి భాషగా చూడకండి! రాజకీయ కారణాల వల్ల తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు 'భాష'ను అడ్డంపెట్టి కేంద్రంపై పోరాడుతున్నా అనుకోకుండా మాతృభాష ప్రాముఖ్యతను పైకి తెస్తున్నారు. అది అందరూ గుర్తించక తప్పదు.***



రావులపాటి సీతారాం రావు

ఈ మధ్య దేశంలో విద్య విషయంలో అసలు సమస్యలు ప్రక్కకు నెట్టేసి భాషను టార్గెట్‌గా పెట్టుకొని కేంద్రం, రాష్ట్రాలు గొడవలకు దిగుతున్న వైనం పాత రోజులను జ్ఞప్తికి తెస్తున్నాయి.హిందీ, ఇంగ్లీషు రెండు భాషలు సమస్యకు కేంద్ర బిందువుగా మారాయి! చాలా సంవత్సరాల క్రిందట తమిళనాడు ప్రభుత్వం ప్రజలూ 'హిందీ'ని మూడు భాషల ఫార్ములాగా ఉంచ టాన్ని బాహాటంగా ఒప్పుకోకపోవటమే కాకుండా కేంద్రంతో హిందీకి వ్యతిరేకంగా వీధి పోరాటాలే చేశారు. రాజకీయాలు విచిత్రంగా పాతవాటినే కొత్త సమస్యలుగా తెరమీదికి తెస్తుం టాయి. కారణాలు అందరికీ తెలిసినవే! తమిళనాడు కేంద్రం లో ఉన్న ప్రభుత్వాన్ని సపోర్టు చేసినంత కాలం భాషమీద యుద్ధం కనుమరుగవుతుంది. కేంద్రం, రాష్ట్రం, విభిన్న దారులు తొక్కి రాజకీయంగా శత్రువులుగా మారగానేభాషో, మరో సమస్యో పైకి లేస్తుంది. నిజానికి రాజకీయ నాయకులే వారి స్వలాభం కోసం అధికారం నిలుపుకోటానికి ఏదో ఒక సమస్యను రాజేసి నిప్పుగా మార్చి, మంటలు మండిస్తారు. అది భారత్‌లో ప్రతి అయిదు సంవత్సరాలకో, పది సంవత్సరాలకో జరిగే తతంగమే. పాఠశాల విద్యలో ఏయే భాషలను ప్రత్యేకంగా గుర్తించిపిల్లలకు విద్య నేర్పాలన్నది చాలా చిన్న సమస్యగానే బయటకు కనపడ్తుంది కానీ నాయకులు ఆ సమస్యలో రాజకీయ కోణాన్ని ప్రవేశపెట్టిన ప్పుడు పెద్ద సమస్యగా మారి తీరుతుంది. మాతృభాష స్థానాన్ని ఎవరూ కాదనలేరుగా! మాతృభాష ఫస్ట్ లాంగ్వేజి' స్థానాన్ని కల్పించిన తరువాత మిగిలినవి ప్రత్యేకంగా అందరి దృష్టిలో ఉన్నవి హిందీ, ఇంగ్లీషు ఆధునిక విద్యావిధానంలో ఇంగ్లీషు ఉంటేనే అంతర్జాతీయంగా ఏ దేశమైనా ప్రత్యేకతను నిలబెట్టుకుంటుంది. చైనా, తదితర దేశాలు పైకి ఏది చెప్పినా ఇంగ్లీషును విస్మరించకుండా, నిష్ణాతను సంపాదించుకొనే ప్రయత్నంలో ఎప్పుడూ ఉంటూనే ఉంటారు. పైకి మాత్రం మా దేశంలోని భాషలకే చోటు ఉంది. ఇంగ్లీషుకు లేదు అన్న ధోరణిలో తమ ప్రత్యేకత నిల్పుకోవటానికి అధికారికంగా భాష విషయం వచ్చినప్పుడు ప్రకటిస్తుంటారు. ఎవరు అవునన్నా, కాదన్నా సాంకేతిక నైపుణ్యంతోపాటు అంతర్జాతీయంగా గుర్తింపు పొందాలంటే ఇంగ్లీషు తప్పనిసరిగా ప్రతి దేశంలోని ప్రజలూ నేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వాలు అధికారికంగా ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, ఇంగ్లీషు వాడకాన్ని కాదనలేని పరిస్థితి దాదాపు అన్ని దేశాల్లోనూ ఉన్నమాట బహిరంగ రహస్యమే. భారత్‌లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు రెండు భాష ఫార్ములా (టూ లాంగ్వేజి ఫార్ములా)ను స్కూలు విద్యలో అమలు చేయాలన్న సంకల్పంతో బలంగా ఉన్నట్లు కనపడుతున్నది. ఇది ఒక విధంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 (ఎన్.ఇ.పి)ని అంటే త్రీ లాంగ్వేజి ఫార్ములాను కాదనటానికి అన్నట్లు వ్యూహరచన చేస్తున్న అభిప్రాయం సర్వత్రా విన



పడుతున్నది. రెండు రాష్ట్రాలూ తమిళం, కన్నడం అంటే లోకల్ లాంగ్వేజెస్‌కు ప్రాధాన్యత ఇవ్వటానికే. దానితోపాటు ఇంగ్లీషును కూడా స్కూలు విద్యలో మరో భాషగా ఉంచే విధానంతో ముందుకు వెళ్తున్న సూచనలుకన్పడుతున్నాయి. మూడు భాషల ఫార్ములా బదులు రెండు భాషల ఫార్ములాను స్కూలు విద్యావిధానంలో ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్నారు. తమిళనాడు ఇప్పటికే స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని ప్రకటించింది. కర్ణాటకలో ఒక కమిషన్,అక్కడి ఎస్.ఇ.పికి తమ ప్రతిపాదనలు పంపించింది. నిజానికి తమిళనాడులో ద్విభాషా ఫార్ములా అమలు చేస్తుండటం చేత మరొక్కసారి ఆ విధానాన్నే బహిర్గతపర్చింది. కర్ణాటక మాత్రం తీ-లాంగ్వేజీ పాలసీని అమలు చేయడం లేదన్నట్లు సూచనాప్రాయంగా తెలపకనే తెల్పుతున్నది. కర్ణాటకలో ఏర్పడిన కమిషన్ కన్నడ గానీ, పిల్లవాడి మాతృభాషకానీ అయిద తరగతి వరకు మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌గా ఉండాలి. పన్నెండవ తరగతి వరకూ అదే ఉన్నా లాభమే అన్న రీతిలో సూచించినట్లుగా తెలుస్తున్నది. ఇంగ్లీషు మాత్రం రెండవ కంపల్సరీ లంగ్వేజీగా ఉండాలని కూడా చెప్పింది. ఒకవేళయిది జరిగితే హిందీ మూడవ కంపల్సరీ లాంగ్వేజిగా ఉన్న ఫార్ములా అమలులో ఉండకపోవచ్చు. కర్ణాటకలోని కమిషన్ మరికొన్ని ప్రతిపాదనలు కూడా ప్రభుత్వం ముందుంచింది. ఎన్.సి.ఇ.ఆర్.ఐ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిసెర్చి అండ్ ట్రయినింగ్) టెక్స్ట్‌బుక్స్ కాకుండా కర్ణాటకకు సంబంధించిన పాఠ్య ప్రణాళిక (కరికులమ్)తో పాటు రెండు భాషల్లోనూ బోధనా పద్ధతులను ప్రవేశపెట్టాలి అన్నది ఒక ప్రతిపాదన! తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆ రాష్ట్ర ఎడ్యుకేషన్ పాలసీ ప్రకటనలో పదవ తరగతి వరకు మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌గా తమిళం కంపల్సరీ అని తేల్చారు.మహారాష్ట్రలో స్కూలు ఎడ్యుకేషన్‌లోమరాఠీ, ఇంగ్లీషులతోపాటు హిందీ ఉన్నా మాండేటరీ కాదు, జనరల్‌గా నేర్చుకోవచ్చు అన్నవిధానం రూపుదిద్దుకోవటంతో మహారాష్ట్రతో పాటు కొన్ని రాష్ట్రాలలో కూడా ఒక విధంగా త్రీ-లాంగ్వేజీ ఫార్ములా మార్పులకు లోనవుతున్నదని చెప్పక తప్పదు. 'హిందీ' కంపల్సరీ అని కేంద్రం ఎక్కడా ఒత్తిడి చేయటం లేదు కానీ, కేంద్ర ప్రభుత్వంలోని కొందరు పెద్దలు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని వారు ఇష్టమొచ్చిన రీతిలో హిందీకి అనుకూలంగా అన్వయించటంతో ఈ అనవసరపు అపోహలకు తావిచ్చినట్లయింది. నిజానికి ఎక్కువ మంది ప్రజలు ఈ దేశంలోని ఇంగ్లీషుతోపాటు హిందీని కూడా వారి జీవన విధానంలోకి ఆహ్వానించారు. ఇంగ్లీషు ఉన్నత ఉద్యోగాలు పొందటానికి, దేశమంతటా ముఖ్యంగా దక్షిణాది ప్రజలు సందర్శిస్తున్నప్పుడు హిందీని దాదాపు వాడుక భాషగా చేసుకున్నారు. సర్వీసు కమిషన్ ఉద్యోగాలలో ఎక్కువ మార్కులు సంపాదించుకోటానికి సంస్కృత భాషలో కూడా పరీక్షలు రాస్తున్నారు. అంత మాత్రాన దేశమంతటా సంస్కృతం ప్రాచుర్యం పొందిందని చెప్పలేము. నిజానికి ఆల్ ఇండియా సర్వీసు కోసం జరిపే పరీక్షల్లో కూడా మాతృభాష వినియోగించుకొని ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారు. ఏ భాష అయినా అవసరాలకు ఉపయోగపడే ఆయుధంగా మారిన ఈ ఆధునిక కాలంలో మాతృభాష ప్రాముఖ్యతను వాడకాన్ని ఎవ్వరూ కాదనలేరు కానీ దురదృష్టవశాత్తు తెలుగు భాషను స్కూలు విద్యావిధానంలో తెలుగు రాష్ట్రాలలో వెనక్కి నెట్టేసే ప్రమాదం కాలక్రమేణా ఏర్పడుతున్నది. ప్రభుత్వాలు ఆ పరిణామాన్ని గమనించి మాతృభాష స్థానాన్ని కాపాడాల్సిన బాధ్యత తీసుకొన్న నాడే మాతృభాష సజీవంగా ఉండిపోతుంది. ఇంగ్లీషును హిందీని ఎవరూ కాదనరు కానీ తెలుగు మన మాతృభాష మరుగున పడే పరిస్థితులు మనం కానీ, ప్రభుత్వం కానీ గమనిస్తున్న దాఖలాలు కనపడకపోవడం అత్యంత బాధాకరం. హిందీని ఇంగ్లీషును విద్యావిధానంలో ప్రోత్సహించండి కానీ మాతృ భాషను అవసరాల నిమిత్తం పరాయి భాషగా చూడకండి! రాజకీయ కారణాల వల్ల తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు 'భాష'ను అడ్డంపెట్టి కేంద్రంపై పోరాడుతున్నా అనుకోకుండా మాతృభాష ప్రాముఖ్యతను పైకి

# ప్రకృతి విపత్తులకు మూలం మానవ తప్పిదాలే


డి జె మోహన రావు

ఉత్తరాఖండ్‌లోని ధారాలీ గ్రామంలో సంభవించిన ఆకస్మిక వరదలకు మొదట్లో మేఘవిస్ఫోటనం (క్లౌడ్‌బర్స్ట్) కారణమని అందరూ భావించారు. అయితే శాస్త్రీయ పరిశీలన, వాతావరణ, ఉపగ్రహ డేటా ఆధారంగా ఒక భిన్నమైన, మరింత ఆందోళన కలిగించే వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఈ వరదలకు ప్రధాన కారణం మేఘవిస్ఫోటనం కాదు. హిమనీనదం సరస్సు విస్ఫోటనం (గ్లేసియల్ లేక్ ఔట్‌బర్స్ట్ ఫ్లడ్ గ్లోఫ్) లేదా ఒక భారీ హిమనీనదం కూలిపోవడమే. ఇది ప్రకృతి విసిరిన సవాలు మాత్రమే కాదు, మన స్వయంకృత తప్పిదాల వల్ల ఏర్పడిన విలయం. ఈ వాదనకు బలమైన ఆధారాలు ఉన్నాయి. హిమాలయాల్లోని మంచు పర్వతాలు (గ్లేసియర్స్) కరిగినప్పుడు ఆ నీరు ఒక సరస్సులాగా పేరుకుపోతుంది. ఈ సరస్సు చుట్టూ మట్టి, రాళ్లు, మంచుతో ఏర్పడిన సహజ సిద్ధమైన గట్టుఉంటుంది. ఈ గట్టును మొరైన్ డ్యామ్ అంటారు. ఈ గట్టు బలహీనంగా ఉన్నప్పుడు లేదా ఏదైనా కారణంతో విరిగిపోయినప్పుడు, సరస్సులోని నీరు ఒక్కసారిగా, చాలా వేగంగా కిందకు ప్రవహిస్తుంది. దీనినే హిమనీనదం సరస్సు విస్ఫోటనం అంటారు. దీనికి ప్రధాన కారణం వాతావరణ మార్పులు. భూమి వేడెక్కడం వల్ల హిమాలయాల్లోని మంచు గడ్డలు చాలా వేగంగా కరిగిపోతున్నాయి. మంచు కరగడం వల్ల కొత్తగా చాలా సరస్సులు ఏర్పడుతున్నాయి. ఈ సరస్సుల చుట్టూ ఉన్న గట్లు చాలా బలహీనంగా ఉంటాయి. కొత్తగా ఏర్పడిన సరస్సులలో నీరు ఎక్కువగా చేరడం వల్ల, బలహీనమైన గట్లపై ఒత్తిడి పెరిగి, అవి సులభంగా విరిగిపోతున్నాయి. ఈ కారణాల వల్ల గ్లోఫ్లు ఎక్కువగా సంభవిస్తున్నాయి.ఎత్తైన మంచు పర్వతాల మధ్య నుంచి అకస్మాత్తుగా నీరు, మట్టి, రాళ్లు భారీగా విడుదలయ్యాయి.హిమానీనదం కూలిపోయినా లేదా మంచు సరస్సు పేలిపోయినా ఇలాంటి జల ప్రళయమే సంభవిస్తుందని నిపుణులు అంటున్నారు. భారత వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఆ రోజుల్లో ఉత్తరకాశీలో కేవలం 27 మిల్లీమీటర్ల స్వల్ప వర్షం మాత్రమే పడింది. ఇంత తక్కువ వర్షం పడితే ఇంత పెద్ద వరద రావడం అసంభవం. ఇది క్లౌడ్‌బర్స్ట్ కాదనేది నిర్ధారించింది. ఉపగ్రహ చిత్రాలు,ధరాలీ గ్రామానికి పైన రెండు పెద్ద మంచు సరస్సులున్నాయని చూపిస్తున్నాయి. ఆ సరస్సులు పేలిపోవడం వల్లనే ఈ వరద వచ్చిందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. ఈ వరద సాధారణంగా కనిపించేనీటి ప్రవాహం కాదు. అది ఒక బురద,రాళ్లు,మంచు శిథిలాలతో కూడిన వరద.అంచనాల ప్రకారం 360 మిలియన్ క్యూబిక్ మీటర్ల పదార్థం అంటే 1.4 లక్షల ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌కు సరిపడా మట్టి, రాళ్లు పర్వతాలపై నుంచి కిందకు జారిపడ్డాయి. ధరాలీ విపత్తు కేవలం ఒకే కారణం వల్ల జరగలేదు. దీనికి ఇంకా అనేక అంశాలు తోడయ్యాయి. ధరాలీ గ్రామం ఉన్న ప్రాంతం భౌగోళికంగా చాలా బలహీనమైనది. భూకంపాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఎక్కువ ఉన్న ప్రాంతం. వరదలకు తక్షణ కారణం ప్రకృతిదే అయినప్పటికీ, విపత్తు ఇంత పెద్దదిగా మారడానికి మనుషులే కారణం. సహజసిద్ధమైన కారణంతో విపత్తు మొదలైనా దాని తీవ్రత ఇంతగా పెరగడానికి కారణం మానవ తప్పిదాలే. హిమాలయ పర్వతాల్లో మనం సృష్టించిన సున్నితత్వం ఈ విలయానికి దారితీసింది. పర్యావరణపరంగా సున్నితమైన భగీరథి ఎకో సెన్సిటివ్ జోన్లో కూడా నిబంధనలకు విరుద్ధంగా నదీ పరీవాహక ప్రాంతాల్లోని భూములపై ఇష్టానుసారం నిర్మాణాలు చేపట్టారు. ఈ నిర్మాణాలవల్ల నది సహజ ప్రవాహ మార్గం కుంచించుకుపోయింది. భారీ స్థాయిలో నీరు,శిథిలాలు కిందకు దూసుకొచ్చినప్పుడువాటికి వ్యాపించడానికి స్థలం లేకపోయింది. ఆ నీరు మరింత వేగవంతమైన ప్రవాహంగా మారి దారిలో ఉన్న నిర్మాణాలను నాశనం చేసింది. అంతేకాకుండా రోడ్లవిస్తరణ వంటి ప్రాజెక్టుల కోసం భారీగా అడవులను నరికివేయడం వల్ల కొండవాలులు బలహీనపడ్డాయి. చెట్ల వేళ్లు నేలను పట్టి ఉంచి, కొండచరియలు విరిగిపడకుండా నిరోధిస్తాయి.వాటిని తొలగించడం వల్ల కొండలు మరింత సులభంగా కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వాతావరణ మార్పులు కూడా ఈ విపత్తుకు పరోక్షంగా కారణమయ్యాయి. మానవ కార్యకలాపాల వల్ల పెరుగుతున్న ఉష్ణోగ్రతలు హిమనీనదాలు వేగంగా కరిగిపోవడానికి కారణమవుతున్నాయి. మనం కేవలం సురక్షితం కాని నిర్మాణాలే కాకుండా ఈ విపత్తులకు కారణమయ్యే శక్తులకు కూడా ఊతమిస్తున్నాం. ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే మన ఆలోచనా విధానాల్లో సమూల మైన మార్పులు అనివార్యం. కేవలం విపత్తు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే నివారణ చర్యలు తీసుకోవాలి. ఎకోసెన్సిటివ్ జోన్‌లలో ఉన్న నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి. నదీ పరీవాహక ప్రాంతాల్లో కొత్త నిర్మాణాలకు అనుమతులు నిలిపివేయాలి. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, అక్కడ నిర్మాణాలను పూర్తిగా

# ఎఐతో పర్యావరణ హననం.. ఉన్నదా పరిష్కారం!

ఫిరోజ్ ఖాన్

చాట్ జీపీటీలో అడిగే ప్రతి ప్రశ్నకు ఒక చుక్క నీరు ఖర్చవుతుంది. ఇటీవల ఒక సమావేశంలో ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్ మాన్ చెప్పిన మాటలివి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజు చాట్ జీపీటీకి 2.5 బిలియన్ల అంటే 250 కోట్ల క్వరీస్ వస్తాయి. ఈ లెక్కన తీసుకున్నా ప్రతి రోజు లక్షల లీటర్ల నీరు ఒక్క చాట్ జీపీటీ వంటి ఏఐకు అవసరం. అయితే ఇది సామ్ ఆల్ట్ మాన్ చెప్పిన అతి తక్కువ లెక్క మాత్రమే. దీనికి పది రెట్లు ఎక్కువ నీరు ఖర్చవుతుందని ఒక అంచనా. ఈ ప్రకారం చూసుకున్నా.. ఏఐ వల్ల మనుషుల ఉద్యోగం, ఉపాధి మీద ప్రభావం పడడమే కాదు భూమిపై పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతున్నది. గ్లోబల్ వార్మింగ్‌కు ఇది కారణమవుతున్నది. అయితే ఏఐ వల్ల నష్టాలను పక్కనపెడితే శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య, వాతావరణ మార్పుల అంచనా, ఖగోళ పరిశోధన రంగాలు ఏఐ వల్ల దూసుకుపోతున్నాయి. క్యాన్సర్ వంటి రోగాలు పూర్తిస్థాయిలో నయమయ్యేలా సమీప భవిష్యత్తులో వ్యాక్సిన్, మందులు ఏఐ వల్ల సాధ్యమయ్యే అవకాశాలున్నాయి. విద్యారంగంలోనూ సమూల మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఈ నేపథ్యంలో అనేకసమస్యలకు, రోగాలకు పరిష్కారమార్గాలు చూపుతున్న ఏఐ.. తన వల్ల ఏర్పడుతున్న పర్యావరణ సమస్యకు కూడా పరిష్కారం వెతికే ప్రయత్నం చేయాలి. ఆయా కంపెనీలు ముందుగా అటువైపు దృష్టిసారించాలి. ఏఐ వెనక ఊహించని విధ్వంసం జరుగుతున్నదని అనేక మంది పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాట్ జీపీటీ (ఓపెన్ ఏఐ), గ్రోక్ (ఎక్స్), జెమినీ (గూగుల్), డీప్ సీక్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్), మెటా, ఎన్‌విడియా, ఇంటెల్, సిస్కో, ఎక్స్ వంటి కంపెనీలు ఏఐని అభివృద్ధి చేస్తూ వినియోగంలోకి తీసుకువస్తున్నాయి. ఇంకా అనేక కంపెనీలు ఈ రంగంలో తమ సత్తా చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అయితే ఏఐ కోసం ఇలాంటి కంపెనీలకు డేటా సెంటర్లు అత్యంత ప్రాముఖ్యం కలిగి ఉంటాయి. ఏఐ విస్తృత వినియోగం వల్ల ఈ డేటా సెంటర్లలో ఉండే సర్వర్లు, సూపర్ కంప్యూటర్లు నిరంతరం వేడెక్కుతాయి.వీటిని చల్లబర్చడానికి ప్రతి రోజు కోట్ల లీటర్ల నీరు అవసరమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా డేటాసెంటర్లు ప్రస్తుతం 560 బిలియన్ లీటర్ల నీటిని వినియోగిస్తున్నా




యి. సమీప భవిష్యత్తులో ఇది 1200 బిలియన్ లీటర్లకు పెరగవచ్చు. ఒక సాధారణ డేటా సెంటర్ రోజుకు 5 మిలియన్ గ్యాలన్ల నీటిని వాడుతుంది. ఇది 10,000 నుండి 50,000 మంది నివసించే ఒక పట్టణ ప్రజల నీటి వినియోగానికి సమానం. 2027 నాటికి ఏఐ కోసం 6.6 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు అవసరమవుతుందని అంచనా. గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా కంపెనీలు 2022లోనే 580 బిలియన్ గ్యాలన్ల నీటిని వాడాయి. ఈ నేపథ్యంలో ఏఐ కంపెనీలు వినియోగించే డేటా సెంటర్లు ఉన్నఅమెరికా, ఐరోపా, సింగపూర్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో నీటి కొరత ఏర్పడుతున్నట్లు తెలుస్తున్నది. ఏఐకి నీటి కేటాయింపులు చేస్తుండడంతో స్థానిక ప్రజల తాగు నీరు, వ్యవసాయ అవసరాలకు కేటాయింపులు తగ్గుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. అనేక రకాలుగా పర్యావరణంపై ప్రభావం..ఓపెన్ ఏఐ లాంటి సంస్థలు లాంగ్ ఏఐ మోడల్స్ శిక్షణ కోసం వేలకొద్దీ గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్లను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో విపరీతమైన విద్యుత్ ఖర్చవుతుంది.2023లో యూఎస్‌లోని డేటా సెంటర్లు ఆ దేశ వినియోగంలో ఉన్న విద్యుత్‌లో 4.4 శాతం కరెంట్‌ను వాడాయి.2028నాటికి ఇది 12 శాతానికి పెరిగే అవకాశముంది. అయితే ఆ విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించే బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాల వల్ల వందల టన్నుల కర్బన ఉద్గారాలు విడుదలవుతున్నాయి. ఏఐ కోసం వినియోగించే చిప్‌ల వల్ల కూడా పర్యావరణానికి హాని ఏర్పడుతున్నది. చిప్‌ల తయారీ కోసం వేల గ్యాలన్ల శుద్ధి చేసిన నీరు అవసరం. అంతేకాకుండా సిలికాన్, బంగారం, ప్లాటినం వంటి ఖనిజాలను భూమి నుంచి వెలికి తీయడానికి భారీగా మైనింగ్ చేయాల్సి ఉంటుంది. దీనికోసం అడవులను నిర్మూలిస్తున్నారు. భూమి సైతం కోతకు గురవుతున్నది. అంతేకాకుండా పాడైపోయాక ఆ చిప్‌లను పారేస్తుండడం వల్ల పర్యావరణానికి మరింత నష్టం జరుగుతున్నది. ముందుగా పరిష్కారం వెతకాల్సింది దీనికే.అనేక రంగాల్లోని క్లిష్టమైన సమస్యలకు పరిష్కార మార్గాలు వెతుకుతున్న ఏఐ ముందుగా తన వల్ల జరిగే పర్యావరణ హననానికి పరిష్కారాన్ని వెతకాలి. సౌర, పవన శక్తి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలి. తక్కువ శక్తిని వినియోగించే ఏఐ అల్గారిథమ్స్‌ను రూపొందించుకోవాలి. తమ కంపెనీల వల్ల కలిగేపర్యావరణ ప్రభావాన్ని ముందుగా ఈ కంపెనీలు ప్రజలకువివరించాలి. ప్రజలు కూడా ఏఐ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి. అనవసర ప్రశ్నలకు, ఏఐలో హాలో, హాయ్, ధన్యవాదాలు వంటి పదాలకు దూరంగా ఉండాలి. ఏఐ వల్ల అనేక సమస్యలకు పరిష్కారాలు దొరుకుతున్నాయనుకొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రపంచం ముందు పర్యావరణానికి సంబంధించి మరో పెద్ద సమస్య ఏర్పడే

## నిర్మలా సీతారామన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 18, ప్రభాత వార్త

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పుట్టిన రోజు సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకు మిల్లి శ్రీభరత్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమ వారం ఢిల్లీలోని నిర్మలా సీతారామన్ కార్యాలయంలో ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వారిద్దరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన టీడీపీ నాయకులు



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 18, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజక వర్గం 35వ వార్డు పరిధిలో గత ముదు రోజులు నుంచి కురుస్తున్న భారీ వర్షాలు కారణంచే 29 30 36 37 వార్డులను తెలుగు దేశం పార్టీ నాయకులు 8వ పేజీలో

# గీత కులాలకు పది మద్యం బార్లు కేటాయింపు

### దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ తీసిన జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

గెజిట్ బార్ పాలసీకి అనుగుణంగా జీవీఎంసీ పరిధిలో గీత కులంలోని ఉపకులాలకు పది మద్యం బార్ల కేటాయింపు ప్రక్రియ సోమవారం జరిగింది. ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ లాటరీ తీశారు. ఈ లాటరీ ప్రక్రియలో శెట్టిబలిజకు ఆరు, యాత ఉప కులానికి చెందిన వారికి నాలుగు బార్లు దక్కాయి. జీవీఎంసీ పరిధిలో జనరల్ కేటగిరీ అభ్యర్థులకు 121, గీత కళలకు 10 బార్లు రిజర్వు కాగా సోమవారం గీత కులాల్లోని ఉప కులాలకు సంబంధించిన లాటరీ ప్రక్రియ ముగిసింది. జనరల్ అభ్యర్థులకు ఆగస్టు నెల 28న బార్ల కేటాయింపు ప్రక్రియ పారదర్శక విధానంలో జరుగుతుందని, ఈ మేరకు ఆగస్టు 18న గెజిట్ విడుదల చేసినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రామచంద్ర మూర్తి తెలిపారు.కలెక్టరేట్ వీసీ హాలులో జరిగిన లాటరీ ప్రక్రియలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రామచంద్ర మూర్తి, సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్, సిఐలు, ఎస్సైలు ఇతర అధికారులు, సంబంధిత దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# బాబోయ్.. తుపాకీ సంస్కృతి..!



**విశాఖలో మరోసారి కాల్పుల కలకలం -వన్ టౌన్,చిలకపేట సమీపంలో ఘటన - స్క్రాప్, బొగ్గు వ్యాపారి సస్పెక్ట్ షీట్ హెూల్డర్ పై నాటు తుపాకీతో కాల్పులు - రంగంలోకి దిగిన పోలీసు బృందాలు - గంటల వ్యవధిలోనే అదుపులోకి నిందితులు -పాత కక్షలే ప్రధాన కారణం - సస్పెండ్‌లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ నాయుడు పాత్రపై విచారణ**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పెరుగుతున్న తుపాకీ సంస్కృతి గుబులు రేపుతోంది. పాత కక్షలు కావొచ్చు, ఆధిపత్యపోరు కావొచ్చు, సెటిల్‌మెంట్లు, ఇతరత్రా పంచాయితీలు కావొచ్చు. అన్నిటికీ గన్స్ తోనే నేరస్తులు పరిష్కారం కోరు కుంటున్నారు. తద్వారా ప్రశాంత విశాఖలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయానక పరిస్థితులు నెలకొంటున్నాయి.. తాజాగా విశాఖలో మరోసారి కాల్పుల కలకలం చోటు చేసుకుంది.. ఆదివారం రాత్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి చిలకపేట ప్రధాన గేట్ సమీపంలో సస్పెక్ట్ షీట్ హెూల్డర్ చేపల రాజేష్ అనే వ్యక్తిపై దుండగులు నాటు తుపాకీతో కాల్పులు జరిపారు.. రంగంలోకి దిగిన పోలీసులు కొన్ని గంటల అవధిలోనే కాల్పుల ఘటనకు కారకులైన నిందితులను అదుపులోనికి తీసుకున్నారు.. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..ఆదివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో చిలకపేటకు చెందిన సస్పెక్ట్ షీట్ హెూల్డర్ చేపల రాజేష్(28) అదే ప్రాంతానికి చెందిన దూడ నూక రాజుతో కలిసి చిలకపేట అర్చ్ వద్ద మద్యం సేవించాడు. తరువాత వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. వాగ్వివాదం అనంతరం వారు అక్కడి నుండి వెళ్లిపోయారు. తరువాత అదే రోజు రాత్రి 11:30 గంటల సమయంలో, ఇద్దరూ మళ్లీ చిలకపేట అర్చ్ వద్దకు వచ్చి మరోసారి వాగ్వివాదానికి దిగారు. ఆ సమయంలో దూడ నూక రాజు తన సహచరుడు జంపా రాజేష్ అలియాస్ దిలీప్తో కలిసి అక్కడకు వచ్చేరు. వాగ్వివాదం సమయంలో, దూడ నూక రాజు ఒక దేశీయ 8వ పేజీలో

# పర్యాటకంగా విశాఖ మరింత అభివృద్ధి




8లో

సందర్శకులను అలరించేలా బీచ్ రోడ్‌లో హెలీ మ్యూజియం -యుహెచ్-3 హెచ్ హెలీ మ్యూజియం ప్రారంభం- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి

# నక్కపల్లి 50 పడకల నుంచి 100 పడకలు చేస్తా

### హెూం మంత్రి అనిత.. వైద్య, విద్యా రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.! హెట్టిరో యాజమాన్యానికి అభినందనలు..



నక్కపల్లి, ప్రభాతవార్త

ఆగస్టు 18: నక్కపల్లి పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తానని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో స్థానిక హెటిరో సంస్థ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, పాయకరావుపేట మండలం కేశవరం వద్ద ఉన్న డెక్కన్ కెమికల్స్ సంయుక్తంగా సమకూర్చిన రోగులు కోసం అవసరమైన వైద్య పరికరాలు పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో సంస్థ ప్రతినిధులు అసోసియేట ఉపాధ్యక్షులు డాక్టర్ కుల్లయ్య రెడ్డి 8వ పేజీలో

# కేన్సర్ పరిశోధనపై గీతంలో అంతర్జాతీయ సదస్సు


8లో

# అచ్యుతాపురం సెజ్‌లో డీఆర్ఐ తనిఖీలు

### ఓ డ్రగ్స్ తయారీ పరిశ్రమలో ముగిసిన సోదాలు -రూ.23.88 కోట్ల 119 కిలోల అల్ప్రాజోలం పట్టివేత -87.8 కిలోల ముడి సరకు కూడా స్వాధీనం -ఎనిమిది మంది అరెస్ట్.. వీరిలో ఆరుగురు తెలంగాణ వాసులే


8లో

# పోలీసుల సాక్షిగా అశ్లీల నృత్యాలు

### మద్యం మత్తులో రెండు వర్గాల మధ్య వివాదం ఉద్రిక్తత 8లో



ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ప్రభావితం గ్రామమైన భీమిలి మండలం మంగమారిపేటలో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను, తుఫాన్ షెల్టర్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, స్థానిక తహసిల్దార్ రామారావు
(విశాఖపట్నం ప్రతినిధి, ప్రభాతవార్త )

# ప్రైవేటీకరణ వైపుగా 'విశాఖ ఉక్కు'


8లో

**పలు విభాగాల నిర్వహణకు ఈవోఐ ఆహ్వానం -ఆందోళనలో ఉక్కు ఉద్యోగులు**

# జోరుగా వర్షాలు..

### చెరువులను తలపిస్తున్న రోడ్లు -లోతట్టు ప్రాంతాల్లో నీట మునిగిన వాహనాలు -జ్ఞానాపురం, వన్ టౌన్, కంచరపాలెం మెట్టు తదితర ప్రాంతాల్లో వరద -పాడేరులో 16.1 సెం.మీ. వర పాతం -సోమవారం రాత్రికి వాయుగుండంగా మారే అవకాశం -మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరికలు జారీ చేసిన అధికారులు


8లో

## నక్కపల్లి 50 పడకల నుంచి 100 పడకలు చేస్తా

7వ తరువాయి ..

ఎమ్మెస్ ఎన్ రెడ్డి రాజారెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమె ముందుగా ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు పలు వార్డులను పరిశీలించారు. రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల అందిస్తున్న సేవలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ ప్రాంతంలో ఉన్న హెట్టిరో దక్కన్ ఇరు సంస్థలు అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్నారని ప్రధానంగా వారి సేవలకు వెలకట్టలేమని అన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ట్రామా కేర్ సెంటర్‌ను త్వరలోనే ప్రారంభించనున్నామని, రోజురోజుకు ఓపీ పెరుగుతున్నందున అవసరమైన అన్ని వసతులను కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆమె చేతుల మీదుగా రూ.17.50 లక్షల ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఎక్స్రే ప్లాంటు, రూ.18.50 లక్షల వ్యయంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన సిఏఆర్ఎమ్ మిషన్, డెక్కన్ కెమికల్స్ సహకారంతో రూ.10.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్, హెటీరో కంపెనీ సహకారంతో రూ.12.20 లక్షల విలువైన వైద్య పరికరాలను ఆమె చేతుల మీదుగా ముందుగా ప్రారంభించారు. ఇదే కాకుండా హాస్పటల్ నీ పెయింటింగ్ తో అందంగా తీర్చిదిద్దిన హెటీరో యాజమాన్యాన్ని అభినందించారు. సహకారంతో రూ.7 లక్షల వ్యయంతో రంగులు వేశారని, ఈ సందర్భంగా వెంకటేష్ చెప్పారు. ఇదే కాకుండా నక్కపల్లి హ్యాపీ పడకల ఆసుపత్రి అభివృద్ధి విషయంలో హెట్టిరో సంస్థ చైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నారని ముందుగా ఆమెకి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె విద్య, వైద్య, త్రాగునీటి రంగాల విషయంలో ఔషధ పరిశ్రమ సహకరిస్తున్నందుకు ఈ ప్రాంతం ప్రజలు రుణపడి ఉంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోల్నాటి నానాజీ, జిల్లా కమిటీ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు, ఆసుపత్రి డైరెక్టర్ కొలనాటి అనంతలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ,పట్టణ అధ్యక్షులు అద్దూరి లోవరాజు, మాజీ సర్పంచ్ మీసాల బాబులు, జనసేన నాయకులు బద్రి ,నాని, బిజెపి నాయకులు కొలనాటి శివ, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, మత్స్య కార నాయకులు గోసల శ్రీకాంత్, చిన్న తాతారావు ,పార్టీ నియోజకవర్గ నాయకులు చించెలుపు పద్దు, అల్లు నరసింహమూర్తి, మోహన్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, రమా కుమారి, మద్దూరి నారాయణరావు, ఏళ్ల వరహాలు, రాష్ట్ర పార్టీ యువ నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ గింజల శ్రీనివాసరావు, కొప్పిశెట్టి వీరబాబు, సూపర్డెంట్ డాక్టర్ శిరీష ,డాక్టర్లు రవికిరణ్, ఇసాక్, జమీమా, ఫార్మసిస్ట్ ఇమామ్, హెడ్ నర్స్ వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన టీడీపీ నాయకులు

7వ తరువాయి ..

పర్యటించారు. ప్రవహిస్తున్న వర్షపు నీరు ఎస్ఎల్ కెనాల్ త్రు వెళ్లాల్సి ఉంది అయితే కెనాల్ స్థితిగతులు గురించి మాట్లాడుతూ దగ్గరుండి ఆ వర్షపు నీరు ఎక్కడ కూడా జామ్ కాకుండా నీరు ముందుకు సాగాలని సంబంధిత జీవీఎంసీ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్, 35వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ విల్లూరి భాస్కరరావు సంబంధిత అధికారులతో మాట్లాడారు. పర్యటనలో 35వ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బుచ్చారామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ వార్డు సెక్రెటరీ భక్తి మంగరాజు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు. ఇన్చార్జి చైర్మన్ సుధాకర్, కార్పొరేటర్ విల్లూరి చేస్తున్న ముందస్తు చర్యలకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కేన్సర్ పరిశోధనపై గీతంలో అంతర్జాతీయ సదస్సు

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 18, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన స్పార్క్ (స్కీమ్ ఫర్ ప్రమోషన్ అకడమిక్ అండ్ రీసెర్చి కొలాబరేషన్) ప్రాజెక్టులో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ మరియు అమెరికా లోని ఓరిగాన్ హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీ సంయుక్తంగా కేన్సర్ పరిశోధనలపై అంతర్జాతీయ సదస్సును సోమవారం నిర్వహించాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంతరామకృష్ణ మాట్లాడుతూ కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి మానవాళిని కాపాడడానికి పరిశోధకులు సంయుక్త అధ్యయనాలు జరపాలని, స్పార్క్ ప్రాజెక్టు ద్వారా కేన్సర్‌పై పరిశోధనలు జరుపుతున్న వారిని ఒకే వేధికపైకి తీసుకు రావడం అభినందనీయమన్నారు. గీతంలోని కేన్సర్ బయాలజి ప్రయోగశాల ద్వారా జరుగుతున్న పరిశోధనలు వివరించారు. ఓరిగాన్ హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీ కేన్సర్ బయాలజి పరిశోధనా కేంద్రం డైరక్టర్ ప్రొఫెసర్ సంజయ్ మలహోత్రా గౌరవ అతిధిగా హాజరై ప్రసంగిస్తూ కేన్సర్ వ్యాధి ప్రపంచ దేశాలకు ఆర్థికంగా పెను సవాలుగా మారిందని పేర్కొన్నారు. 2020 సంవత్సరంలో రొమ్ము కేన్సర్ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా 6.8 లక్షల మంది మహిళలు ప్రాణాలు కోల్పాయారని తెలిపారు. ప్రస్తుతం ఏటా 3.1 శాతం చొప్పున రొమ్ము కేన్సర్ కేసులు పెరుగుతున్నాయని వెల్లడిరచారు. ప్రపంచంలో తొలిసారిగా తమ పరిశోధన కేంద్రం టార్కెట్ థెరపి ద్వారా రొమ్ము కేన్సర్ చికిత్సకు మార్గాలు గుర్తించిందని తెలియజేశారు. కేన్సర్ రావడానికి గల వివిధ కారణాలను ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్స విధానాలను ఆయన వివరించారు. గీతం స్పార్క్ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్‌వెస్టిగేటర్ ప్రొఫెసర్ మళ్ళ రామారావు కేన్సర్ పరిశోధనల ప్రాధాన్యతను, పరిశోధన ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, జీవ శాస్త్రాల విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, డాక్టర్ పి.వాసుదేవరాజు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో దేశ, విదేశాలకు చెందిన కేన్సర్ పరిశోధన నిపుణులు ప్రసంగించనున్నారు.

## ప్రైవేటీకరణ వైపుగా..

గాజువాక,ఆగష్టు 18 ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో, ఎంతో మంది ప్రాణ త్యాగంతో ఏర్పడ్డ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటికరణ వైపు అడుగులు వేస్తుంది. ఆదివారం నాడు ఉక్కు యాజమాన్యం ఒకేసారి ప్లాంట్ లో గల సుమారు 20 కీలక విభాగా లలో కాంప్ర హెన్సివ్ టెక్నికల్ మేనేజ్మెంట్ పేరుతో వివిధ పనులను చేయటానికి ఏజన్సీల నుంచి ఈవో ఐ (ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్)ఆసక్తి వ్యక్తీకరణ దరఖాస్తుల ను ఆహ్వానిస్తూ ప్రకటన జారీచేయడం ఈ అనుమానాలకు తావిస్తోంది. మొదట్లో ఆర్ఎమ్‌హెచ్‌పి, సింటర్ ప్లాంట్ వంటి విభాగాలలో వివిధ పనుల నిర్వహణ నిమిత్తం ఈఓఐ జారీ చేయడం ఉక్కు ఉద్యోగుల్ని ఆందోళనకు గురిచేయగా,శనివారం ప్రధానమైన టిపిపి విభాగం పనుల నిర్వహణ నిమిత్తం ఈఓఐ జారీచేయడం మరింత ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఏకంగా ప్లాంట్ లోని సుమారు 20 ప్రధాన విభాగాలలో వివిధ పనుల నిర్వహణకు సంభందించి 44 ఈఓఐల కోసం ఏజెన్సీల నుంచి టెండర్లు ఆహ్వానించడంతో ఉక్కుఉద్యోగులపై పిడుగు పడ్డట్టు అయ్యింది.

### ఈ ఓ ఐ..అంటే...

ఈఓఐ అంటే ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్..అంటే ఆసక్తి వ్యక్తీకరణ అని అర్థం. ఏదైనా ఒక విభాగం లో ప్రస్తుతం పర్మనెంట్ ఉద్యోగులు చేసే పనులను కాంట్రాక్ట్ ఏజెన్సీ మనుషులు చేస్తారన్న మాట.అప్పుడు అక్కడ ఉన్న పర్మనెంట్ ఉద్యోగులను వేరే విభాగాలకు బదిలీ చేస్తారు.వారు అక్కడ పనిచేయాలి. దీనివలన పర్మనెంట్ ఉద్యోగుల సంఖ్యను తగ్గించేసి,తక్కువ జీతాలతో పనులు చేయించవచ్చని యాజమాన్య ఆలోచన గా ఉందని కార్మిక నాయకులు ఆరోపిస్తున్నారు.

### ప్రణాళిక ప్రకారమే విఆర్ఎస్...

ఈ ప్రణాళికలో భాగంగానే ఈ మార్చి నెలలో మొదట విడత విఆర్ఎస్ (స్వచ్ఛంద ఉద్యోగ విరమణ)ద్వారా సుమారు 1140 మంది ఉద్యోగులు వెళ్లిపోయారు. ఇప్పుడు రెండవ విడత వి ఆర్ ఎస్ కూడా ప్రకటించారు.దీనిద్వారా ఎంతమందిని పంపించి వేస్తారు అనేది ఇంకా ప్రకటించలేదు. మరోవైపు ప్రతీ నెలా సుమారు 100 మందికి పైగా అధికారులు,కార్మికులు ఉద్యోగ విరమణ చేస్తున్నారు. అలాగే నెమ్మదిగా సుమారు 5వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల్ని కూడా విధులనుంచి తొలగించారు. ఈ విధంగా పర్మనెంట్ ఉద్యోగుల్ని పూర్తిగా తగ్గించేసి ప్రయివేటుపరం చేయడానికే ఈఓఐ విధానం ప్రవేశపెట్టారని ప్రయివేటీకరణకు కుటీలయత్నంగా కార్మిక నాయకులు ఆరోపిస్తున్నారు.

### కేంద్రం అనుకున్నదే చేస్తుంది ప్రయివేటీకరణలో భాగమేనా ఇదంతా..

2022లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను నూరుశాతం ప్రయివేటీకరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే ఉక్కు కార్మిక వర్గం భగ్గుమంది. అప్పటినుంచి సుమారు గత 1650 రోజులుగా ఉక్కు పరిరక్షణ ఉద్యమం కొనసాగుతోంది. స్థానికంగా కూడా ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల్లో ఆగ్రహం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చాలా తెలివిగా వ్యవహరించి స్టీల్ ప్లాంట్‌ను ఒకేసారి ప్రయివేటుపరం చేయకుండా.. అంచెలంచెలుగా ఒక్కో విభాగాన్ని ఈఓఐ పేరుతో ప్రయివేటీకరించు కుంటూ మరోవైపు ఉద్యోగులను తగ్గించి వేస్తూ కేంద్రప్రభుత్వం తాను అనుకున్నదే చేస్తోందని ఉద్యోగులు విమర్శిస్తున్నారు. ఇదంతా చాప క్రింద నీరులా ప్లాంట్ ను ప్రయివేటుపరం చేయడానికేననే అనుమానాలు ఉన్నాయి.

### కూటమి ప్రభుత్వం వచ్చిన లభించని ఊరట...

కాగా,గత వైసిపి ప్రభుత్వంలో విశాఖ ఉక్కు పరిరక్షణ విషయంలో న్యాయం జరగలేదనే భావనతో.. మొన్నటి ఎన్నికలలో కూటమి నేతలను గెలిపించారు. కేంద్ర ప్రభుత్వం లో కూటమి ప్రభుత్వ పాత్ర ఎక్కువగా ఉంది కాబట్టి విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడతారని ఆశించారు. మొదట్లో ఆశలు చిగురించినా...రాను రాను పరిస్థితులు మారిపోయాయనే చెప్పాలి. గతం కన్నా ఇప్పుడు ఉక్కు ప్రయివేటీకరణ విషయంలో కేంద్రం కొత్త మార్గాలలో మరింత జోరు పెంచిందనే చెప్పాలి. మరోవైపు క్రమశిక్షణ పేరుతో అధికారులను,కార్మికులను భయభ్రాంతులకు గురయ్యే విధంగా చేసి.. పొమ్మనలేక పొగపెట్టినట్లుగా ఉద్యోగులు వారంతట వారే వెళ్లిపోయే విధంగా చేస్తున్నారని కార్మిక నాయకులు ఆరోపిస్తున్నారు. మరి విశాఖ ఉక్కు భవిష్యత్ ఎలా ఉంటుందో వేచిచూడాలి.

## కొమ్మాది చెరువును సందర్శించిన గంటా



కొమ్మాది, ఆగస్టు 18, ప్రభాతవార్త

జీవీఎంసీ 6వ వార్డు పరిధిలోని కొమ్మాది చెరువును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు తో కలిసి సోమవారం సందర్శించారు. అభివృద్ధి చెందిన ప్రాంతంలో ఉన్న చెరువులో వర్షపు నీరు నిల్వ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని జోన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజును ఎమ్మెల్యే ఆదేశించారు. నీరు చెరువులోకి పారడానికి ఏర్పడిన అడ్డంకులను తొలగించాలని చెప్పారు. టూరిస్టుల కోసం బోటింగ్ సదుపాయం కల్పించే ప్రతిపాదన చేయాలని సూచించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, నాయకులు దాసరి శ్రీనివాస్, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, మాన్యాల సోంబాబు, కె.అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా వర్షాలు..

విశాఖపట్నం, ఆగస్టు 18 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి కొనసాగుతుంది. నగరంలో ఆది, సోమవారం కూడా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. వర్షపాతం అల్పపీడన ప్రభావంతో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో విస్తారంగా వర్షం కురిసింది. ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో అధిక వర్షపాతం నమోదైంది. వంగర, మెరకముడిదాం, దత్తిరాజేరు, గజపతి నగరం, గుర్ల మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా.. బాడంగి, వేపాడ, లక్కవరపు కోట, కొత్తవలస, పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. భోగాపురం విమానాశ్రయ నిర్మిత ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాల నుంచి వర్షపునీరు రావడంతో తూడెం, చినకౌలువాడ, పెదకౌలువాడ, బైరెడ్డిపాలెం వాసులు ఇబ్బందులు పడుతున్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జలాశయాలు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఓడరేవు ప్రాంతమంతా వర్షం నీరు నిండి.. చేపల వ్యాపారులు, మత్స్యకారులు ఇబ్బందులు పడ్డారు. వర్షం కారణంగా రైతు బజార్ కి వచ్చే రైతులు తోపాటు వీధి వ్యాపారస్తులు మరింత ఇబ్బంది పడ్డారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని అధికారులు హెచ్చరికలు కూడా జారీ చేస్తున్నారు. వర్షం కారణంగా ఇటు రైలు రాకపోకలు కూడా తీవ్ర ఆలస్యం జరుగుతున్నాయి. ప్రజలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమీక్షలు చేస్తున్నారు. జీవీఎంసీ సిబ్బంది, ఏపీపీడీసీఎల్ సిబ్బందిని ప్రమాదంగా ఉంచారు. వర్షం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి, అనంతవరం, తదితర ప్రాంతాల్లో వర్షాలకు వరినాట్లు నీట మునిగాయి. రెండు వారాల క్రితమే నాట్లు వేశామని రైతులు చెబుతున్నారు. పొలాల పైనుంచి వర్షం నీరు ప్రవహిస్తోంది. మరికొందరు నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు.

## పోలీసుల సాక్షిగా అశ్లీల నృత్యాలు

అనకాపల్లి, ఆగస్ట్ 18, ప్రభాతవార్త



శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అన్ని చోట్ల ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలో కూడా నిర్వహించారు. కాకుంటే సంప్రదాయకమైన సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి అనుకుంటే పప్పులో కాలు వేసినట్లే. అక్కడ పరమ పవిత్రంగా పోలీసుల సాక్షి గా అశ్లీల నృత్యాలు బ్రహ్మాండంగా సాగడం విశేషం. అశ్లీల నృత్యాలను నివారించాల్సిన పోలీసులు విధి నిర్వహణ మరిచిపోయి నాయకుల సేవలో తరించి పోయాయి. యలమందిలి మండలం ఏటికొప్పాకల్లో ఆదివారం రాత్రి అశ్లీల నృత్యాలు ప్రదర్శించారు. ముగ్గురు యువతుల చేత విచ్చలవిడిగా అశ్లీల నృత్యాలు వేయించారు. ఈ నృత్యాలు చూసి స్టేజ్ వద్ద మద్యం మత్తులో ఉన్న యువకులు చెలరేగిపోయారు. రెండ్లు వర్గాలుగా విడిపోయి గొడవపడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిం ది. ఆ సమయంలో అక్కడున్న యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు, హెూం గార్డులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. శివాలయం, శ్రీకృష్ణుని ఆలయాల మధ్య ప్రత్యేకంగా ట్రాక్టర్ ఏర్పాటు చేసిన సైజీపై ముగ్గురు యువతులు అశ్లీల నృత్యాలను ప్రదర్శించారు. రెండు దేవాలయాల నడుమ ఈ దరిద్రం ఏమిటంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడంతో బాగోదేమో అని మొగమాటపడుతూ రాత్రి 11.30 గంటల సమయంలో పోలీసులు వచ్చి ప్రదర్శన నిలిపివేశారు. ఇక్కడ అశ్లీల నృత్యాలు జరుగుతాయని చుట్టుపక్కల గ్రామాల్లో అందరికీ తెలుసు. కానీ పాపం పోలీసులకు తెలియలేదని. ప్రోగ్రాం ఆగిపోవడంతో అక్కడున్న కొందరు యువకులు రెండు వర్గాలుగా విడిపోయి గొడవకు దిగారు. పోలీసులు వారిస్తున్నా యువకులు ఒకరిపై ఒకరు అరుపులు, కేకలతో దుర్భాషలాడుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. యువకుల మధ్య వివాదాన్ని ఎట్టకే లకు పోలీసులు సద్దుమణిగేలా చేశారు. కాగా కూటమి ప్రభుత్వం కు తలవంపులు తెచ్చేలా కొందరు నాయకులు రెచ్చిపోతున్నారని, వీరిని కంట్రోల్ చేయకుంటే ఇబ్బందులు తప్పవని కూటమి పార్టీల శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తుండడం గమనార్హం.

## అచ్యుతాపురం సెజ్‌లో డీఆర్ఐ తనిఖీలు

(విశాఖ క్రైమ్ /అచ్యుతాపురం - ప్రభాతవార్త)

అనకాపల్లి, అచ్యుతాపురం సెజ్‌లో ఉన్న ఓ డ్రగ్స్ తయారీ పరిశ్రమలో డీఆర్ఎస్ఐ అధికారుల తనిఖీలు ఆదివారం రాత్రితో ముగిసాయి.. ఈ తనిఖీల్లో భారీగా అల్ప్రాజోలం పట్టుబడింది. 8 మందిని అరెస్టు చేసిన డీఆర్ఎస్ఐ అధికారులు.. రూ.23.88 కోట్ల విలువ చేసే 119.4 కిలోల అలాజోలంను స్వాధీనం చేసుకున్నారు. ఓ గోదాంలో తయారు చేసి డెలివరీకి సిద్ధంగా ఉన్న అలాజోలంను నిందితుల నుంచి కస్టమర్లు కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడకు చెందిన డీఆర్ఐ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లో వీరిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అలాజోలంతోపాటు 87. 8 కిలోల ముడి సరకును కూడా డీఆర్ఎస్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో తెలంగాణకు చెందిన ఆరుగురు వ్యక్తులు ఉన్నారు.. రెండ్రోజులుగా జరిపిన తనిఖీలు ముగియడంతో మిగిలిన కంపెనీలూ ఊపిరి పీల్చుకుంటున్నాయి.

## పర్యాటకంగా విశాఖ..

విశాఖపట్నం, ఆగస్టు 18 ప్రభాతవార్త

పర్యాటక రంగంలో విశాఖ జిల్లాను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు డా. డోలాబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం సాయంత్రం కైలాసగిరి పై నూతనంగా చేపట్టబోతున్న త్రిశూలం ప్రాజెక్ట్ కు హెూం శాఖ మంత్రి అనిత తో కలసి జిల్లా ఇన్ఛార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్కె బీచ్ రోడ్డులో సబ్మెరిన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన యుహెచ్3 హెచ్ హెలికాప్టర్ మ్యూజియంను హెూం శాఖ మంత్రి అనిత తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విశాఖ ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు ఆకర్షణీయమైన ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని, అందులో భాగంగా పర్యాటక ప్రాంతం కైలాసగిరిని మరింత అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ఈస్ట్రన్ నావెల్ కమాండ్ విశాఖ జిల్లాలో ఉండడం మన అదృష్టమని, అందువల్ల పర్యాటక అభివృద్ధికి ఇక్కడ హెలికాప్టర్ మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ హెలికాప్టర్ 2007 నుండి 2024 వరకు దేశానికి సేవ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రజల సందర్శనార్థం మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పర్యాటక రంగానికి విశాఖ జిల్లాలో ఎనలేని అవకాశాలు ఉన్నాయని, ఐటీ రంగం తో పాటు టూరిజం రంగానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, విఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ హరేందర ప్రసాద్, విఎంఆర్డిఏ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్, ఈస్ట్రన్ నావెల్ కమాండ్ అధికారులు, విఎంఆర్డిఏ కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

### యువతి, యువకుడు దుర్మరణం -ఆగి ఉన్న బస్సును తప్పించిపోయి లారీని ఢీకొట్టిన వైనం





### -అతివేగమే ప్రమాదానికి కారణం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అతివేగానికి మరో రెండు ప్రాణాలు బలయ్యాయి.. బైక్ మీద అతివేగంగా ప్రయాణిస్తున్న ఇద్దరూ ఆగి ఉన్న బస్సును తప్పించబోయే క్రమంలో లారీని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు..విశాఖ నగరంలోని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి మధురవాడ వద్ద సోమవారం సాయంత్రం ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళ్తే చేపల ఉప్పాడ, కొత్తూరు గ్రామానికి చెందిన వాసుపల్లి సతీష్ (19) పరదేశుపాలెంలో నివసిస్తున్నాడు. ఈ మేరకు తన స్నేహితురాలు పలాస కు చెందిన యువతి ఉష(18)ను రైల్వే స్టేషన్లో దించేందుకు సోమవారం సాయంత్రం బైకు మీద ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో మధురవాడ ,చంద్రపాలెం హై స్కూల్ ఎదురుగా బస్టాప్ వద్ద నున్న ఆర్టిసి బస్సును తప్పించే క్రమంలో పక్కన వెళుతున్న లారీనీ ఢీ కొట్టి రోడ్డు పై పడటంతో ప్రమాదానికి గురయ్యారు. ఈ దుర్ఘటనలో యువతీ యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.. సమాచారం అందుకున్న పీఎం పాలెం ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు.. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారాన్ని తెలియజేశారు. బైక్ మీద ప్రయాణిస్తున్న ఇద్దరూ హెల్మెట్ ధరించకపోవడం వలన వారి తలలకు తీవ్రంగా గాయాలు కావడంతో మృతి చెందినట్టు ట్రాఫిక్ పోలీసులు తెలియజేశారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు విషాదంతో కూడిన ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## బాబోయ్.. తుపాకీ సంస్కృతి..!

7వ తరువాయి ..

తయారీ తుపాకీతో రాజేష్ కడుపుపై కాల్పులు జరిపాడు. అనంతరం దూడ నూక రాజు, జంపా రాజేష్ అలియాస్ దిలీప్ అక్కడి నుండి పరారయ్యారు.దీని ఫలితంగా, చేపల రాజేష్ కడుపు భాగంలో బుల్లెట్ గాయం అయ్యింది. చికిత్స కోసం విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు., ప్రస్తుతం ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉన్నటువంటి వైద్యులు తెలిపారు..సమాచారం అందుకున్న వెంటనే %×% టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టి, కొన్ని గంటల్లోనే నిందితులు దూడ నూక రాజు , జంపా రాజేష్ అలియాస్ దిలీప్లను అదుపులోకి తీసుకొన్నారు. నేరానికి ఉపయోగించిన దేశీయ తయారీ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఆ తుపాకీ ఎక్కడి నుండి వచ్చినదో గుర్తించడానికి విచారణ చేస్తున్నారు. ప్రాథమిక దర్యాప్తులో, ఈ నేరానికి కారణం విశాఖపట్నం పోర్టులో బొగ్గు దొంగతనం, విక్రయాలపై ఉన్న పాత విభేదాలు అని తేలింది. అలాగే, 2024 డిసెంబర్ నుండి డిజర్టులో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ ఎస్.నాయుడు పాత్రను నిర్ధారించుటకు దర్యాప్తు కొనసాగుతోంది.

## కాలుష్యం నివారణకు చర్యలు చేపట్టాలని వినతి

గాజువాక,ఆగష్టు 18,ప్రభాతవార్త



గత కొన్నేళ్లుగా జీవీఎంసీ 68వ వార్డ్ పరిధిలోని మింది, అక్కిరెడ్డి, ములగాడ ప్రాంతాలు కాలుష్యం కొరల్లో చిక్కుకున్నా యని దీనివలన ప్రజలు అనారోగ్యం పాలై తీవ్ర ఇబ్బం దులు ఎదు ర్కొంటు న్నారని వాటినివార ణకు తగిన చర్యలు చేపట్టాలని నగర మేయర్ పీలా శ్రీని వాసరావుకు కమిషనర్ కేతన్గార్గ్‌కు ప్రజాసమస్యల పరిస్కార వేదికలో భాగంగా సోమవారం వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ వినతిపత్రం, నివేదిక ను అందజేశారు. హెచ్‌పిసిఎల్, కోరోమండల్ విశాఖ డైరీ జింక్ తదితర పరిశ్రమలు విడుదల చేస్తున్న కాలుష్యం వలన ప్రజలు రోగాల బారిన పడి మరణిస్తున్నారని అన్నారు. విశాఖ పోర్ట్ పరిశ్రమలకు నివాస స్థలాలలో గోడౌన్స్‌కి ఇవ్వడం వలన ఈ ఇబ్బంది మరింత తీవ్రతరం అయ్యిందని తక్షణమే నివారణకు చర్యలు చేపట్టి ప్రజలు ఆరోగ్య కరంగా జీవించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు లతీష్ తెలిపారు.

## దొంగతనం కేసును 24 గంటల్లోనే ఛేదించారు

### స్టీల్ ప్లాంట్ డీజీఎం ఇంట్లో దొంగతనానికి పాల్పడిన నేరస్తుడు అరెస్టు .. - 24 తులాల బంగారు నగలు స్వాధీనం

(విశాఖ క్రైమ్/గాజువాక - ప్రభాతవార్త)



స్టీల్ ప్లాంట్ డీజీఎం ఇంట్లో జరిగిన భారీ దొంగ తనంను పోలీసులు 24 గంటల్లో చేదించారు.. ఈ కేసులో ఓ నేరస్థుని అరెస్ట్ చేసి 24 తులాల బంగారాన్ని స్వాధీనం చేసు కున్నారు.. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..ఈ నెల 16న మధ్యాహ్నం సుమారు 12:15 గంటలకు ఒక ఫంక్షన్‌కు వెళ్లి, మధ్యాహ్నం 1:50 గంటలకు తిరిగి వచ్చేసరికి ఇంటి ప్రధాన ద్వారం గ్రౌండ్ ఫ్లోర్ డోర్ తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గుర్తించారు. లోపల బీరువా లాకర్ కూడా పగలగొట్టి ఉండటంతో అందులో ఉన్న సుమారు 24 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదని ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ప్రత్యేక పోలీసు బృందం సాంకేతిక ఆధారాలను విశ్లేషించి, కేవలం 24 గంటల్లోనే నిందితుడు మాటూరి శ్రీనును సోమవారం ఉదయం 10 గంటలకు అరెస్టు చేసి అతని నుండి 24 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు..రిమాండ్‌కు పంపించారు.నేరస్తుడు గతంలో కూడా 2021 సంవత్సరంలో అచ్యుతపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇల్లు దొంగతనం కేసులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ప్రస్తుతం ముద్దాయి అత్త ఊరైన భూర్జ గ్రామం శ్రీకాకుళంలో నివాసం ఉంటూ కొబ్బరికాయలు దించేపని చేస్తున్నాడు. చెడు అలవాట్లుకు బానిస అయ్యి వచ్చిన డబ్బులు చాలక ఇటువంటి దొంగతనాలకు పాల్పడుతున్నట్టు పోలీసులు విచారణలో తేల్చారు..

బ్యాంక్ ఆఫ్ బరోడా
మహారాణిపేట బ్రాంచ్, విశాఖపట్నం-530002

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ సాయి ప్యాకేజింగ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి ఝాన్సీ తుంపల, భర్త : తుంపల నానాజీ, ఇ.నెం.1-46, సబ్బవరం, అయ్యన్నపాలెం, విశాఖపట్నం - 531035.
హామీదారు: తుంపల నానాజీ, ఇ.నెం.1-46, సబ్బవరం, అయ్యన్నపాలెం, విశాఖపట్నం - 531035.
విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్, విశాఖపట్నం, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - వర్కింగ్ క్యాపిటల్ అకౌంట్ నెం.75550500000004, టెర్మ్‌లోన్ అకౌంట్ నెం.75550600001066 & టెర్మ్‌లోన్ అకౌంట్ నెం.75550600002259 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.27-05-2025న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. నోటీసు మీరు అందుకోలేనందున, ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.30-04-2025 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం తేది.24.05.2025 నాటికి రూ.54,86,818.67 పై (అక్షరాల యాభై నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయల అరవై ఏడు పైసలు మాత్రమే) + తేది.25-05-2025 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.
స్థిరాస్తి వివరములు:
ఆస్తి-1: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ మరియు సబ్బవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, సబ్బవరం మండలం, సర్వే నెం.210బి, ఎల్లుప్పి గ్రామం & పంచాయితీ, ఖాతా నెం.298 వద్ద ఎ.1.00 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.0.25 సెంట్లు లేదా 0.101 హెక్టార్లు స్థల విస్తీర్ణం గల భూమి మరియు అందు గల భవనములు శ్రీమతి తుంపల ఝాన్సీ గారి పేరున కలవు. మొత్తం స్థలం ఏరియా 1210 చ॥గ॥లు., హద్దులు: తూర్పు : ఇరిగేషన్ కాలువ, పడమర : బుదిరెడ్ల చిన అప్పల నాయుడు గారి మెట్ట భూమి, దక్షిణం : ఇరిగేషన్ కాలువ, ఉత్తరం : రోడ్డు.
గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.1367/2018, తేది.18.04.2018 ప్రకారం శ్రీమతి ఝాన్సీ తుంపల, భర్త : తుంపల నానాజీ గారి పేరున కలదు.
ఆస్తి-2: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ మరియు సబ్బవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, సబ్బవరం మండలం, సర్వే నెం.210, ఎల్లుప్పి గ్రామం & పంచాయితీ, ఖాతా నెం.298 వద్ద ఎ.1.00 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.0.75 సెంట్లు స్థల విస్తీర్ణం గల భూమి మరియు అందు గల భవనములు శ్రీ తుంపల నానాజీ గారి పేరున కలవు. హద్దులు: తూర్పు : స్థిరవాసి యొక్క మిగిలిన భూమి, దక్షిణం : స్థిరవాసి యొక్క మిగిలిన భూమి, పడమర : బుదిరెడ్ల చిన అప్పల నాయుడు గారి మెట్ట భూమి, ఉత్తరం : రోడ్డు.
గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.4515/2011, తేది.29.12.2011 ప్రకారం శ్రీ తుంపల నానాజీ గారి పేరున కలదు.
తేది : 27-05-2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## నక్కపల్లిలో వర్షం.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



తుఫాను ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి నక్కపల్లిలో వర్షం మొదలైంది. ఆది, సోమవారం నుంచి కురుస్తున్న వర్షానికి జన జీవనం స్తంభించిపోయింది. ప్రధానంగా ఈరోజు ముహూర్తాల కారణంగా శుభకార్యాలు చేసుకున్న వారు నానా అవస్థలు పడ్డారు. సముద్ర తీర ప్రాంతంలో మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్ళవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎక్కడ ఎటువంటి సంఘటనలు ఎదురుకాకుండా ఉండేటట్లు ఎప్పటికప్పుడు ఎంపీడీవో దెందుకూరు సీతారామ రాజు, తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ జివి ఎస్ నారాయణరావు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావులు ఎప్పటికప్పుడు గ్రామస్థాయిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ కార్యదర్శి సచివాల సిబ్బందితో చర్చిస్తున్నారు.. వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఖరీఫ్ రైతుల మాత్రం సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క వర్షం మొదలవుతుండగా మరోపక్క ఖరీఫ్ రైతులు సిద్ధమయ్యారు.

## గెడ్డం బుజ్జిని పరామర్శించిన రాష్ట్ర హెూం మంత్రి అనిత

(నక్కపల్లి, ప్రభాతవార్త)



జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గెడ్డం బుజ్జి నీ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం సాయంత్రం పరామర్శించారు. బుజ్జి ఇటీవల గుండెకు సంబంధించి హైదరాబాదులోని చికిత్స చేయించుకుని క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చిన విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న అనిత ఇంటికి వెళ్లి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఆమెతోపాటు నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ నాయకులు వినోద్ రాజు, అమలకంటి అబద్ధం, చించెలుపు పద్దు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, ఏళ్ల వరహాలు, గింజల లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

## నెల్లిపూడిని అభివృద్ధి చేస్తా: రాష్ట్ర హెూం మంత్రి “అనిత”

### టిడిపిలో చేరిన సురేష్ వర్మ!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి మండలం నెల్లిపూడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం పాయక రావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు సారధ్యంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆ గ్రామంలో పర్యటించారు. పర్యటించిన ఆమెకు గ్రామస్తులు చేనేత కార్మికులు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అయిన కొలుకులూరి సురేష్ వర్మ ను వెంకటేష్ పరిచయం చేయగా టిడిపి కండువా చేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు 50 మంది టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా చేనేత కాలనీలో పర్యటించిన కొల్లి శ్రీను నివాసం వద్ద మగ్గాన్ని పరిశీలించి వారి ఇంటి వద్ద ఉన్న రాట్నంతో నూలు వడిపారు. అనంతరం చేనేత కార్మికుల యోగక్షేమాలు తెలుసుకొని రెండు ఉప్పాడ పట్టు చీరలు వారి వద్ద నుండి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ కొలుకులూరి సురేష్ వర్మ పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని, నెల్లిపూడి గ్రామం అంతా టీడీపీ గ్రామంగా సురేష్ వర్మ ద్వారా మార్పు చెందినందుకు ఆనందంగా ఉందన్నారు. నెల్లిపూడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, చెబుతూ కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటాదని అన్నారు. చేనేత కార్మికులకు ఉచితంగా 100 యూనిట్ల నుండి 200 యూనిట్ వరకు విద్యుత్ సౌకర్యాన్ని పెంచడం జరిగిందని, 50 సంవత్సరాల నుండి చేనేత కార్మికులకు 4000 పింఛన్ అందజేస్తున్నామని, ఇంటింటికి కులాయిలు త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో వైయస్సార్ పాలనలో గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసారని యువత భవిష్యత్తు పూర్తిగా నాశనం అయిపోయిందని దయుంచి పిల్లల్ని బాగా చదివించండి చెడు మార్గాల వైపు పోకుండా నిరంతరం పర్యవేక్షించండి సూచించారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, కురుందాసు నూకరాజు, మండల పార్టీ అధ్యక్షులు చించెలుపు పద్దు, కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం, రమ కుమారి, మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మెళ్ల శివరామకృష్ణ రాజు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అయినంపూడి అప్పలరాజు, పళ్ళ రాంబాబు, మాజీ సర్పంచ్ ఇందుకూరి నాగమణి రాజు, తిరుమల రాజు రమాదేవి, కట్టమూరు మోహన్ రావు, కే. సత్యనారాయణ, గూడుపు సింహాద్రి, వైబోయిన వెంకటరమణ, నక్కపల్లి, నెల్లిపూడి గ్రామాలకు చెందిన చేనేత కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

## చెలించిపోయిన హెూం మంత్రి అనిత హృదయం.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఒక తల్లి మనస్సు మరో తల్లికి తెలుస్తుందన దానికి నిదర్శనం నక్కపల్లి 50 పడగల ఆసుపత్రి లో నేరుగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత స్ట్రక్చర్ పైన ఉన్న పశు కందును చూసి ఒక్కసారిగా ఆమె హృదయం చలించి పోయింది. ఎందుకిలా ఉంచారని డాక్టర్ శిరీషను అడగ్గా పుట్టిన వెంటనే పచ్చకామెర్లు ఉండటం వలన ఫోటో తెరపి బాక్సులో పెట్టడం జరిగిందని తెలిపారు. త్వరగా కోలుకోవాలని మెరుగైన వైద్య అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉంచేందుకు మూడు ఫోటో తెరిపి బాక్సులను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆమెతోపాటు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు, పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టిబుజ్జి, డైరెక్టర్ కోసూరి శ్రీనివాసరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలునాటి నానాజీ, కిసాన్ మార్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షుడు అడ్దూరి లోవరాజు ,మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, ఫార్మసిస్ట్ ఇమామ్ ఉన్నారు.

## హెూంమంత్రి అనితకు స్వాగతం పలికిన వైద్యులు

(నక్కపల్లి, ప్రభాతవార్త )



నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో రోగులకు అవసరమైన వసతులు ఏర్పాట్లు ప్రారంభోత్సవాలు చేయడానికి వచ్చిన రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిర్వాహకులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో సూపర్నెంట్ డాక్టర్ శిరీష సారధ్యంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఆసుపత్రి వైద్యులు సిబ్బంది హెూమ్ మంత్రి అనితను ఘనంగా సత్కరించి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఆమెతోపాటు డాక్టర్ రవి కిరణ్, అనూష, ఇస్సాక్, జమీమారాణి, ఫార్మసిస్ట్ఇమామ్, హెడ్ నర్స్ వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

## చెరువులో దిగి రెండు ఆవులు మృతి

చోడవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త



కురుస్తున్న భారీ వర్షాలు చెరువులో దిగి రెండు పశువులు సోమవారం మృతి చెందాయి. వీటి విలువ రెండు లక్షల ఉంటాదని రైతు వాపోయాడు. చోడవరం చందక వీధి చెందిన పాతరపల్లి అక్కమ్మ అనే రైతు రెండు ఆవులు మధ్యాహ్నం చెరువులో మునిగి చనిపోయాయనీ చెప్పారు. వీటి విలువ 2 లక్షలు వరకు ఉంటుందనీ, వీటి పైన తమ జీవనాధారం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన .. రక్షణ చర్యలకి ఆదేశం

చోడవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గ పరిధిలోని పలు ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు సోమవారం విస్తృతంగా పర్యటించారు. త్వరితగతిన సామాన్య ప్రజానీకంకు ఈ తుఫాను వలన ఏర్పిడిన ఇబ్బందులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చోడవరం పట్టణంలో ముంపుకి గురైన కోపరేటివ్ కాలనీ, బాలాజీ నగర్, రెల్లి వీధి, చీడికాడ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించి అక్కడ నిలిచి పోయిన నీటిని పరిశీలించి ఈ నీటిని దిగువ ప్రాంతాలకు మళ్లించే విధంగా కాలువలు జెసిబితో త్రవ్విస్తున్నట్లు ఆయన చెప్పారు.మేరకు తగులు చర్యలకు అధికారులను ఆదేశించారు.ఆదివారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు పడిపోయిన వృక్షాలను జేసీబీతో దగ్గర ఉండి తొలగించారు. అలాగే విజయరామరాజుపేట కొట్టుకు పోయిన బ్రిడ్జిని కూడా ఆయన పరిశీలిం చారు. వర్షాలు మరింత ఉధృతమైతే ముంపు ప్రాంత బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గూనురు మల్లు నాయుడు, జీవి సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్న,టి శ్రీనివాసు, సకురు కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఇన్చార్జి ఎండిఓ శాంతారావు, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీనివాస్, కనక మహాలక్ష్మి, బుజ్జి, ముదుసు గోవింద, గూనూరు ప్రభాకర్, విస్సు, పార్ధు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఎరికిరెడ్డి కోటేశ్వరరావు, బొబ్బిలి శ్యాం, చావలి భాస్కరరావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన శ్రీ ప్రకాష్ 49వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

### -గాతా రహే మేరా దిల్ కార్యక్రమంలో అలరించిన విద్యార్థుల పాటల పోటీలు

పాయకరావుపేట ఆగస్టు18 ప్రభాతవార్త



స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల 49వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా విద్యార్థుల్లో ఉన్న ఔత్సాహిక గాయనీ, గాయకులను వెలికితీయాలన్న లక్ష్యంతో గాతా రహే మేరా దిల్ కార్యక్రమం ప్రతీ ఏటా నిర్వ హిస్తున్నామని విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ అన్నారు. గాతా రహే మేరా దిల్ కార్యక్రమంలో విద్యార్థులు పాటలతో అందరిని అలరించారు. ఈ వేడుకలకు తుని, పాయకరావు పేట, అన్నవరం, పెద్దాపురం, కాకినాడ, రాజమహేంద్రవరంలో ఉన్న శ్రీప్రకాష్ విద్యాసంస్థల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్. విజయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు మధురమైన పాటలు, ఆ పాటల భావాలను ఆస్వాదించాలనే ఉద్దేశంతో ఈ పోటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గాతా రహే మేరా దిల్ ముగింపు కార్యక్రమానికి ప్రముఖ సినీ నేపధ్య గాయని కౌసల్య ముఖ్య అతిదిగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా విచ్చేసిన ప్రముఖ కీబోర్డ్ మరియు హార్మోనియం వాయిద్యకారులు దుర్గా ప్రసాద్ రావుతో ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్ గాయకురాలు ఆర్. సునీత మాట్లాడుతూ నేటి పోటి ప్రపంచంలో కొంతమంది తల్లిదండ్రులు కేవలం చదువు లకి మాత్రమే ప్రాధాన్యమిస్తున్నారన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, వారి సర్వతోముఖాభి వృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న శ్రీప్రకాష్ విద్యాసంస్థలకు అభినందనలు తెలిపారు. 49 వసంతాల ఈ విద్యా సంస్థల పయనంలో అనేకమంది మేధావులను, ఉన్నతాధికారులను ఈ సమాజానికి అందించేందుకు కృషి చేసిన విద్యా సంస్థల వ్యవస్థాపకుడు నరసింహారావు అభినందనీయులన్నారు. పట్టుదలతో సాధన చేస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు.విద్యార్థులు పాటల పోటీల్లో తమ మధురమైన గానాలతో అందరిని అలరించారు.విద్యాసంస్థల సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి, వి.వి.ఎస్.ఎస్.భానుమూర్తి, డాక్టర్ వి.వి.ఎస్.బి. బంగార్రాజు, డా.ఎ.రామకృష్ణారెడ్డి, బి.సీతారాణి, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో కంప్యూటర్, లైబ్రరీ రూములను ప్రారంభించిన హెూమ్ మంత్రి “అనిత”

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యంలో రూ.41.60 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ రూమ్, లైబ్రరీ సెంటర్లను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సోమవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో జిసిడిఓ జమీమా, ఎంఈఓ ఎన్.నరేష్, ప్రిన్సిపాల్ సలీమా, వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి లతోపాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు టిడిపి పట్టణ దేశం అధ్యక్షులు అడ్దూరి లోవరాజులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె విద్యార్థులతో కొంతసేపు బోధన పద్ధతులపై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంగా మంచినీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని, ఆరో ప్లాంట్ మరమ్మతులు గురైందని, ప్రతి రోజు బయట నుండి తెప్పించుకుంటున్నామని ఆమె దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఆమె తక్షణమే ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. వారితో కలిసి ఫోటోలు దిగుతూ ఆనందంగా గడిపారు. కార్యక్రమంలోఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోల్నాటి నానాజీ, జిల్లా కమిటీ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు, ఆసుపత్రి డైరెక్టర్ కొలనాటి అనంతలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి టిడిపి మహిళా అధ్యక్షురాలు, సర్పంచ్ మున్నీసా బేగం, పట్టణ అధ్యక్షులు అడ్దూరి లోవరాజు, మాజీ సర్పంచ్ మీసాల బాబులు, జనసేన నాయకులు బద్రి ,నాని, బిజెపి నాయకులు కొలనాటి శివ, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, మత్స్య కార నాయకులు గోసల శ్రీకాంత్, చిన్న తాతారావు, పార్టీ నియోజకవర్గ నాయకులు చించెలుపు పద్దు, అల్లు నరసింహమూర్తి, మోహన్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, రమా కుమారి, మద్దూరి నారాయణరావు, ఏళ్ల వరహాలు, రాష్ట్ర పార్టీ యువ నాయకులు పిఏసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ గింజల శ్రీనివాసరావు, కొప్పిశెట్టి వీరబాబు, తెడ్ల బాల, తదితరులు ఉన్నారు.



## తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి...!

### ప్రజలకు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ హెచ్చరిక

కొయ్యూరు, ఆగస్టు18, ప్రభాతవార్త

అల్పపీడనం ప్రభావంతో మండలంలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ హెచ్చరించారు. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం వచ్చే రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వర్షాల ప్రభావంతో వాగులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున ఎవరు వాటిని దాటి వెళ్ళరాదని, ఈ వర్షాలకు మట్టితో కట్టిన మిద్దె ఇల్లుల దగ్గర ఉండవద్దని, సురక్షితమైన ప్రాంతాల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

## ఆ ఎస్ఐ స్పందనకు ఓ వందనం...!

### రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించిన మంప ఎస్ఐ శంకర్రావు

కొయ్యూరు, ఆగస్టు18, ప్రభాతవార్త



అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని రేవళ్ళు, నిమ్మలపాలెం వెళ్లే రోడ్డుకు అడ్డంగా సోమవారం ఉదయం చింత చెట్టు విరిగిపడింది. దీనితో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనితో మంప ఎస్సై శంకర్రావు వెంటనే స్పందించి, హుటాహుటిన నిమ్మలపాలెం వెళ్లి, జెసిబి యంత్రం సాయంతో చింతచెట్టును తొలగించారు. దీనితో రాకపోకలు యధావిధిగా సాగాయి. బాగా ఎస్సై స్పందించిన తీరుకు పలువురు మనసులోనే ఆయనకు వందనం చెప్పుకున్నారు.

## వార్డ్ మెంబర్ చొరవతో చెట్టు తొలగింపు .. విద్యుత్ పునరుద్ధరణ

చోడవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త



కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా చోడవరం కోపరేటివ్ కాలనీ మెయిన్ రోడ్డుపై ఆరోగ్య ఆసుపత్రి వద్ద సాయంత్రం పెద్దచెట్టు కూలింది. దీంతో పాద చారులకు, వాహనదారు లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది దీంతో స్పందించిన స్థానిక వార్డు మెంబర్ టి.శ్రీనివాస్, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్న వెంటనే స్పందించ బట్టి యుద్ధ ప్రాతిపదికపై చెట్టును తొలగించడంతో పాటు విద్యుత్ సిబ్బందినీ రప్పించి విద్యుత్ పునరుద్ధరించారు. పలువురు అభినందించారు. నేమాల హరి, భమిడిపాటి వారి సత్రం చైర్మన్ విస్సు, పార్ధు, కార్తీక్, కిషోర్, రఘు, రాజా, అప్పాజీ, రమేష్, బుజ్జి, సుబ్బారెడ్డి, దుర్గా రామ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబాడీ పోటీలు ప్రారంభించిన సుందరపు

అనకాపల్లి, ఆగస్ట్ 18, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి స్త్రీ, పురుషుల కబాడీ పోటీలను ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ఇన్చార్జి సుందరపు సతీష్ కుమార్ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకుని మండల తెలుగు దేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాగులాపల్లి గ్రామంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈనెల 18, 19, 20 తేదీలలో ఫ్లడ్ లైట్ల వెలుగులో జరుగు ఈ పోటీలను తిలకించేందుకు ఎలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలను నాగులాపల్లిలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం, జనసేన, బిజేపి పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తీర ప్రాంతాల్లో మండల స్థాయి అధికారుల బృందం.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)




భారీ వర్షాల కారణంగా మండలంలోని సముద్ర తీర ప్రాంతాలైన రాజయ్యపేట, బోయపాడు, చందనాడ గ్రామంలో తుఫాన్ షెల్టర్స్ భవనాలను ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలతో కలసి పరిశీలించారు. ఆ సందర్భంగా గ్రామస్తులకు పలు విషయాలు తెలియజేశారు. ఈ మేరకు ఉప్మాక, ఎన్. నరసాపురం గ్రామాల్లో పాఠశాల భవనాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎక్కడ మంచినీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని గ్రామస్థాయి అధికారులకు సర్పంచులకు ఆదేశించారు. నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు.

## వరద ఉధృతికి గిరిజనుడు గల్లంతు

హుకుంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త



భారీ వర్షాలకు నీటి ఉధృతి ఎక్కువ కావడంతో గిరిజనుడు గల్లంతయ్యాడు ప్రత్యక్ష సాక్షి అంజుబాబు అందించిన వివరాలు ప్రకారం హుకుంపేట మండలం అడ్డుమండ గ్రామానికి చెందిన కంబిడి కుమారస్వామి ఆదివారం తన స్నేహితునితో కలిసి మోదపుట్టు గ్రామానికి నిత్యవసర సరుకులు కొనుక్కోవడానికి తన స్నేహితునితో వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తమ గ్రామానికి వస్తుండగా అడ్డుమండ –మోదపుట్టు వంతెనపై వరద నీటి ఉధృతంగా ప్రవహించడంతో వంతెన దాటే క్రమంలో కుమారస్వామి వంతెన దాటి ప్రయత్నం చేస్తుండగా నీటి ప్రవాహానికి కొట్టుకొనిపొయి గల్లంతయ్యాడు .అయితే ఎక్కువ నీటి ప్రవాహం చూసి భయంతో బొంజు బాబు వెనకి ఆగిపోయాడు. ఈ సంఘటన జరిగిన వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించి సహాయం చేయడానికి ప్రయత్నం చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఆదివారం సాయంత్రం చీకటి ఎక్కువగా ఉండడం మరియు భారీ వర్షాల కారణంగా గాలింపు చర్యలు కొనసాగించలేకపోయారు. మరుసటి రోజు తమ బంధువులతోపాటు గాలింపు చర్యలు చేస్తున్నప్పటికీ సాయంత్రం వరకు ఎటువంటి ఆచూకీ దొరకలేదు.ఈ వంతెన కోసం గ్రామస్తులందరితొ ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని గ్రామ సర్పంచ్ గుమ్మా శ్యామసుందర్ తెలిపారు. పాడేరు లో ప్రతి సంవత్సరం జరిగే మోదకొండమ్మ ఉత్సవాలకు ట్రాఫిక్ నివారణ చర్యల నిమిత్తము ఇదే వంతెన నుంచి వాహనాలను దారి మళ్లించి చెక్ పోస్ట్ మీదుగావెళుతుందని అలాంటి సమయంలో ఇలాంటి వంత నిర్మాణం చేపట్టక పోవడం విచారం కరమాన్నారు.అదేవిధంగా గతంలో కూడా కొంతమంది ప్రవాహంలో కొట్టుకుపోయిన సంఘటనలు ఉన్నాయని చెప్పారు. సకాలంలో వంతెన నిర్మాణం చేపట్టినట్టయితే ప్రాణ నష్టం జరిగి ఉండేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతేన నిర్మాణం చేపట్టాలని కోరారు.

## పర్యాటక ప్రాంతాలు మూసివేత


రంపచోడవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త

వర్షాలు తగ్గేవరకు ఏజెన్సీలోని పర్యటకులకు పర్యాటక ప్రాంతాలకు అనుమతి లేదని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలు నుండి అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలతో, తహసిల్దార్లతో, ప్రత్యేక అధికారులతో భారీ వర్షాలు కారణంగా ప్రత్యేకమైన చర్యలు చేపట్టే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట. సింహాచలం మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా అన్ని మండలాలలో ప్రజలకు అత్యవసర సమయాలలో సహాయ సహకారాలు అందించే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో ఎక్కడికి ఎక్కడ వరదలకు సంబంధించిన డ్యూటీలు వేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి పర్యటక ప్రాంతాలన్ని వర్షాలు తగ్గేవరకు పర్యాటకులకు అనుమతించబోమని ఆయన అన్నారు. ఏజెన్సీలో మారుమూల గ్రామాలలోని ప్రజలు వర్షాలు తగ్గేవరకు ఎట్టి పరిస్థితుల్లో కాలువలు దాటి రావద్దని సూచించారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఎక్కడికక్కడ ప్రజలకు అప్రమత్తం చేయాలని ఆయన అన్నారు. అన్ని మండలాలలో రెవిన్యూ శాఖ ద్వారా ప్రత్యేక విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. అన్ని మండలాలలో వర్షాలు తగ్గేవరకు అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్సలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఎక్కడైనా వరదలకు సంబంధించిన సమస్యలు ఉన్న ఎడల అదేవిధంగా ఎక్కడైనా వరదలలో బాధపడుతున్న వారు రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని టోల్ ఫ్రీ :18004252532,08864243561 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరని ఆయన అన్నారు.

## వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి

### తహశీల్దార్ జి. ఆనందరావు

చింతపల్లి ఆగస్టు 18 ప్రభాతవార్త



అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల అత్యవసర సేవలు కొరకు రెవెన్యూ కార్యాలయంలో కాల్ సెంటర్ ని ఏర్పాటు చేసినట్లు స్థానిక తహసిల్దార్ జి.ఆనంద్ రావు తెలిపారు. సోమవారం రాజు పాకలు పెద్దగడ్డ అప్రోచ్ రోడ్డును ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక రెవె న్యూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నర్సీపట్నం చింతపల్లి ప్రధాన రహదారిలో రాకపోకులకు ఎటువంటి అంతరాయం లేదన్నారు. రాజుపాకల అప్రోచ్ రోడ్డు అందుబాటులోకి వచ్చిందన్నారు. పెద్ద గడ్డ అప్రోచ్ రోడ్డు కోతకు గురి కావడం వల్ల ప్రత్యామ్నాయంగా పాత బ్రిడ్జి నుండి రాకపోకలు సాగించేందుకు జాతీయ రహదారుల అధికారులు అవకాశాలు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేశారన్నారు. మండలంలో ఇంతవరకు ఎక్కడ ఆస్తి నష్టం గాని, ప్రాణ నష్టం గానీ జరగలేదన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ప్రజల అప్రమత్తంగా ఉండాలని అలాగే సురక్షిత ప్రాంతాల్లో నివాసం ఉండాలన్నారు. గ్రామాల్లో వీఆర్ఏ, వీఆర్వోలు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు అత్యవసర సేవలు అవసరమైతే రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన9490588729, 8950690449 నెంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చును అన్నారు.

## వర్షాలకు వలలు బోట్లు గెడ్డల్లో కొట్టుకుపోయిన మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### టీడీపీ డివిజన్ నాయకుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి -వలలు బోట్లు గడ్డలో కొట్టుకుపోయిన ప్రదేశాలు పరిశీలన

ముంచంగిపుట్టు, ఆగస్టు 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పెదపేట గ్రామంలో టీడీపీ డివిజన్ నాయ కుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఇటీవల కురిసిన భారీ వర్షానికి గెడ్డల్లో మత్స్యకారుల బోట్లు వలలు కొట్టుకుపోయిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షానికి గిరిజన మత్స్యకారుల గెడ్డ పక్కన ఉంచిన వలలు బోట్లు గెడ్డ కొట్టుకుపోవడంతో ఆర్థికంగా చాలా నష్టపోయారని మత్స్యకారులు దాని మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే పెదపేటలో నష్ట పోయిన మత్స్యకారులను ఆదుకొని ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు. మండల స్థాయి అధికారులైన ఎంపీడీవో, అధికారులు ఆయా ప్రాంతాలను సందర్శించి పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించి తక్షణమే ఆర్థిక సహాయం అందించి నష్టపోయిన వారికి ఆదుకోవాలని టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇల్లు..

### బాధితురాలు వితంతువు కొర్ర ద్రోనాను ప్రభుత్వం ఆదుకోవాలి.. టీడీపీ డివిజన్ నాయకుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, ఆగస్టు 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పెదపేట గ్రామంలో టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వితంతు మహిళా కొర్ర ద్రోనా ఇల్లు కూలిపోవడంతో ఆ ఇంటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ కొర్ర ద్రోనా ఇటీవల భర్త మరణించడం జరిగిందని భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెకు వర్షం రూపంలో మరో కష్టం వచ్చి పడిందని ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా ఇల్లు కూలిపోయి ఉండటానికి ఇల్లు లేక నిరాశ్రాయురాలిగా మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ సంబంధిత అధికారులు పరిశీలించి తక్షణమే ప్రభుత్వానికి నివేదిక పంపించి ఆర్థిక సహాయం అందించాలని పాండురంగ స్వామి అధికారులను కోరారు. స్థానిక మండల ఎంపీడీఓ తాసిల్దారులు ఇంటిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యంత దయనీయ పరిస్థితిలో ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థినిలు

### 78 మంది విద్యార్థులకు నాలుగు రూములు మాత్రమే.. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవఅధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్

చింతపల్లి ఆగస్టు 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థినిల కేంద్రం అనాధాశ్రమాల కన్నా ఘోరంగా ఉన్నదని గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 78 మంది పిల్లలకు నాలుగు రూములు మాత్రమే ఉన్నాయని రూములు మొత్తం పైన పెచ్చులు ఊడిపోయి వర్షపు నీటితో తడిసిపోతున్న బీసీ వెల్ఫేర్ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. బీసీ హాస్టల్లో ప్రస్తుతం ఎక్కువ సంఖ్యలు గిరిజన విద్యార్థినులే ఉన్నారన్నారు. పర్యవేక్షించాల్సిన హాస్టల్ వార్డెన్ వారానికి ఒక్కరోజు మాత్రమే వచ్చి మిగతా రోజులు అంతా వంట మనుషులతో పర్యవేక్షణ జరుపుతున్నారన్నారు. ఐటిడిఏ క్వార్టర్స్ లో గత కొన్ని సంవత్సరాలుగా బీసీ వెల్ఫేర్ హాస్టల్ నడుస్తుందని గతంలో ఈ ప్రాంతం నుంచే కాక కింది ప్రాంతాల నుంచి వచ్చి ఈ హాస్టల్ లో చదువుకునే వారన్నారు ఇప్పుడు బీసీ పిల్లలు తక్కువ గిరిజన పిల్లలు ఎక్కువగా ఉన్నారన్నారు. ఎప్పుడో కట్టిన క్వార్టర్ బిల్డింగులు కావడం వల్ల పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని వర్షం పడితే రూములన్ని వర్షపు నీటితో నిండిపోతున్న అన్నారు. అలాగే 78 మంది విద్యార్థినీయులకు నాలుగు చిన్న రూములు మాత్రమే ఉన్నాయని అవి కూడా పైన కవర్లు కట్టి ఉన్నాయన్నారు. లోపలి భాగంలో పెచ్చులు ఊడిపోతున్నాయని అయినప్పటికీ అధికారులకు చలనం లేకపోవడంలో హాస్టల్ నిర్వహణ అనాధాశ్రమమా అనే రీతిలో ఉందని మండిపడ్డారు. బిల్డింగ్ మరమ్మత్తులు కోసం రెండు లక్షల రూపాయలు మంజూర అయిందని చెప్తున్నప్పటికీ కనీస మరమ్మతులు చేయడం లేదని మండిపడ్డారు. పర్యవేక్షించాల్సిన వార్డెన్ వారంలో ఒక్కసారి వస్తారని, మిగతా రోజులన్నీ వంటమనిషిలే వార్డెన్ అవతారం ఎత్తుతారని అన్నారు. ప్రభుత్వం మరియు జిల్లాస్థాయి అధికారులు తక్షణమే స్పందించి విద్యార్థినుల యొక్క వసతి గృహం సమస్య పరిష్కరించాలని లేకపోతె విద్యార్థులతో కలిసి సమస్య పరిష్కారం కోసం రోడ్డుమీదికి వస్తారని హెచ్చరించారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి..

### పలు చోట్ల పిడుగులు పడే అవకాశం.. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు.. హెల్ప్ లైన్ నంబర్ల ఫోన్ చేసిన వెంటనే తక్షణ సహాయం : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

పాడేరు,ఆగస్టు18, ప్రభాతవార్త



వర్షాల వేళ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ సూచించారు. ఏపీ విపత్తుల సంస్థ సూచనల మేరకు పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదన్నారు. సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలని, వర్షాల వేళ అందరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గోదావరి, శబరి ఫ్లడ్స్, హెవీ రైన్స్ కారణంగా ఎటువంటి విపత్తు సంభవించినా వెంటనే ఐటిడిఎ చింతూరు, సబ్ కలెక్టర్ ఆఫీస్ చింతూరులో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ల ఫోన్ చేసిన వెంటనే తక్షణ సహాయం అందజేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఐటిడిఎ చింతూరు, హెల్ప్ లైన్ సెల్ నంబర్లు 8121729228 / 9490026397లేండ్ లైన్ నెంబర్ 08864 299936 సబ్ కలెక్టర్ ఆఫీస్ చింతూరు, హెల్ప్ లైన్ సెల్ నంబర్లు 8121729228 / 9490026397 లేండ్ లైన్ నెంబర్ 08864299936.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : పోలీస్ ఇన్‌స్పెక్టర్ దీనబందు


పాడేరు,ఆగస్టు18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తు గెడ్డలు,వాగులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ దీనబందు హెచ్చరించారు. భారీ వర్షాల ప్రభావంతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని ఎవరు వాటిని దాటి వెళ్ళకూడదన్నారు. సురక్షితమైన ప్రాంతాల్లో ఉండేలా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాడేరు మండల ప్రజలకి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరు బయటకి రావద్దని వారి ఇంటి వద్ద నే ఉండాలని అయన ముఖ్య విజ్ఞప్తి చేసారు.

## తొడలో దిగిన పెన్సిల్ని తొలగించిన వైద్యులు.!

నక్కపల్లి ప్రభాతవార్త



తోటి స్నేహితులతో ఆడుతున్న సమయంలో తొడలో దిగిన పెన్సిల్‌ను నక్కపల్లి 50-50 పడగల ఆసుపత్రి వైద్యులు చాకచక్యంగా వైద్యం చేసి తొలగించిన సంఘటన.! మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన పిక్కి కార్తీక్ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు. నాలుగు రోజుల క్రితం బయట ఆడుతున్న సమయంలో పెన్సిల్ తొడలోకి దూసుకు పోయింది. తల్లిదండ్రులు నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి తరలించగా గమనించిన ఆర్తో వైద్యులు రవికిరణ్ శాస్త్ర చికిత్స చేసి ఆ పెన్సిల్ తొలగించారు. డాక్టర్ రవికిరణ చేసిన సాహసాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఆసుపత్రి నిర్వహకులు, టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, సూపర్డెంట్ శిరీష తల్లిదండ్రులు అభినందించారు.

## భారీ వర్షాలకు జనజీవనం స్తంభించి అనేక ఇబ్బందులు పడుతున్న ఆదివాసులు

### గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

పాడేరు,ఆగస్ట్18,ప్రభాతవార్త:



భారీ వర్షాల కారణంగా పెదబయలు, హుకుంపేట మండలాలకు అనుకున్న పరదానిపుట్టు బ్రిడ్జి వరద నీరు పొంగి ప్రవహిస్తుండడంతో ఆదివాసులు జన జీవనం పూర్తిగా స్తంభించి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాధాకృష్ణ మాట్లాడుతూ పెదబయలు. ముంచంగిపుట్ మండలాల సుమారు 15 పంచాయతీలకు కనెక్టివిటీగా ఉన్న పరదానిపుట్టు బ్రిడ్జి వరద నీరు పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఆ ప్రాంత ఆదివాసులు నరకయాతన పడుతున్నారని, మెడికల్ ఎమర్జెన్సీలో కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇక వర్షాలు పడిందంటే ఇంటికి పరిమితం అవ్వాల్సినటువంటి పరిస్థితి దాపరిచిందని, గతంలో భారీ వర్షాల కారణంగా బ్రిడ్జి దాటుతుంటే కొద్దిమంది వాహనాలు కొట్టుకుపోయిన పరిస్థితి ఉంది. చాలామంది మరణించిన పరిస్థితి కూడా ఉన్నప్పటికీ ప్రభుత్వాలు పాలకులు మారిన ఆదివాసుల తలరాతలు మారదన్న చందంగా ఉందని వారన్నారు ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఎత్తైన బ్రిడ్జి కట్టిస్తామని హామీలు తప్ప అమలు కానీ పరిస్థితి ఉందని తక్షణమే పరదానిపుట్టు బ్రిడ్జి ఎత్తుగా పెంచాలని వారు డిమాండ్ చేశారు. వంతాల సూరిబాబు, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షం పడుతున్న కారణంగా అల్లూరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇళ్ల నుండి బయటకు ఎవరూ రాకండి.. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య)

ముంచంగిపుట్టు, ఆగస్టు 18, ప్రభాతవార్త



ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అల్లూరి సీతరామరాజు జిల్లా ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో .సన్యాసమ్మ ప్రజలను కోరారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తుంటాయని ఈ విషయంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఉదృతంగా ప్రవహించే వాగులు ఉండే ప్రాంతాలకు ఎవరూ వెళ్లరాదని ఆమె సూచించారు. ముఖ్యంగా మత్స్యకారులు ఎవరో చేపల వేటకు వెళ్లరాదని ఆమె సూచించారు. జలప్రవాహాలు, కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉండొచ్చన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర కారణాలు తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల సమయంలో పొంగిపొర్లే వాగులు, వంతెనలు దాటకుండా ఉండాలన్నారు. విద్యుత్ తీగలు, పెద్ద చెట్లు దగ్గరగా వెళ్లరాదాని సూచించారు. అదేవిధంగా వాతావరణం మార్పులు కారణంగా నీరు కలుషితమై వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కావున ప్రజలంతా కాచి చల్లార్చిన నీటిని తాగాలని కోరారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు.

## అరకులోయలో భారీ వర్షాలు - పొంగి ప్రవహిస్తున్న వాగులు, గెడ్డలు

### జలపాతాల సందర్శన నిషేధం

అరకులోయ, ఆగస్టు 18, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావం కారణంగా అరకులోయ నియోజకవర్గం పరిధిలో గత కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తుండగా, జలపాతాలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. కుండ పోత వర్షాల వలన పలుచోట్ల వంతెనలు మీదుగా వర్షపు నీరు ఉదృతంగా ప్రవహిస్తునడంతో పలు గిరిజన గ్రామాల రాకపోకలకు కొంతవరకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అరకులోయ నియోజకవర్గ పరిధిలోని ముంచింగ్ పుట్, హుకుంపేట, దుంబ్రిగూడ, అనంతగిరి, పెద్దబయలు అరకులోయ మండలంలోని వాగులు ప్రస్తుతం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కాగా ప్రముఖ సందర్శిత జలపాతాల నీటి ఉదృతి ఎక్కువగా ఉండడంతో వాటి సందర్శనలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. పర్యాటక కేంద్రమైన అరకులోయకు కొద్దిపాటిగా విచ్చేస్తున్న పర్యాటకుల సైతం అతిథి గృహాలకే పరిమితమవుతున్నారు.

## ఎంత చూడముచ్చటగా ఉంది.. ఆ.. విద్యార్థులతో హోమ్ మంత్రి అనిత ఫోటో.!

నక్కపల్లి, ప్రభాతవార్త



నక్కపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రాంగణంలో కంప్యూటర్ లైబ్రరీ రూములను ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు ప్రిన్సిపల్ సలీమా ఆధ్వర్యంలో పెరిడ్ ద్వారా స్వాగతం పలికిన విద్యార్థినులు ఆమెను మధ్యలో పెట్టి సెల్యూట్ కొడుతూ దిగిన ఫోటో చూడ ముచ్చటగా కనిపించింది.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు డ్రగ్స్, రోడ్ సేఫ్టీపై అవగాహన సదస్సు

అగనంపూడి, ప్రభాతవార్త



విజ్ఞాన ఇంజనీరింగ్ విద్యార్థులకు డ్రగ్స్, రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సును దువ్వాడ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా సౌత్ ట్రాఫిక్ సర్కిల్ కే వెంకటరావు పాల్గొని మాట్లాడుతూ. నేటి యువత డ్రగ్స్ బానిసవుతుందని దానివల్ల భవిష్యత్తు నాశనం అవుతుంది అన్నారు. విద్యార్థి దశ నుండి. ఉన్నతమైన విలువలతో పెరిగితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రోడ్ సేఫ్టీపై కూడా విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని 18 ఏళ్ల నిండిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా లైసెన్సులు పొందాలని విద్యార్థులకు సూచించారు. అధిక సంఖ్యలో విజ్ఞాన్ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో నీటమనిగిన 199 ఎకరాల వరనాట్లు



పద్మనాభం, ఆగస్టు 18, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి వల్ల గత నాలుగు రోజుల నుండి కురిసిన బారీ వర్షాలకు పద్మనాభం మండలంలో పలు గ్రామలలో ఇటీవల వేసిన వరినాట్లు 199 ఎకరాలలో నీట మునిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి చలం చెప్పారు. తానతో పాటు సిబ్బంది సోమవారం ముంపు ప్రాంతాలలో పర్యటించారను చెప్పారు. అయితే మండలంలో పాండ్రంగి, మద్ది, విలాఖానపాలెం, కృష్ణాపురం తదితర గ్రామాలలో ముదరుగా వేసిన వరినాట్లు వర్షపునీటికి మునిగాయని ఆయన అన్నారు. అయితే వర్షం తెరిపిచ్చిన వెంటనే నిల్వున్న నీటిని తీసివేస్తే నాట్లుకి ఎటువంటి నష్టం ఉండదని ఆయన చెప్పారు. నీటిముంపు తగ్గిన తరువాత నాట్లుకి చేయాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారన్నారు.

## భారీ వర్షాలతో జిల్లాలో స్తంభించిన జనజీవనం:

### ఉద్రిక్తంగా ప్రవహిస్తున్న గెడ్డలు, వాగులు, వరి పంటకు తీవ్ర నష్టం

పాడేరు, ఆగస్ట్18, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్ప డిన అల్పపీడనం కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత మూడు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో జనజీవనం స్తంభిం చుకు పోయింది. భారీ వర్షా లతో మన్యంలో వరిపంట పొలాల్లో వర్షపు నీరు ప్రవ హించి వరినాట్లు కొన్ని చోట్ల కొట్టుకు పోయాయి. అలాగే వరి పంట పొలాలన్నీ నీటముని గాయి. దీంతో గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలకు ఏజెన్సీలో ఉన్న ప్రధాన గెడ్డలు మత్యగెడ్డ, రాళ్ళగెడ్డ, రాయగెడ్డ గేమ్మెలి, పరదానిపుట్టు,అద్దుమండ తదితర గెడ్డలు ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో మన్యంలో మారుమూల గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభించి పోయాయి. ఏజెన్సీలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. భారీ వర్షాలతో పలు చోట్ల రహదారులపై నుంచి వరద నీరు రావడంతో వాహనాలు రాకపోకలు ప్రమాదంగా మారాయి. కొత్తగా ఏజెన్సీలో నిర్మిస్తున్న హైవే రోడ్డు నిర్మాణ పనులు కారణంగా కొన్ని చోట్ల రహదారులు బురద మయంగా మారాయి. మన్యంలో ఉన్న గెడ్డలు, వాగులు వంకలు పొంగి ప్రవహించడంతో గిరిజనులు వారి స్వగ్రామానికి చేరుకోవడానికి సాహసిస్తు గెడ్డలు దాటుతున్నారు. అయితే ఈ నేపథ్యంలో అద్దుమండ వంతెన దాటుతుండగా నీటి ప్రవాహానికి గిరిజనుడు కొట్టుకుపోగా అయన ఆచూకీ ఇప్పటి వరకు లభ్యం కాలేదు. గల్లంతైన గిరిజనుడు కోసం రెవెన్యూ, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టామన్నారు. భారీ వర్షాలతో మన్యంలో జనజీవనం స్తంభించి పోయింది. ఇవే వర్షాలు కొనసాగితే మన్యంలో వరి పంట పొలాలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## గంజాయి సాగు నిర్మూలనపై అధికారులు దృష్టి పెట్టండి

### ఇంచార్జి పిఓ, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ

పాడేరు, ఆగస్టు18, ప్రభాతవార్త



మారు మూల అటవీ ప్రాంతాలలో గంజాయి సాగు చేయకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మూలనా చర్యలు చేపట్టాలని ఐటిడిఏ ఇంచార్జి పిఓ, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో అటవీశాఖ వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, డిఆర్ డిఏ, ఐసిడిఎస్, ఎస్ఎంఐ అధికారులతో గంజాయి నిర్మాలనా కార్య క్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతం, అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేసిన భూముల్లో గంజాయి సాగు చేయ కుండా ఎటువంటి పర్యవేక్షణ చేస్తున్నారని అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసు కున్నారు. చెకోపోస్టుల వద్ద గంజాయి రవాణాను పకడ్బందీగా తనిఖీ చేయాలని సూచించారు. గ్రామైఖ్య సంఘాల సమావేశాలలో గంజాయి నిర్మూలనపై చర్చ జరగాలని చెప్పారు. గంజాయి సాగును విడిచి పెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలను అందించాలన్నారు. మండల స్థాయి సమావేశాలలో అధికారులు పాల్గొని మండల వ్యవసాయాధికారులు, ఉద్యాన గంజాయి సాగు నివారణ ప్రక్రియపై చర్చించాలన్నారు. ఎరువులు, విత్తనాలు సకాలంలో పంపిణీ చేయాలని వ్యవసాయాధికారులకు సూచించారు. చెక్ డ్యాంల పరిధిలో గంజాయి సాగు చేయకుండా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎన్ బిఎస్ నంద్, డిఆర్‌డిఏ పిడి వి.మురళి, ఐసిడిఎస్ పిడి ఝాన్సీలక్ష్మి, ఎస్ఎంఐ డిఇ నాగేశ్వరరావు, ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కొలువుతీరిన చోద్యం సొసైటీ నూతన పాలకవర్గం..

### స్పీకర్ అయ్యన్నకు కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం

గొలుగొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త



చోద్యం కో-ఆపరేటివ్ సొసైటీ నూతన పాలకవర్గం సోమవారం కొలువు తీరింది. ఉదయం 10 గంటలకు నూతన పాలకర్గం బ్యాంకుకు చేరుకొని పూజలు నిర్వహించి అనంతరం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సొసైటీ అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, డైరెక్టర్‌గా కొరుప్రోలు నూకరాజు, మరొక డైరెక్టర్‌గా జనసేన పార్టీకి చెందిన రేగుబల్ళ సాంబశివను కూటమి ప్రభుత్వం నియమించింది. మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గానికి స్వాగతం పలికి పూల మాలతో సత్కరించి అనంతరం సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన అధ్యక్షుడు సాంబమూర్తి మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సొసైటీ ద్వారా అందించే సహకారాలన్నీ సకాలంలో అందేలా సిబ్బందితో కలిసి పని చేస్తామని అన్నారు. తహశీల్దార్ పి శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గండం దొరబాబు, సర్పంచులు కొల్లు రాంబాబు, కొల్లి సత్యనారాయణ, ఆదపరెడ్డి గోపాలకృష్ణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, పారేపల్లి నాగేశ్వరరావు,నాయకులు సుర్ల బాబ్జి, మాజీ ఎంపీటీసీ రవి వర్మ, పలు పంచాయతీ నుంచి వచ్చిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తుఫాన్ ప్రాంతాల్లో మేయర్ పర్యటన

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మేయర్

ఆరిలోవ, ఆగస్టు 18, ప్రభాతవార్త



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అతలాకుతలమైన లోతట్టు ప్రాంతాలు, కొండవాలు ప్రాంతాలను విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి సోమవారం సందర్శించారు. స్థానిక 12వ వార్డు పెదగదిలి కొండవాల ప్రాంతంలో కుప్పకూలిన గోడను పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కొండవాలు ప్రాంతంలో నివాసముంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలలో నివాసం ఉండాలని సూచించారు. మేయర్‌తో పాటు తెదేపా నాయకులు ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, దువ్వి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా 13వ వార్డు రామకృష్ణాపురంలో తుఫాను కారణంగా పడిపోయిన గోడ ప్రాంతాన్ని వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణతో కలిసి మేయర్ పీలా శ్రీనివాసరావు పరిశీలించారు. గెడ్డలను పరిశుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు.

## కొండ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలి

గాజువాక,ఆగష్టు 18,ప్రభాతవార్త

రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షలు కారణంగా పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 62వ వార్డు అల్లూరిజతారామరాజు కాలనీలో చెట్లు కొమ్మలు కరెంటు వైర్లు మీద పడడంతో స్తంబాలు షాక్ కొడుతున్నాయి. ఈ విషయాన్ని స్థానికులు సోమవారం వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు దృష్టికి తెలియపర్చడంతో వెంటనే సంఘటన చేరుకొని పరిశీలించి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆదేశాలతో ఎల్వక్ట్రికల్ ఎఇ దృష్టికి తీసుకెళ్లారు. వర్షం తగ్గిన వెంటనే చెట్లు కొమ్మలు తొలగిస్తామని ఎ ఇ తెలిపినట్లు మజ్జి మాలినాయుడు తెలిపారు. వర్షాలు కారణంగా కొండ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు.



## నష్టాలపై సమాచారం అందించాలి-తహశీల్దార్..



శృంగవరపుకోట,ఆగస్టు18ప్రభాతవార్త

ఉపరితల ఆవర్తన ప్రభావంతో భారీ వర్షాలు హెచ్చరికల నేపథ్యంలో గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని విఆర్వోలను ఆదేశించామని తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు.మిద్దె ఇళ్ళులు,పశువుల శాలలు,పెంకిటిళ్ళులు కూలినా చెరువులకు గండ్లు పడినా అదేవిధంగా పంటలకు నష్టం వాటిల్లినా వెంటనే సమాచారం సేకరించి వివరాలను అందజేయాలని విఆర్వోలకు ఆదేశించామని ఆయన తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ ఇళ్లపై సౌర ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు..

### ఇంటి శ్లాబ్‌కు అద్దె చెల్లింపు- 200యూనిట్లు వరకు ఉచితం..

శృంగవరపుకోట,ఆగస్టు18,ప్రభాతవార్త



పీఎం సూర్యఘర్ పథకం ద్వారా నిరుపేద కుటుంభాలైన ఎస్సీ ఎస్టీ ఇళ్లపై సౌర పలకల యూనిట్ ప్లాంట్లు ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.ఎస్సీ ఎస్టీ ఇళ్లపై రెండు కిలోవాట్ల రూఫ్ టాప్ సౌర విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.సుమారు 200 చదరపు అడుగుల పైకప్పు ఉన్న ఇళ్లపైనే సౌర ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని అయితే ఈవిషయంలో ఎస్సీ ఎస్టీలు అంగీకరిస్తేనే ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని తెలుస్తోంది.ఇక సౌర ప్లాంట్లు ఏర్పాటుకు ఇంటి యజమాని అంగికరించి వారి ఇంటి మేడ ఇచ్చినట్లయితే ప్రతీ నెల రూ.200 వారికి అద్దె చెల్లిస్తూ 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను పొందేందుకు అవకాశం ఉంది.ప్లాంట్లు ఏర్పాటుకు ఎస్సీ ఎస్టీలు ఒక్క రూపాయి పెట్టుబడులు పెట్టవలసి న అవసరం లేదని మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని తెలుస్తోంది.ఇక ఇంటి యజమాని 12ఏళ్ల పాటు వరకు మేడ అద్దెకు ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంది.మరి ప్లాంట్లు ఏర్పాటుకు రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం ఆదేశాలు మేరకు ప్రస్తుతం ఎస్సీ ఎస్టీల కుటుంభాలను ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి కలిసి యూనిట్ల ఏర్పాటుకు అంగీకారం తీసుకుంటున్నట్లు సమాచారం.ఇందులో భాగంగా జిల్లాలోని ఎస్. కోట మండలంలో సుమారు 2500వేల వరకు ఎస్సీ ఎస్టీ కుటుంబాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇక ప్లాంట్లు ఏర్పాటు కోసం మండల విద్యుత్ శాఖాధికారులు చేస్తున్న ఇంటింటి సర్వేలో ప్రస్తుతం 400పైగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు అంగీకరిస్తూ ఇందుకు సంభందించిన అంగీకార పత్రాలు కూడా అందజేసినట్లు తెలిసింది. మొత్తం మీద పీఎం సూర్యఘర్ పథకం ఎస్సీ, ఎస్టీలకు మేలు చేకూరుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.



## బస్ ఫుల్ - ఆటో నిల్ ...!

సాలూరు ఆగస్ట్ 18 ప్రభాతవార్త

నిన్నటి వరకు అనుభవించు రాజా, అనుభవించు రాజా అనే పాట ఆటోలో వేసుకొని ఎంతో హ్యాపీగా ఉండే ఆటోవాల ఇప్పుడు ఏ నిమిషానికి ఏమి జరుగునో అనే సేడ్ సాంగ్ వేసుకోనే పరిస్థితి కూటమి సర్కార్ కల్పించిందని ఆటోడ్రైవర్లు వాపోతున్నారు. మహిళామణులు ఆటో వైపు కనేసం కన్నెత్తి చూడకుంటున్నారని ఊసూరుమంటున్నారు. ఇన్నాళ్లు మా ఆటోలు మహిళా ప్రయాణికులతో కలకలలాడేవని ఇప్పుడు ఫ్రీ బస్ ప్రయాణం పథకంతో ఆటోలన్నీ వెలవెలబోతున్నాయని అవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఉచిత ప్రయాణం బస్సు మా పొట్టకొట్టిందని ఆటో వాలాలు విలవిలలాడుతున్నారు. కూటమి సర్కార్ మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో జీరో టికెట్ వెసలబాటు కల్పించి ఆటో డ్రైవర్లు కొంపలు ముంచిందని పలు విమర్శలు వెల్లు వెత్తున్నాయి.అంతేకాకుండా దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న ఆటో డ్రైవర్లు ప్రభుత్వమే తమని ఆదుకోవాలని దీనంగా ఎదురుచూస్తున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి.. ప్రత్యేక అధికారి హేమ సుందర్

చీపురుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త



వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీల వారీగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని చీపురుపల్లి మండల ప్రత్యేక అధికారి హేమ సుందర్ అధికారులకు సూచించారు. సోమవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమీక్ష నిర్వహించారు . ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో నీరు నిలబడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా చెరువులు కాలువలు పొంగకుండా ముందస్తు చర్యలు చేపట్టి రైతులకు నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. వర్షాల కారణంగా పంట నష్టాలు ప్రధాన రహదారులకు గండ్లు ఏర్పడకుండా సంబంధిత అధికారులు ముందస్తు పరిశీలన జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేకించి గ్రామాల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీ స్థాయిలో ప్రాథమిక చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. అంటు వ్యాధులు ప్రబలితే గ్రామాల వారీగా నష్టం వాటిలే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా ఆయన పంచాయతీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు పంచాయతీ స్థాయి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్ల సందీప్‌కు శుభాకాంక్షలు తెలిపిన వబ్బిన..

శృంగవరపుకోట,ఆగస్టు18,ప్రభాతవార్త



విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన పంచకర్ల నాగ సందీప్‌కు ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.నాగ సందీప్ ప్రస్తుత విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గా పనిచేస్తున్నారు. గత ఎన్నికల్లో ఆయన జనసేన పార్టీకి ఎనలేని సేవలు అందించడంతో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్,పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ నాగబాబు ఆశీస్సులతో సందీప్‌కు పదవి దక్కిందని సమాచారం.ఈమేరకు సోమవారం విజయవాడలో జరిగిన సందీప్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వబ్బిన పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## వర్షాలకు కూలిన ఇల్లు

గరివిడి ఆగస్టు,18 ప్రభాతవార్త



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలం లోని కొండదాడి గ్రామంలో పులి గౌరమ్మ అనే మహిళ ఇల్లును మట్టమైంది. ఇంటి మట్టి గోడ కూలిన సందర్భంలో ఇంట్లో నివసించే వారికి ఎటువంటి ప్రమాదం జరగ లేదు. నివాసిత గౌరమ్మ తమ బంధువుల ఇంట్లో ఆశ్రయం పొందారు.కాగా గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజు, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు అలాగే మండలం లోగల అన్ని పంచాయితీ ల్లో వర్షాలకు పంట నష్టాలు,ఇతర నష్టాలు చోటుచేసుకోలేదని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## రూ.2.50 కోట్లతో రెండు రహదారులకు శంకుస్థాపన : విప్ జగదీశ్వరి

కురుపాం, ఆగస్టు18,ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో రూ.2.50 కోట్లుతో రెండు రహదారులను శంకుస్థాపన చేశారు. సోమవారం కురుపాం మండలం, ఉదయపురం - కలిగొట్లు కు రూ.1.30 కోట్లు తో 3.5 కిలోమీటర్ల బీటీ రహదారి పునర్నిర్మాణానికి అలాగే గుమ్మ లక్ష్మీపురం నుండి అమిటి వరకు రూ.1.20కోట్లుతో కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వంలో రహదారులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి, ట్రైకర్ రాష్ట్ర డైరెక్టర్ పువ్వల లావణ్య,ఏఎంసీ వైస్ ఛైర్మన్ గౌరీ శంకర్, మండల పార్టీ అధ్యక్షులు కె.వి కొండయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, అరకు పార్లమెంటు ప్రతినిధి దొంకాడ రామకృష్ణ ఎస్టీ మోర్చా బిజెపి జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, నాయకులు రంజిత్ కుమార్ నాయక్, సుబ్బలక్ష్మి, యువరాజ్, దినేష్, తిరుపతి, దివాకర్, అప్పలస్వామి, దొరబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవికుమార్‌పై బురద జల్లడం తగదు : పిఏసిఎస్ డైరెక్టర్ పైడి మురళీమోహన్

ఆమదాలవలస, ఆగస్ట్ 18, ప్రభాతవార్త

విద్యా వ్యవస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్ పై కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్య తప్పుడు ఆరోపణలతో బురద చల్లడం తగదని కొత్తకోట పిఏసిఎస్ డైరెక్టర్ పైడి మురళీమోహన్ అన్నారు.సోమవారం ఆయన తన నివాసం పురుషోత్తపురంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తూ విద్యా విధానం పటిష్టతకు కృషి చేస్తూ నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తూ విద్యను బోలోపేతం చేస్తున్న రవికుమార్ పై నిస్సిగ్గుగా లేని పోని అభాండాలు వేసి ఆయన ప్రతిష్టను దిగజార్చాలనుకోవడం మానుకోవాలని అన్నారు. సౌమ్య గతంలో ఒకసారి సస్పెండ్ అయ్యారని అయినా లోలుగు కేజీబీవీ లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు టీచర్లుఫిర్యాదులతో ఆమెపై జిల్లా అధికారులకు,ఎమ్మెల్యే కు ఫిర్యాదులు కూడా చేశారని అన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ నిత్యం ప్రజా సమస్యలపై విద్యా విధానం లోటు పాటులు పై ప్రశ్నిస్తూ ఉంటారని అది నచ్చని సౌమ్య ఇటువంటి ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ మాటలు విని అడ్డం పెట్టుకుని తన స్వార్థం వదిలి ఎమ్మెల్యే రవికుమార్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అది ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాజకీయాలలో ఆరోపణలు సహజమని వాటిపై స్పందించేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని మాట్లాడాలని ఇష్టారీతిన వ్యవహరిస్తే ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్యే రవికుమార్ వ్యక్తిత్వం ముక్కుసూటితనం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అటువంటి వ్యక్తిపై లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలు హర్షించరని ఈ సందర్భంగా అన్నారు. వైకాపా ఇంచార్జ్ చింతాడ రవికుమార్ రాజకీయాలు చేస్తే ఎమ్మెల్యే తో రాజకీయాలు చేయాలే తప్ప మహిళలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.

## సదాశివుని చెరువు సందర్శించిన ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు

### వర్షాభావ నేపథ్యంలో సందర్శన

మెరకముడిదాం, ఆగస్టు 18, ప్రభాతవార్త



మండలం లో ఉత్తరావల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న సదా శివుని చెరువుని మండల ప్రత్యేక అధికారి మరియు డిపిఓ డి మల్లికార్జున రావు అకాల వర్షాలు నేపథ్యంలో సందర్శించడం జరిగింది. ఈ పరిశీలనలో ఆయనతోపాటు మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు, ఇరిగేషన్ అండ్ టీం పాల్గొనడం జరిగింది. అనంతరం గరుగుబిల్లిలో శానిటేషన్ అండ్ డ్రైనేజ్ ఎంపీడీవో పరిశీలించారు.

## పాచిపెంట్లో ఘనంగా జరుపుకున్న సుభాష్ చంద్రబోస్ వర్ధంతి

పాచిపెంట, ఆగస్టు 18, ప్రభాతవార్త




పాచిపెంట పాత బస్టాండ్ ఆవరణలో సోమవారం సుభాష్ చంద్రబోస్ వర్ధంతి ఘనంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు అబ్దుల్ నజీర్ గోభాష నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం యువతి యువకులతో పాటు ప్రజలంతా కదలి రావాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతో కీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ దేశం గర్వించదగిన గొప్ప నాయకుడని కొనియాడారు. రవి అస్తమించని బ్రిటి సామ్రాజ్యవాదాన్ని గుండెల్లో సింహం స్వప్నమై ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడని కొనియాడారు. నేడు యువతీ యువకులకు గొప్ప ఆదర్శమైనటువంటి సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కీలకపాత్ర వహించాలని నాడువారి ప్రాణత్యాగం నేడు ఈరోజు భారతదేశంలో మనం ఉన్నామంటే ఆ మహనీయులు త్యాగం కానీ నేడు పాలకులు దేశ స్వాతంత్రాన్ని తుంగలో తొక్కి జాతీయ సంపదను కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడుదారులకు ప్రధాని అంబానీలకు విదేశీ పెట్టబడుదారులకు అప్పజెప్తూ ఈ దేశాన్ని అధోగతి పాలు చేసే విధంగా పరిపాలన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉప్పల వెంకట్రావు, డివైఎఫ్ఐ నాయకులు పి మహేష్ ఆర్ సతీష్. ప్రజాసంఘాల నాయకులు జలుమూరి గిరి పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి గరివిడి బిఎం రమణ రాజు కన్నుమూత



గరివిడి ఆగస్టు,18 ప్రభాతవార్త

గరివిడి డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ ఎస్ వి రమణ రాజు ఆకస్మికంగా మృతి చెందారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ సోమవారం ఆయన కన్నుమూశారు. ఉత్తమ అధికారిగా నిబద్ధతతో పనిచేసే రమణ రాజు మృతి పట్ల బ్యాంక్ సిబ్బంది, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై, తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.




## భారమవుతున్న ఆర్టీసీ ప్రయాణం

మక్కువ ఆగస్టు 18 ప్రభాతవార్త

సాలూరు నుండి దుగ్గేరు ప్రాంతానికి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తే అధిక భారాన్ని మోయక తప్పదు. సాధారణం గా సాలూరు నుండి దుగ్గేరు వెళ్ళే బస్సు బాగువలస మీదుగా మక్కువ చేరుకుని మార్కొండపుట్టి మీదుగా దుగ్గేరు చేరుకుంటుంది. అయితే సాలూరు నుండి మక్కువ వెళ్ళే రహదారి పూర్తిగా దెబ్బతినడం తో ఆర్టీసీ అధికారులు దుగ్గేరు బస్సును మామిడిపల్లి, శంబర మీదుగా మక్కువ దుగ్గేరు నడుపుతున్నారు. అయితే మక్కువ నుండి ఆర్టీసీ సర్వీసు నడిపిన దానికంటే మామిడిపల్లి మీదగా బస్సు ను తిప్పడం వలన రెండు స్టేజీలు పెరిగాయని కారణం చూపించి ప్రయాణికుల టికెట్టు రేటు ఎక్కువగా వసూలు చేస్తున్నారు. సాలూరు నుండి మార్కొండ పుట్టి కి సాధారణం గా ప్రయాణ చార్జి 30 రూపాయలు ఉండగా కొత్త రూటు వలన 45 రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. రెండిటికి 15 రూపాయల వ్యత్యాసం. ప్రభుత్వం నిర్లక్ష్యం వలన దెబ్బతిన్న రోడ్డు వలన దారి మళ్లించిన సర్వీసులలో టికెట్టు ఎక్కువగా వసూలు చేయడం పట్ల ప్రయాణికులు కు ప్రయాణం భారంగా అవుతుందని ఈ రూట్‌లో తిరిగే ప్రయాణికులు తమ ఆవేదనను వెల్లబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసీ అధికారులు ప్రయాణ టికెట్లు రేటును తగ్గించి సాధారణ రేటుకే తమ ప్రయాణాలు సాగించేటట్లు చేయాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.


## వైరల్ జ్వరాలు లేవు.. భయాందోళనవద్దు : తహసీల్దార్

గుర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త



మండల కేంద్రమైన గుర్ల లో ఎటువంటి వైరల్ జ్వరాలు లేవని, గ్రామ ప్రజలుకు తహసీల్దార్ పితాపురపు ఆదిలక్ష్మి సోమవారం ధైర్యం చెప్పారు. ఈ మేరకు ఆమె వచ్చిన పుకార్ల మేరకు గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడి విష జ్వరాలపై ఆరా తీశారు.గుర్లలో 50 మందికి చికెన్గున్య జ్వరాలు ఉన్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదన్నారు. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య లాంటి ఎటువంటి వైరల్ జ్వరాలతో బాధపడుతున్న వారు గుర్లలో లేరని వైద్య సిబ్బంది ద్వారా వచ్చిన రిపోర్ట్ మేరకు ఆమె ప్రకటన విడుదల చేశారు.వచ్చేది వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాచి చల్లార్చిన నీళ్లు,వేడి వేడి ఆహార పదార్ధాలు తినాలన్నారు.వ్యక్తి గత పరిశుభ్రత పాటించి వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే జిల్లా యంత్రాంగం కూడా గ్రామంలో పర్యటించారు.జిల్లా పంచాయతీ అధికారి మల్లిఖార్జున, జిల్లా వైద్యాధికారి జీవనరాణి, జిల్లా మలేరియా అధికారి మణి, ఎంపీడీఓ రవికుమార్, ఈఓపీఆర్ డి.అన్నపూర్ణదేవి, డా.సత్యన్నారాయణలు గ్రామంలో పర్యవేక్షించారు.గ్రామ పురవీధుల్లో పర్యటించి పారిశుధ్యం పరిస్థితులను పరిశీలించారు. అలాగే గ్రామంలోని కొన్ని ఇళ్లకు వెళ్లి పరిశీలించి జ్వర పీడుతులెవరైనా ఉన్నారా అని ఆరా తీశారు.ముందుగా గ్రామంలో పీ హెచ్ సీ వైద్యాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. విషజ్వరాలు రాకుండా ముందస్తు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హోమియో వైద్యాధికారి డాక్టర్ వెంకటమధు, నేచురోపతి వైద్యాధికారిణి డాక్టర్ రజితారోయ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్మిట్ రూమ్ లైసెన్స్ ఫీజు చెల్లించండి : ఎక్సైజ్ సీఏ శ్రీనివాసరావు




కురుపాం,ఆగస్టు18, ప్రభాతవార్త

కురుపాం ఎక్సైజ్, ప్రోహిబిషన్ స్టేషన్ సర్కిల్ పరిధిలో ఏ4 మద్యం దుకాణాలు నిర్వహించే లైసెన్స దారులందరూ పర్మిట్ రూమ్ లైసెన్స్ ఫీజును చెల్లించాలని కురుపాం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మద్యం షాపులు కలిగి ఉన్నవారు ఆయా లైసెన్స్ ఫీజు స్లాబ్ ల ప్రకారం చెల్లించి ఏ 4- లైసెన్సను పొంది గవర్నమెంట్ ఆర్డర్ పొంది మద్యం సేవించే వినియోగదారులకు పర్మిట్ రూమ్‌లను తక్షణం అందుబాటులోనికి తీసుకొనిరావాలనిన్నారు. అదే విధంగా అన్ని మద్యం షాపులలో అన్ని రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంచి ఏంఆర్‌పి ధరలకు మద్యం విక్రయించాలని ఆదేశించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన షాపులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇంకా నీటి ముంపులోనే వరినాట్లు

### పరిశీలన చేయని మండల వ్యవసాయ శాఖ అధికారులు -దేసూరి గెడ్డ సమస్యను జిల్లా కలెక్టర్కు తెలియజేయునున్న రైతులు -రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేష్ వెల్లడి -ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోవాలి

గరుగుబిల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:



తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు దేసూరి గెడ్డ వరద ఉధృతికి నీటి ముంపులో ఉన్న వరి నాట్లును పరిశీలించి తగు సూచనలు, సలహాలను అందజేయాల్సిన వ్యవసాయ అధికారులు పరిశీలన చేయకపోవడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేసూరిగెడ్డ వరద ఉధృతికి ఎంత మేర పంట పొలాలు నీటి ముంపులో ఉన్నాయో అనే విషయమును మండల వ్యవసాయ శాఖ అధికారు లు ప్రాథమిక అంచనాను తయారు చేసి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు పంపించాల్సి ఉంది. అయితే వరుస సెలవులు కావడంతో నీటి ముంపులో ఉన్న వరి నాట్లును పరిశీలించి ఉన్నతా ధికారులకు నివేదిక అంద జేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు తమకు ఏమీ పట్టనట్లు ఉన్నారని రైతులు తెలిపారు. ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి పండిస్తున్న పంటలకు వరదలు వచ్చే సమయం లో పంటలు పై తీసుకోవలసిన జాగ్ర త్తల గురించి తెలియ జేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు కనీసం పరిశీలన చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని - రైతులు అంటున్నారు. రావుపల్లి గ్రామంలోని దేసూరి గెడ్డ వరద ఉధృతికి ఇటీవల ఉభాలు చేపట్టిన వరి నాట్లు నీటి ముంపునకు గురవ్వడంతో రైతులు తీవ్ర నష్టముకు గురైన విషయమును సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు (మహేష్) తెలిపారు. అధికారులకు తెలియ జేసినప్పటికీ పట్టించు కోకపోవడంతో నీటి ఉధృ తి సమయంలో ఇబ్బందులు ఎదుర వుతున్నాయని గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలిపారు. గెడ్డకు ఇరు వైపులా తుప్పలు, డొంకలు ఎక్కు వగా ఉన్న కారణంగా నీరు ప్రవహిం చేందుకు ఇబ్బందులు ఎదురవు తుండడంతో పంట పొలాల్లో నీరు నిల్వ ఉంటుందని సర్పంచ్ మహేష్ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని దేసూరి గెడ్డ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.



## 20న సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

శృంగవరపుకోట,ఆగస్టు18,ప్రభాతవార్త

మండలంలోని కిల్తపాలెం పంచాయతీ కృష్ణమహంతిపురం సొసైటీ చైర్మన్‌గా మేడపురెడ్డి శ్రీను ప్రమాణస్వీకారం చేయనున్నారు.ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి,ఉమ్మడి విజయనగరం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో మేడపురెడ్డి చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేయనున్నారని అలాగే సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులుగా ఐ.శ్రీనువాసరాజు,పి.రమణబాబులు కూడా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సమాచారం.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## మోటార్ బైక్‌పై వెళ్తూ అదుపుతప్పి కరెంటు పోల్‌ను ఢీ కొని యువకుడు మృతి

రామభద్రపురం, ఆగస్టు 18, ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలో గల శిష్టి సీతారామపురం గ్రామ నివాసి మోటార్ బైక్ తో రామభద్రపురం నుండి ఇంటికి వెళ్తున్న సమయం1 గంట బండి అదుపు తప్పి వ్యకి కరెంటు పోల్ ఢీ కొని అక్కడక్కడే మృతి చెంది నట్లు ఎస్ ఐ వి ప్రసాద్ రావు తెలియచేసారు పోలీస్ వారు అందించిన వివరాలు ప్రకారం మృతుని పేరు వెన్నెల అప్పారావు(31) సన్ అఫ్ సింహాచలం లేట్ శిష్టి సీతారాంపురం ఎస్ సి (మాల)గ్రామ కాపారాస్తుడు ఇతడికి కొట్టగ వివాహం ఐయ్యింది భార్య పేరు ప్రశాంతి కుమారి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చనిపోయిన అప్పారావు ని పోస్టుమోర్టెమ్ నిమిత్తం బాడంగి తరలించి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వి ప్రసాద్ రావు చెప్పిరి

## మండల ఉపాధి హామీ ఇంచార్జ్ ఏపివోగా తేజేశ్వరరావు

### ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి -ప్రస్తుత ఏపీవో గౌరీనాథ్‌కు పాలకొండ బదిలీ -ఏపీవోను రిలీవ్ చేసిన ఎంపీడీవో పైడితల్లి



గరుగుబిల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల ఇంచార్జ్ ఏపీవోగా డి తేజేశ్వర రావును నియమిస్తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత వరకు పనిచేసిన మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్ కు పాలకొండ మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవోగా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న మండల ఉపాధి హామీ పథకం ఏపీవో గౌరీనాథ్ కు పాలకొండ మండలం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో గా ఉన్న తాధికారులు బదిలీ చేయడంతో మండల ఉపాధి హామీ పథకంలో ఈసిగా పనిచేస్తున్న డి తేజేశ్వర రావును ఇంచార్జ్ ఏపీవోగా నియమించామని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. అయితే మండలానికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు నియమించిన ఉపాధి హామీ పథకం ఏపీఓ బాధ్యతలు స్వీకరించేంతవరకు ఈసి తేజేశ్వర రావు ఏపీఓగా బాధ్యతలు నిర్వహించనున్నారని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి-నిర్వాసితులు నిరసనలు

శృంగవరపుకోట,ఆగస్టు18,ప్రభాతవార్త



అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం ఎదుట జిందాల్ భూనిర్వాసితులు సోమవారం నిరసనలు వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు చల్లా జగన్ నిర్వాసితులకు మద్దతుగా మాట్లాడుతూ జిందాల్ సంస్థ గతంలో నిర్వాసితులకు అన్ని హామీలు ఇచ్చి ఘరానా మోసం చేసిందని ఆరోపించారు.జిందాల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని మండలంలోని బొడ్డవర ప్రాంతంలో 2007-08 జరిగిన భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులందరికీ భూమికి సమాన విలువ గల ఉచిత షేర్లు ఇస్తామని కంపెనీ వాటాల్లో భాగస్వామ్యం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.మార్కెట్ విలువ పది రూపాయలు ఉన్న షేర్ వ్యాల్యు మూడు సంవత్సరాలలో వంద రూపాయలు అవుతుందని అప్పుడు లెటర్‌లు ఇచ్చారని భవిష్యత్తులో కంపెనీ ద్వారా లబ్ది పొందేలా రూపొందించామని నిర్వాసితులకు మాయ మాటలు చెప్పారని తెలిపారు.అయితే లెటర్ లు ఇచ్చినట్లే ఇచ్చి షేర్లు కేటాయించకుండా షేర్ బాండ్లు సర్టిఫికేట్‌లు ఇవ్వకుండా గిరిజన హరిజనలను మోసగించడం ఎంత రకు న్యాయమన్నారు. జిందాల్ సంస్థ ఆది నుంచి అన్ని మోసాలే చేసిందని అలాగే అక్రమ రిజిస్ట్రేషన్లలకు పాల్పడిందని ఆయన దుయ్యబట్టారు.ఇటీవల దెప్పూరు గ్రామంలో కూడా అక్రమంగా ఇల్లులు,భూములు జిందాల్ సంస్థ రిజిస్ట్రేషన్ చేసుకుందని వెలుగులోకి వచ్చిందని దీనిపై కలెక్టర్ కు పిర్యాదు చేశారని తెలిపారు.సమస్యలు పరిష్కరించేవరకు న్యాయం జరిగే వరకు నిర్వాసితులకు అండగా ఉంటామని పోరాటాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో నిర్వాసితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరద నీటిలో పంట పొలాలు

కొమరాడ ఆగస్టు 18, ప్రభాతవార్త



తుఫాను ప్రభావంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా నాగావళి నదికి వరద వచ్చి చేరుతుంది. దీంతో మండలంలో కల్లికోట గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాలు ముంపుకు గురయ్యాయి.పాత కల్లి కోట కు వెళ్లే రహదారి పూర్తిగా నీటిలో మునిగిపోయింది. అయితే ఆ గ్రామంలో ప్రజలు ఇప్పటికే మరో ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. అయినప్పటికీ ఆ రైతుల పొలాలు నీట మునిగాయి. తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టు వల్ల పంట పొలాలు ముంపు గురవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. అధికారులు స్పందించి ముంపుకు గురవుతున్న పొలాలకు నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు. అప్రమత్తంగా ఉండాలి: తుఫాను కారణంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కొమరాడ మండల తాసిల్దార్ సత్యనారాయణ అన్నారు ముఖ్యంగా నది తీర ప్రాంతంలో ఉన్న ప్రజలు రైతులు నదిలో స్నానాలకు దిగడం వంటివి చేయరాదన్నారు. తుఫాన్ కారణంగా ప్రజలకు ఏ ఒక్క అవసరం ఉన్న ఆదుకునే విధంగా వీఆర్వోలంతా గ్రామాలలోనే ఉండాలన్నారు.

## ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-తహశీల్దార్

శృంగవరపుకోట,ఆగస్టు18,ప్రభాతవార్త



భారీ వర్షాల సూచనల మేరకు ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు. సోమవారం ఆయన ముంపు ప్రాంతాలైన వినాయక పల్లి,పోతనాపల్లి, కొత్తూరు, బికె.పురం,ఎస్డీ పేట తదితర ప్రాంతాలను ముందస్తుగా పరిశీలించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలకు సూచించారు. ఎంపీడీవో సతీష్,చెరువుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణర్ధం స్టీల్ ఎక్స్ చేంజ్ కంపెనీలో శ్రీ లక్ష్మి గణపతి సహితీ శత చండీ రుద్ర యాగం

లక్కవరపుకోట,ఆగస్టు18,ప్రభాతవార్త

మండలంలోని శ్రీరాంపురం గ్రామ కేంద్రంగా నడపబడుతున్న స్టీల్ ఎక్స్చేంజ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ యాజమానులు బండి రమేష్ బండి సురేష్ కుటుంబ సభ్యులు కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో లోక మంగళవారం నుంచి గురువారం వరకు శ్రీ లక్ష్మీ గణపతి సహిత శత చండీ రుద్రయాగం కంపెనీ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ తెలియజేశారు ఈ సందర్భంగా మంగళవారం 19 వ తేదీ నాడు యాగ సంకల్పం గోపూజ యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ట చండీ పరాయణ దీక్ష మండపారాధన అర్చన నీరాజన మంత్రపుష్పం వేద స్వస్తి అగ్ని ప్రతిష్ట చండీ హోవనం తదితర పూజా కార్యక్రమాలు వేద పండితులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అలాగే బుధవారం ఆగస్టు 20వ తేదీ మండపార్చన చండీ పరాయన ప్రారంభం శ్రీ చక్ర నవవా రార్చన చండీ హోమం నిర్వహించడం జరుగుతుందని ఆగస్టు 21 గురువారం నాడు చండీ పరాయణ హోమం మహా పూర్ణాహుతి అవబ్రదం వేద స్వస్తి మహాదాశీర్వచనంతో ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గురువారం నాడు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాద పంపిణీ కంపెనీ ఆవరణ నిర్వహిస్తామని వారు తెలిపారు కంపెనీలో ఉద్యోగులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాలకృష్ణ తెలిపారు

## నదీ పరివాహక ప్రాంతాలలో పర్యటించిన స్పెషలాఫీసర్ జి.అరుంధతిదేవి

జలుమూరు,ఆగస్టు18,ప్రభాతవార్త



మండలంలోని ముఖ్యముగా నదీ పరివాహక ప్రాంతాలైన కొమనాపల్లి, అచ్యుతాపురం, సురవరం, అందవరం ప్రాంతాలలో పర్యటించి స్పెషలాఫీసర్ జి అరుంధతి దేవి నదీ ప్రవాహం కోసము అడిగి తెలుసుకున్నట్లు స్థానిక ఎమ్మార్వో జే రామారావు తెలిపారు. వంశధార నది తీర పరివాహము, రంగసాగర్ గడ్డ కూడా పరిశీలించారు. అల్ప పీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న సందర్భముగా వీఆర్ఏలు, వీఆర్వోలు,సర్వేర్లు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్వో ఆదేశించారు. పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితిని ప్రతి గంట గంటకు ఎమ్మార్వో ఆఫీస్ కు అందజేయాలని ఎమ్మార్వో తెలిపారు. ఎప్పటికప్పుడు రెవిన్యూ సిబ్బందితో ఎమ్మార్వో సమావేశాలు ఏర్పాటు తగు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇ-ఫాస్టింగ్ అవసరమే !



డైటింగ్ కోసమో, భక్తి పేరుతోనో అప్పుడప్పుడూ ఓ పూట అయినా ఉపవాసం చేస్తుంటాం. అలానే మన మానసిక ఆరోగ్యం కోసం వారంలో ఓ రోజు ఈ-ఉపవాసమూ చేయమంటున్నారు నిపుణులు. అసలేమిటిది? ఎందుకో తెలుసుకుందామా!

ఆ మధ్య మధ్యప్రదేశ్ బేగంగంజ్ ప్రాంతంలో కొందరు జైనులు.. పర్యూషణ్ పర్వ్ సందర్భాన్ని పురస్కరించుకుని ఆ రోజు డిజిటల్ ఫాస్టింగ్ చేశారు. ఆధ్యాత్మిక భావనలో గడిపేశారు. ఆత్మశుద్ధి చేసుకోగలగడం, ఆత్మ పరిశీలనకు అవకాశం కలగడంతోపాటు ఆధ్యాత్మికంగా తమను తాము మెరుగుపర్చుకోవడానికి అవకాశముంటుందని ఈ ప్రయోగం చేశారట.

**అసలేంటిది:** కొన్ని గంటలు లేదా ఓరోజు పూర్తిగా ఎలక్ట్రానిక్ వస్తువులు, గ్యాడ్జెట్లకు దూరంగా ఉండటమే ఈ-ఫాస్టింగ్! దీనివల్ల ఒత్తిడి అదుపులో ఉంటుంది. అశాంతి ఆమడ దూరం పారిపోతుంది. అందుకే, నెలలో కనీసం రెండు రోజులైనా దీన్నిపాటించాలంటున్నారు నిపుణులు.

**ఏం చేద్దాం ...** ఈ ఫాస్టింగ్‌కు అలవాటు పడటం అంత సులువేం కాదు. ముందు మీ రోజువారీ అవసరాలేంటి? ఎలక్ట్రానిక్ వస్తువులైన ఫోన్, ల్యాప్‌టాప్, స్మార్ట్ వాచ్.. ఇలా ఏదీ లేకుండా ఉండగలమా లేదా? అన్నది గమనించుకోండి. దానికి కొన్ని రోజుల ముందు నుంచే చిన్నగా ఒక్కో అలవాటునీ తప్పించుకోండి. ఉదయం నిద్ర లేవడానికి గడియారంలోనే అలారం పెట్టండి. ఫోన్‌లో కాలక్షేపానికి వినియోగించే అనవసరమైన యాప్స్‌ను తొలగించండి. సామాజిక మాధ్యమ ఖాతాలను సైన్‌అవుట్ చేసేయండి.

**ప్రయోజనాలెన్నో..** నిద్రలేచిన వెంటనే ఫోన్ లేకుండా.. ఆరుబయట అందాలను ఆస్వాదించొచ్చు. నులివెచ్చని సూర్యోదయాన్ని చూస్తూ కాఫీ తాగుతూ ఉల్లాసంగా గడిపేయొచ్చు. చిన్న చిన్న స్ట్రెచ్‌లు, నడక, యోగాసనాలు ప్రయత్నిస్తూ శరీరాన్ని దృఢంగా ఉంచుకోవచ్చు.

+ ఆపై రోజువారీ ప్రణాళిక చేసుకోవడం, సకాలంలో పనులు పూర్తిచేయడం వంటివన్నీ చకచకా పూర్తయిపోతాయి.
+ పత్రికలు, మ్యాగజీన్‌లు చదవండి. చుట్టుపక్కల వారితో మాట్లాడండి. ఇవన్నీ మీకో కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తాయి. అదీ లేదంటే ఆసక్తి ఉన్న మరో అంశంపై దృష్టిపెట్టండి.
+ విరామమో, విశ్రాంతో అంటూ.. గ్యాడ్జెట్స్‌తో గడిపేసిన మీరు కుటుంబానికి తగిన సమయం కేటాయించి ఉండకపోవచ్చు. ఇందుకు ఈ టైమ్‌ని వాడండి. కలిసి భోజనం చేయండి. అంతా కలిసి ఆటలాడండి. ఇవన్నీ మీలో ఆందోళనల్ని దూరం చేస్తాయి. ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి. నిద్రలేమి సమస్యను తగ్గించి మానసిక ప్రశాంతతను అందిస్తాయి. □

# వారి స్ఫూర్తికి జాతీయ స్థాయిలో పురస్కారాలు



మహిళలు సంఘటితమైతే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరు. అందుకు ఉదాహరణే... విజయనగరం జిల్లా గంట్యాడ, రాజాం మండలాల స్వయం సహాయక సంఘాల సభ్యులు. స్వయంకృషితో పేదరికాన్ని దూరం చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తాజాగా కేంద్ర గ్రామీణాభివృద్ధిని అందించే ఆత్మనిర్భర్ సంఘటన్ పురస్కారాలకూ ఎంపికయ్యాయి. జాతీయ స్థాయిలో ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలిచాయి సంఘాలు. పొదుపు ఉద్యమంలో చేరితే జీవితాలు మారతాయన్న అధికారుల మాట నమ్మి గంట్యాడ అయితే కొందరు మహిళలు ముందుకొచ్చారు. శ్రీలక్ష్మీ మహిళా పొదుపు సంఘంగా ఏర్పడి, రోజుకు రూపాయి చొప్పున నెలకు రూ.30 పొదుపు చేశారు. ఆరు తర్వాత రూ.25 వేలు నెలల రుణం తీసుకున్నారు. చిరు వ్యాపారాలు ప్రారంభించి పొదుపు కొనసాగిస్తూనే... వాయిదాలూ చెల్లించేవారు. సకాలంలో అప్పు తీర్చడంతో బ్యాంకు ఇచ్చే రుణమొత్తం పెంచుతూ వచ్చింది. సంఘం సభ్యులు వివిధ వ్యాపారాలు ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. ఆర్థికంగా ఎదుగుతోన్న వీళ్లను చూసి, మిగిలిన మహిళలూ ప్రేరణ పొందారు. అలా సభ్యుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. పొదుపు ఉద్యమంలో చేరి కుటుంబాన్ని ప్రగతిపథంలో నడిపించడమే కాదు, అత్యవసరమైన సభ్యులకు తక్కువ వడ్డీకి రుణాలిస్తూ సమష్టిగా ముందుకు సాగుతున్నారు. ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. ప్రస్తుతం గంట్యాడ మండలంలో 1,701 స్వయం సహాయక సంఘాల్లో 18,333 మంది సభ్యులు... రాజాం మండలంలో 1,426 మంది స్వయం సహాయక సంఘాల్లో 14,553 మంది సభ్యులు ఉన్నారు.



**వరుసగా మూడోసారి...** గంట్యాడ ముండల మహిళా సమాఖ్య... ఏపీ మ్యాక్స్ చట్టం ప్రకారం స్వయం ప్రతిపత్తి సంఘంగా ఎదిగింది. మూడేళ్లుగా జాతీయ అవార్డుకు ఎంపికైంది. వాయిదా సమయంలో చెల్లించడం, ఆదాయంలో 30 శాతమే ఖర్చులుండేలా చూసుకోవడం వీరి విజయానికి కారణాలు. ఏటా తప్పకుండా ఆడిట్ నిర్వహించారు. దీనికి తగ్గట్టే అధికారుల డిజిటల్ నైపుణ్యంతోపాటు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్, లావాదేవీలపై మహిళలకు శిక్షణనివ్వడం వీరికి కలిసొచ్చింది. గంట్యాడ సమాఖ్య మహిళలు జ్యూట్ బ్యాగులు, బేకరీ, డెయిరీ ఉత్పత్తులు, సబ్బులు, ఫినాయిల్, లిక్విడ్ సోప్ వంటివాటి తయారీతో ఆదాయం పొందుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సమర్థంగా చేసింది. సెర్ప్, డీఆర్డీఏ సంస్థల ప్రదర్శన, విక్రయానికి వీరికి అవకాశం కల్పిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన నగరాలకు ఉత్పత్తులు పంపడమే కాదు... గ్రామ, మండల స్థాయుల్లో వ్యాపారులతో ఒప్పం దాలు చేసుకుని విక్రయాలు పెంచుకుంటు న్నారు. ప్రైవేటు సంస్థలతోనూ భాగస్వామ్య ఒప్పందాలు చేసుకుంటున్నారు.

**సేవలోనూ ముందే....** రాజాం మండల సమాఖ్య... రైతులకు అవసరమైన టార్పాలిన్లు అమ్ముతోంది. దళారులకు అవకాశం లేకుండా ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా చూస్తోంది. అంతేకాదు, ఈ మహిళల కుటుంబ సమస్యలను దగ్గరుండి పరిష్కరిస్తారు. కిచెన్ గార్డెన్స్ను ప్రోత్సహి స్తున్నారు. నిరుద్యోగ యువతకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ, ఆరోగ్యం, పోషకాహారం వంటివాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. □



## టైమ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి..

మనం స్నేహితులను కలవడానికి వెళ్తున్నప్పుడు ట్రాఫిక్ జామ్ అయిందనుకోండి. అప్పుడు మీకు ఏమనిపిస్తుంది? అబ్బా ఈ ట్రాఫిక్‌లో ఎంతసేపూ సమయం గడవదే అనే కదా! అదే మరి స్నేహితులతో సరదాగా ముచ్చట్లాడు తుంటే ఏమనిపిస్తుంది. అప్పుడు టైమ్ అయి పోయిందా! అని కదా. సమయం ఎప్పుడూ ఒకలానే ఉంటుంది. మరిమనికి ఎందుకు అలా అనిపిస్తుందో తెలుసా! 'సమయమే డబ్బు', 'సమయాన్ని ఆదా చేయడం, ఖర్చుచేయడం' లాంటి మాటలు ప్రస్తుత జీవనశైలిలో మనం సమయానికి ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా ఇవి పట్టణ వాతావరణంలో నివసించే వారికి బాగాసరిపోతాయి. ఎందుకంటే వీళ్లు ప్రకృతి సూచనల కంటే ఇంట్లో గడియారాన్ని అనుసరించే రోజువారీ పనులు చేసుకుంటారు కాబట్టి. నిజానికి సమయంపై ఇంతలాధారపడడం, మన ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం చూపిస్తుందని టుర్కూ యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో వెల్లడైంది. సమయం సరిపోవట్లేదు అనే భావనా ఇందులో నుంచి వచ్చిందేనట. అందుకే నగారల్లో ఉండేవారు ఎక్కువగా ప్రకృతిలో ఎక్కువ సమయం గడిపేలా చూసుకోవాలి. అప్పుడే మనకు 'బ్యాలెన్స్‌డ్ సెన్స్ ఆఫ్ టైమ్' వస్తుంది. సహజసిద్ధ వాతావరణంలో ఉండేవారికీ, పట్టణ వాతావరణంలో ఉండేవారికీ సమయాన్ని గడపడంలో తేడా ఉంటుందట. అంతేకాదు కొంతమందిని గతంలో జరిగిన చేదు విషయాలూ, చెడు సంఘటనలూ వర్తమానంలో పదేపదే గుర్తుకు వస్తూ వేధిస్తుంటాయి. అటువంటి వారూ ప్రకృతిలో గడపడం వల్ల వాటినుంచి బయటపడ గలుగుతారట. □

# ఇంట్లోనే పాప్‌కార్న్ !

సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో



మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి. □

# ఉలవలు తింటున్నారా ?

ఉలవలు అనగానే.. వాటిని పశువులకు దాణాగా పెడతారనీ, కొన్ని ప్రాంతాల్లో ఉలవచారు తయారు చేస్తారనీ మాత్రమే అనుకుంటాం. కానీ, పోషకాలు పుష్కలంగా ఉండే ఈ సూపర్‌ఫుడ్‌తో చాట్‌లు, వడలు.. వంటి మరెన్నో రకాల వంటకాలనూ చేసుకోవచ్చు. ఉలవల్లో సాల్యుబుల్ ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఈ గింజల్ని డైట్‌లో చేర్చుకోవడం వల్ల మలబద్ధకం, గ్యాస్‌వంటి జీర్ణ సంబంధిత సమస్యలూ ఎదురు కావు. ఆకలినీ

పెంచుతాయి.

అధికబరువునీ నియంత్రిస్తాయి. పైగా వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల రక్తపోటు, చక్కెర వ్యాధి అదుపులో ఉంటాయి.



+ ఉలవల్ని, కొత్త బియ్యాన్ని సమానంగా తీసుకుని జావ చేసుకుని తాగితే కాల్షియం లభిస్తుంది. ఎముకలకు కండరాలకు తక్షణ శక్తి లభిస్తుంది. అలానే, వీటికి యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉండటం వల్ల గాయాలు త్వరగా మానతాయి.
+ ఈ గింజల్లోని ఫెనోలిక్ సమ్మేళనాలు కొలెస్ట్రాల్‌ని కరిగిస్తే, ఇవి యాంటీ లిథోజెనిక్‌గా పనిచేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలానే ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటివాటితో పాటు బి1,బి2, బి6, సి విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీనివల్ల మాంసాహారానికి సమానంగా ప్రొటీన్ కూడా దొరుకుతుంది. ఇక, రక్తహీనతతో, ఎముకల బలహీనతతో బాధపడే మహిళలు, చిన్నారులు రోజూ సూప్‌లా తాగితే సరి. సమస్యలు తగ్గుముఖం పడతాయి. వ్యాధినిరోధకశక్తీ మెరుగ్గా పనిచేస్తుంది. □

# ఆ జ్ఞాపకాలు ఏమవుతాయ్ ?

అమ్మ కడుపులో మొదలవు తుంది బిడ్డ ప్రాణం. భూమి మీదకు వచ్చాక, శిశువులుగా, పసిపిల్లలుగా అనేక విషయాలు నేర్చుకుంటారు. కానీ, పెరిగి పెద్దయ్యాక మన సంభాషణలన్నీ... 'ఊహ జెసినప్పటి నుంచి.' అంటూ మొదలవుతాయి. మరి అంతకుముందు వరకూ చూసిన, విన్న, సుభవించిన జ్ఞాపకాలు లేవా? అంటే ఉన్నాయ్.... మరి అవేవీ మనకు ఎందుకు గుర్తుండవు?! అనుమానం మీకెప్పుడైనా వచ్చిందా? అందుకు 'ది నేచర్' పరిశోధనలు ఏం చేస్తున్నాయంటే... పసిపిల్లలుగా ఉన్నప్పటి విషయాలు గుర్తులేకపోవటాన్నే ఇన్‌ఫాంటైల్ 'మీసియా' గా పిలు స్తారు. శాస్త్ర వేత్తలు. ఈ పరిస్థితికి కారణం... అప్పటికి పిల్లల మెదడులోని కాప్పోక్యాంపస్, దీర్ఘకాల



జ్ఞాపకాలు ఏర్పరచే బ్రెయిన్ నిర్మాణం పూర్తిగా అభివృద్ధి చెందడమేనట. పిల్లలకి జ్ఞాపకశక్తి కనిపిస్తుంది, మెదడును చూసే తీరు కూడా పెద్దలకంటే ఉంటుందట. పైగా వేగంగా డెవలప్ అయ్యే న్యూరాన్లు, హిప్పోక్యాంపస్లో మార్పులూ కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు, జ్ఞాపకాలు గుర్తుతెచ్చుకునేందుకు కావాల్సిన భాషానైపుణ్యాలు, సెన్స్ ఆఫ్ సెల్ఫ్ అప్పటికి వారిలో డెవలప్ అవ్వకపోవటమూ ఓ కారణమట. బయటి ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం, కొత్త విషయాలు, భాషా నైపుణ్యాలు, సామాజిక బంధాలు, మోటార్ స్కిల్స్... నేర్చుకోవడంపై మెదడు దృష్టి పెడుతుందట. ఈ డెవలప్మెంట్లో భాగంగా, వారి మెదడు పాత జ్ఞాపకాలను, మర్చిపోతుందట. అందుకే... పసి పిల్లలుగా ఉన్నప్పటి విషయాలు ఏవీ మనకు గుర్తుండవట. □

# వర్షాల్లో కురులు పదిలమిలా !

ఎన్నిసార్లు శుభ్రం చేసుకున్నా ముఖం జిడ్డుగా మారడం, ఎంత దువ్వుకున్నా జుట్టు పిచ్చుక గూడులా తయారవడం.. వర్షాకాలంలో అధిక హ్యుమిడిటీ వల్ల తలెత్తే సమస్యలివి! ఇలాంటి వాతావరణాన్ని ఎదుర్కొని అందాన్ని సంరక్షించుకోవడమంటే సవాలనే చెప్పాలి. ముఖ్యంగా కుదుళ్ల జిడ్డుగా మారడం, జుట్టు రాలడం, గడ్డిలా తయారవడం.. వంటి కేశ సంబంధిత సమస్యలు ఈ కాలంలో అమ్మాయిలకు ఎక్కువగా ఎదురవు తుంటాయి. అయితే జుట్టు ఆరోగ్యాన్ని సంరక్షించుకునే క్రమంలో కొన్ని చిట్కాలు పాటిస్తే హ్యుమిడిటీలోనూ కేశాల పట్టులా మెరిపించచ్చని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఆ చిట్కాలేంటో తెలుసుకుందాం..



**వానలో తడిశారా? ...** వానలో తడవడమంటే అందరికీ ఇష్టమే.. ముఖ్యంగా అమ్మాయిలైతే వర్షానినన మరింతగా ఎంజాయ్ చేస్తారు. అయితే ఇలా తడిసిన తర్వాత జుట్టును అలాగే ఆరబెట్టుకోవడం మనలో చాలామందికి అలవాటు. కానీ అలా చేయకుండా చల్లటి నీటితో ఓసారి తలస్నానంన చేసి జుట్టు ఆరబెట్టు కోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే సాధారణంగానే వర్షపు నీటిలో కొన్ని ఆమ్ల గుణాలుంటాయట! అసలే ఈ కాలంలో హ్యుమిడిటీ వల్ల కుదుళ్ల జిడ్డుగా మారి వివిధ రకాల ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. వీటికి ఈఆమ్ల గుణాలుతోడవడం వల్ల సమస్య మరింత పెరుగుతుందని, అందుకే వర్షంలో తడిసిన తర్వాత శుభ్రంగా తలస్నానం .చేసి జుట్టును పొడిగా ఆరబెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా వర్షంలో తడిసినా జుట్టు ఆరోగ్యం దెబ్బతినకుండా జాగ్రత్తపడచ్చు.



**స్టైలింగా..?ఠ వద్దే వద్దు....** జుట్టుతో రోజుకో రకమైన కొప్పు వేసుకోవడం లేదంటే వివిధ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించడం మనకు అలవాటే! అయితే ఈ క్రమంలో వేడి ఉత్పత్తి చేసే హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడక తప్పదు. అలాగని వాడితే జుట్టు ఆరోగ్యందెబ్బతినడం ఖాయం. అసలే హ్యుమిడిటీ కారణంగా జుట్టు గడ్డిలా తయారవుతుంది. దానిపై నుంచి హెయిర్‌స్టైలింగ్ చేశామంటే అది పిచ్చుక గూడులా మారిపోతుంది. కాబట్టి స్టైల్ అంటూ జుట్టును అలాగే వదిలేయడం, వివిధ రకాల హెయిర్ స్టైల్స్ ప్రయతిననంచడం, హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడడంకంటే.. చక్కగా పైకి ముడే సుకోవడం/బన్ వేసు కోవడం లేదంటే నీట్‌గా జడ వేసు కోవడం మంచిది.

**నూనె పెట్టుకోవద్దు !.....** జుట్టు, కుదుళ్ల ఆరోగ్యంగా ఉండానికి తరచే నూనె పెట్టుకోమని సూచిసుంటారు., నిపుణులు. అయితే వర్షాకాలంలో మాత్రం ఈ అలవాటును కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు. ఎందుకంటే నూనెకు వర్షాకాలంలో ఉండే హ్యుమిడిటీ కూడా తోడవడంతో జుట్టు మరింత జిడ్డుగా మారుతుంది. దీనివల్ల కుదుళ్లలో చుండ్రు, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువ మరి, జుట్టుకు నూనె లేకపోతే ఎలా? అనుకోకడి. నూనెకు బదులు నీటి ఆధారిత సీరమ్స్ వాడవచ్చు. తద్వారా జిట్టుజిడుడ్డగా మారకుండా జాగ్రత్తపడచ్చు. అయితే మరీ అంతగా నూనె పెట్టుకోవాలనుకునే వర్షానిరాత్రి పడుకునే ముందు కుదుళ్ళుజిట్టుకు నూనె పట్టించి.. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేసేయాలి.



**ఇలాంటప్పుడు సీరమ్ మంచిదే !..** కొంతమంది జుట్టు ఎంత దువ్వినా కాసేపటికే చెదిరిపోతుంది. దీంతో పదే పదే దువ్వుకోవడం, ఎక్కడికక్కడ హెయిర్ పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటారు. నిజానికి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటాయి నిజినాకి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్ తీసేశాక మరింత గడ్డిలాగా మారుతుంది. అందుకే అలాటి వారు జడ/హెయిర్‌స్టైల్ వేసుకోవడానికి ముందు కాస్త హెయిర్ సీరమ్‌ని అప్లై చేసుఎకుంటే ఫలితం ఉంటుందంట! అంతేకాదు.. ఈ కాలలలో జుట్టు, కుదుళ్లలో ఉన్న తేమ, జిడ్డును తొలిగించి జుట్టును మృదువుగా మార్చడంలోనూ ఇది సమాయపడుతుంది. □

# భగవంతుడి దగ్గరకు..



మనసు మాట విన్నామంటే పిల్లవాడు చెప్పిన సలహా పండితుడు పాటించినట్లుంటుంది. 18 క్షణాల పాటు ఆలోచనా రహిత స్థితిని సాధిస్తే ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధ్యాత్మికవేత్త. అదంత సులభం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం. కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభావితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుపయోగమైంది. తీవ్ర తపస్సు వల్ల లోకానికి ముప్పు వాటిల్లుతుందని వశిష్టుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయ గర్వితుడయ్యాడు. తర్వాత నిజానిజాలు గ్రహించి తనకన్నా అతడే గప్పవాడని తెలుసుకున్నాడు. సాధనాలు సదా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. ఇతరులు ఏమైనా ఇబ్బంది కలిగించినా సహనం చూపి ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటుకుంటారు. ముఖ్యంగా ఈర్ష్య, ద్వేషాలు మనిషిని దిగజారుస్తాయి. ఉద్వేగస్థితిలో ఎదుటివారి సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగు తుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపదలు, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధ నుడు వైరానికి దిగడంతో కురుక్షేత్ర సంగ్రామం సంభవించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మారుస్తుంది. సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికి కూడదు. అవి అంటని ద్వంద్వాతీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవుతుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడు తుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది. అది సహజమని అర్థంచేసుకుని ఆధ్యాత్మికంగా పురోగమిస్తే ప్రేమ, సహనం, కరుణ, శాంతి లభిస్తాయి. జీవుడు, దేవుడు ఒకరేనన్న భావన ఏర్పడాలి. ఆ అద్వైతం లోంచి సర్వవ్యాపకత్వం వస్తుంది. అక్కడే ఆత్మజ్ఞాన అంకురం మొల కెత్తు తుంది. ఆదే సాధనలో మహావృక్షమై భగవంతుడి దగ్గరకు చేరుస్తుంది. □

ఆధ్యాత్మికం

# పిల్లలకు తాజా పాలు

పిల్లల పోషణ.. పాలతో పరిపూర్ణమవు తుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో తాజా పాలు దొరకడం కొంచెం కష్టమే. దాంతో చాలా మంది.. ముఖ్యంగా పట్టణాలూ, నగరాల్లోని వాళ్ల ప్యాకెట్ పాలను వాడటానికే మొగ్గు చూపుతుంటారు. అయితే వీటి ఎంపికలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా అనారోగ్యాలు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. దీని మీద కార్నెల్ యూనివర్సిటీ చేసిన పరిశోధనలో ఎన్నో ఆశ్చర్యకర విషయాలు వెల్లడయ్యాయి. పేపర్‌బోర్డు లేదా టెట్రా ప్యాకింగుతో తయారైన పాల డబ్బాల్లో బ్యాక్టీరియా శాతం అధికంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.



కారణాలను అన్వేషిస్తే.. పాలను శుద్ధిచేసిన తరవాత వాటిని డబ్బాల్లో నింపడానికి వినియోగించే మెషిన్లే ఇందుకు కారణమని తేల్చిరు. ఇందులో భాగంగా మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్లలో పాల శాంపిళ్లను తీసుకుని పరీక్షించారు. వారం తరవాత వాటిల్లోని పాలు 30 శాతం పాడైతే, రెండు వారాలకల్లా 41 శాతం పాడైనట్లు గుర్తించారు. అంతే కాదు రుచిలోనూ తేడాను గమనించారట. మరో విషయం ఏంటంటే.. పెద్ద కంటైనర్లలోని పాలకంటే చిన్న కంటైనర్లలోని పాలు త్వరగా పాడవుతున్నాయనీ చెబుతున్నారు. యంత్రాల వాడకం పెరగడం, వాటిని శుభ్రం చేయడం క్లిష్టతరంగా ఉండటమే ఈ పరిస్థితికి దారితీస్తోంది. ఈ మెషిన్లను మరింతశ్రద్ధతో శుభ్రం చేయాలనీ, అవసరమైతే వాటి డిజైన్‌లోనూ మార్పులు చేయాలని ఆయా సంస్థకు సూచిస్తున్నారు పరిశోధకులు. వినియోఎగదారులు ఈ టెట్రా ప్యాకెట్లనూ, పేపర్‌బోర్డు కంటైనర్లనూ వినియోగించడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. ముఖ్యంగాగర్భిణులూ, పిల్లలూ వీటిని వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలట. □

18-8-TERA PAGE 8.qxd:18-8-TERA PAGE 8.qxd 1/1/02 7:27 AM Page 1



# 'హేభగవాన్!' ఖచ్చితంగా హిట్ సినిమా!

ప్రస్తుతం నూతన దర్శకుడు గోపి అచ్చర దర్శకత్వంలో కొత్త ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. ఈ కంప్లీట్ ఎంటర్‌టైనర్‌ను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు, ఇది వారి ప్రొడక్షన్ నంబర్ 2. రైటర్ పద్మభూషణ్ ఫేం షణ్ముక ప్రశాంత్ ఈ కథను రాశారు.సుహాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ చిత్రం టైటిల్ టీజర్‌ను లాంచ్ చేసి ఫన్ ని డబుల్ చేశారు. ఈ చిత్రానికి హే భగవాన్! అనే టైటిల్ పెట్టారు. ఈ టీజర్ సస్పెన్స్, కామెడీతో అదిరిపోయింది.ఒక టీమ్ వీడియో బయటికి వస్తే ఫ్యామిలీ సీక్రెట్ బిజినెస్ బయటపడిపోతుందని నరేష్ పిఎ హెచ్చరించే సన్నివేశంతో టైటిల్ టీజర్ ప్రారంభమవుతుంది. సుహాస్ స్టైలిష్ ఎంట్రీ ఆకట్టుకుంది. సుహాస్, శివానీ నగరం మధ్య సీక్రెట్ ఫ్యామిలీ బిజినెస్ పై జరిగే ఓఆర్గ్యుమెంట్ హిలేరియస్‌గా వుంది. డైరెక్టర్ గోపీ అచ్చర టీజర్‌ని స్మార్ట్‌గా కట్ చేశారు. మిస్టరీ బయటపెట్టకుండా, సిట్యుయేషన్స్, క్యారెక్టర్స్ తోనే లాఫ్స్ జనరేట్ చేశారు.సుహాస్ స్లీక్ లుక్‌లో కామెడీ టైమింగ్‌తో అదరగొట్టాడు. హీరోయిన్‌గా శివాని నాగరం గ్లామరస్‌గా కనిపించింది. సుహాస్ ఫాదర్‌గా నటించిన సీనియర్ నరేశ్ తన నేచురల్ కామెడీతోఆకట్టుకున్నాడు. సుదర్శన్ కూడా తన కామెడీతో ఎంటర్టైన్మెంట్ డబుల్ చేశాడు.మాహిరెడ్డి పండుగుల సినిమాటోగ్రఫీ సినిమాకి కలర్, ఎనర్జీ ఇచ్చింది. వివేక్‌సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తోఎంటర్టైన్మెంట్‌ను రెట్టింపు చేశాడు. ఎడిటింగ్ విప్లవ్ నైషదం, ఆర్ట్ డైరెక్షన్ ఏ.రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రమణా రెడ్డి. మొత్తానికి ఎంగేజింగ్ టీజర్ 'హే భగవాన్! ఫుల్ ఎంటర్టైన్మెంట్ ప్యాకేజీ అవుతుందనే హైప్ క్రియేట్ చేసింది.టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సుహాస్ మాట్లాడుతూ, హే భగవాన్ షూటింగు మంచి ఫ్లోలో స్టార్ట్ అయింది. ఈ సినిమాలో సుదర్శన్ నా ఫ్రెండ్ క్యారెక్టర్ చేశాడు. మా ఇద్దరి కాంబినేషన్ చాలా అద్భుతంగా వచ్చింది. తనకి ఈ సినిమాతో చాలా మంచి పేరు వస్తుందని నమ్మకం ఉంది. శివానితో వర్క్ చేయడం రెండోసారి. సినిమాలో మరింత మంచి పేరు వస్తుంది. ప్రొడ్యూసర్ నరేంద్రకి థాంక్యూ. .కథ చెప్పిన వెంటనే పట్టాలెక్కించారు. ఆయన ప్రొడక్షన్లో మరో సినిమా చేస్తున్నాను. త్వరలోనే అది అనౌన్స్ అవుతుంది. ఈ సినిమాకి సపోర్ట్‌గా నిలిచిన వంశీకిధన్యవాదములు.ఆయన చెప్పినట్టు కచ్చితంగా ఈ సినిమా చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుంది. కచ్చితంగా మంచి హిట్ కొడతాం. నా ఫేవరెట్ నరేష్‌తో పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమాని యాక్సెప్ట్ చేసినందుకు నరేష్‌కి థాంక్యూ సో మచ్. హీరోయిన్ శివాని మాట్లాడుతూసుహాస్‌తో నాకు ఇది సెకండ్ ఫిల్మ్. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. సుహాస్ చాలా న్యూ లుక్ లో కనిపిస్తున్నారు. నరేష్‌తో వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది.. డాక్టర్ నరేష్ వి కె మాట్లాడుతూ,. నేను చాలా బిజీగా ఉన్నప్పుడు సామజవరగమన సినిమా వచ్చింది. డేట్స్ అడ్జస్ట్ కావేమో అనుకున్నాను. కానీ రెండు నెలల ఆగి ఆ సినిమా చేయడం జరిగింది. అ సినిమా నాకు నా కెరీర్లో మర్చిపోలేని సినిమా అయింది. హే భగవాన్ కూడా అలాంటి సినిమా అవుతుంది. నాకోసం డేట్స్‌ని అడ్జస్ట్ చేశారు. ఈ సినిమా చేయకపోతే నిజంగా ఒక అద్భుతమైన సినిమా, క్యారెక్టర్‌ని మిస్ అయ్యేవాడిని.హే భగవాన్ ఈ టైటిల్ ఎందుకు పెట్టామో మీరు సినిమా చూసి తెలుసుకోవాలి. డైరెక్టర్ గోపికి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉంటుంది. నిర్మాత నరేందర్ రెడ్డికి అద్భుతమైన విజయాలు రావాలని కోరుకుంటున్నాను. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాల్లో పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది. హే భగవాన్ మాస్ ఫ్యామిలీ వంశీ నందిపాటి మాట్లాడుతూ,ఈ సినిమా నిర్మాతలకు అభినందనలు. వారి ప్రొడక్షన్ హౌస్ మరింత గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. సుహాస్ జర్నీ చాలా ఇన్స్పిరేషనల్‌గా ఉంటుంది. తను ఇప్పుడు వరకు చాలా అద్భుతమైన సినిమాలు చేశారు. ఇకపై కూడా సుహాస్ 2.0 చూస్తారు. దానికి పునాది హే భగవాన్ అవుతుంది. నరేష్ అప్పటికి ఇప్పటికీ ఒకే ఎనర్జీతో ఉన్నారు. ఈ సినిమాల్లో కూడా అద్భుతంగా పెర్ఫాం చేశారు. చాలా మంచి టీంతో వస్తున్న సినిమా ఇది. తప్పకుండా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను.తారాగణం: సుహాస్, శివాని నగరం, నరేష్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ తదితరులు.





## నిధిఅగర్వాల్ స్పెషల్ పోస్టర్ రిలీజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో కలిసి హైబడ్జెట్ స్పెక్టికల్ హరి హర వీర మల్లులో నటించిన నటి నిధి అగర్వాల్, ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'రాజా సాబ్‌లో కీలక పాత్రలో కనిపించనున్నారు. వరుస ఎక్సయిటింగ్ ప్రాజెక్టులతో తన అభిమానులను అలరుస్తున్న నిధి అగర్వాల్ ఇప్పుడు ఓ గ్రిప్పింగ్ హారర్ థ్రిల్లర్‌కి సైన్ చేశారు. నిధి అగర్వాల్ లీడ్ రోల్ లో చేస్తున్న ఈ సినిమాని తన పుట్టినరోజు సందర్భంగా అధికారికంగా అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని జ్యోతి క్రియేషన్స్ బ్యానర్ కింద శ్రీపుప్పాల అప్పల రాజు (ఎ.ఆర్.) నిర్మిస్తున్నారు, ఇది వారి ప్రొడక్షన్ నంబర్1. ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో దర్శకుడిగా నిఖిల్ కార్తీక్.ఎన్ అరంగేట్రం చేస్తున్నారు. నిధి స్పెషల్ డేను సెలబ్రేట్ చేస్తూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఆ పోస్టర్ ద్వారా నిధికి విషెస్ చెప్తూ, రాబోయే సినిమా హారర్ థ్రిల్ ని ముందుగానే టోన్ సెట్ చేశారు. ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కనుంది.

## అమర్ దీప్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న'సుమతీ శతకం'నుంచి కృష్ణాష్టమి సందర్భంగా అమర్ దీప్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల..విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న'సుమతీ శతకం'నుంచి కృష్ణాష్టమి సందర్భంగా అమర్ దీప్‌ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల.విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై అమర్ దీప్, సైలీ హీరో హీరోయిన్లుగా కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న చిత్రం సుమతీ శతకం ఈ సినిమాకు ఎం.ఎం. నాయుడు దర్శకత్వం వహిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఈ మూవీ నుంచి హీరోయిన్ సైలీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసి అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. కృష్ణాష్టమి సందర్భంగా నేడు (ఆగస్ట్ 16) హీరో పాత్రని పరిచయం చేశారు. అమర్ దీప్ ఇందులో ఓ మిడిల్ క్లాస్ కుర్రాడిలా కనిపించబోతున్నారు. ఇక ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చూస్తుంటే కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని అర్థం అవుతోంది. అమర్ దీప్ మెడలో కూరగాయలతో అల్లిన దండలు, ఆ బ్యాక్ గ్రౌండ్ వాతావరణం, ఆయన క్యాస్టూమ్స్ ఇలా అన్నీ కూడా ఇదొక ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ అని చెప్పకనే చెప్పేస్తున్నాయి.ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. త్వరలోనే టీజర్, ట్రైలర్‌ను కూడా ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి విడుదల తేదీని ప్రకటించాలని మేకర్లు భావిస్తున్నారు. దసరాకి విడుదల చేయాలనే లక్ష్యంతో సినిమా యూనిట్ అహర్నిశలు కష్టపడుతోంది.ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా సుభాష్ ఆనంద్, డైలాగ్స్ రైటర్‌గా బండారు నాయుడు, ఎడిటర్‌గా నాహిద్ మొహమ్మద్,ఆర్ట్ డైరెక్టర్‌గా విశ్వ ప్రసాద్, కెమెరామెన్‌గా హాలేష్ పని చేస్తున్నారు.



## రాజమౌళి లాంచ్ చేసిన రావుబహదూర్

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వమూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మల పూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్ పి పి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీదేవి విజయ్‌కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి విజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**రీఎంట్రీలో కూడా హీరోయిన్‌గా వస్తున్నారు. ఎలా ఫీలవుతున్నారు?**

చాలా హ్యాపీగా ఉంది. ఏ యాక్టర్ కైన మంచి క్యారెక్టర్ చేయాలని ఉంటుంది. ఏదైనా క్యారెక్టర్ స్ట్రాంగ్‌గా ఉండాలి.

### 'సుందరకాండ'లో స్ట్రాంగ్ క్యారెక్టర్‌చేశా

ఇందులో చాలా మీనింగ్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నాను.

అన్నిచోట్ల నుంచి చాలా మంచి అప్రిషియేషన్స్ వస్తున్నాయి. ఇది చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా కొత్త పాయింట్ తో వస్తున్న ప్రాజెక్టు. ఒక ఆడియన్‌గా ఈ సినిమా నాకు చాలా నచ్చింది. అవుట్ ఫుట్ చాలా అద్భుతంగా వచ్చింది. చాలా ఫ్రెష్ కంటెంట్. అందరూ థియేటర్ కి వెళ్లి చాలా ఎంజాయ్ చేయొచ్చు.

**మీరు సినిమాలకి బ్రేక్ ఇవ్వడానికి కారణం ఏమిటి?**


నేను హీరోయిన్‌గా చేస్తున్న రోజుల్లోనే పెళ్లి చేసుకున్నాను. పెళ్లి ఇంట్లో ముందుగానే ప్లాన్ చేశారు. తర్వాత అమ్మాయి పుట్టింది. అలా సినిమాలకి ఒక బ్రేక్ వచ్చింది. ఆ తర్వాత టీవీలోకొన్నిప్రోగ్రామ్స్ చేశాను.ఇన్నిసంవత్సరాలగ్యాప్‌తర్వాత స్క్రీన్ మీదచూసుకోవడంచాలా ఎక్సైటింగ్‌గా ఉంది.లాస్ట్ ఇయర్ ఈశ్వర్ సినిమా రీరిలీజ్ అయింది. అదికూడా చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. ఇప్పుడుమా అమ్మాయి ఎద్దదయింది. మరిన్నిసినిమాలు చేయడానికి అవకాశం దొరికింది. సుందర కాండలో మీ క్యారెక్టర్ చెప్పినప్పుడు ఎలా అనిపించింది? డైరెక్టర్ ఈ కథ చెప్పగానే షాక్ అయ్యాను. చాలా కొత్త స్క్రిప్ట్. కొంచెం సమయం కావాలని అడిగాను. కానీడైరెక్టర్‌అంత టైం ఇవ్వలేదు. ఆయన చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. చెప్పినట్టే అద్భుతంగా తీశారు. సినిమా చాలా బాగా వచ్చింది. మంచి ఎంటర్టైనర్ ఇది.

**దర్శకధీరుడు** ఎస్.ఎస్. రాజమౌళి లాంచ్ చేసిన జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్ ప్రెజెంట్స్, సత్య దేవ్, వెంకటేష్ మహా,ఎ+ఎస్ మూవీస్‌శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్మెంట్స్ 'రావు బహదూర్' నాట్ ఈవెన్ ఎ టీజర్ సూపర్‌స్టార్‌మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జిఎంబి ఎంటర్‌టైన్ మెంట్ ఫిల్మ్ మేకర్ వెంకటేష్ మహా కొత్త చిత్రంరావు బహదూర్‌ను గర్వంగా ప్రజెంట్ చేస్తోంది. ఇందులో వెర్సటైల్ హీరో సత్య దేవ్ ప్రధాన పాత్రలో నటించారు.కేరాఫ్ కంచరపాలెం, ఉమా మహేశ్వరఉగ్రరూపస్య చిత్రాలతో విమర్శకుల ప్రశంసలు పొందిన వెంకటేష్ మహా ఇప్పుడు తెలుగుసినిమా బౌండరీలు దాటే ఒక ఎక్సయిటింగ్ సైకాలజిక్ డ్రామాలోకి అడుగు పెడుతున్నారు. పరిశ్రమలో నిఅత్యంత విజయ వంతమైన రెండు బ్యానర్‌లు ఎ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్న రావు బహదూర్ ఇప్పటికే సంచలనాలు సృష్టిస్తోంది. టైటిల్ ఫస్ట్‌లుక్ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈరోజు దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి 'నాట్ ఈవెన్ ఎ టీజర్' లాంచ్ చేశారు. జమీందారీ నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఓ పాత కోటలో ఒంటరిగా జీవిస్తున్న హీరోని పరిచయం చేస్తారు. తనకి అనుమానం అనే భూతం పట్టుకుందని నమ్ముతాడు. ఆ అనుమాన భూతమే తన జీవితాన్ని మార్చేస్తుంది. నిజం, భ్రమ మధ్య గీతే కనిపించకుండా చేస్తుంది. అతని గతంలో ఒక రహస్యమైన ప్రేమకథ కూడా ఉంటుంది. ఆ ప్రేమకథలోనూ లోతైన భావోద్వేగాలు, సైకాలజికల్ లేయర్స్ దాగి ఉంటాయి.మరోవైపు పోలీస్ ఇన్వెస్టిగేషన్ లైన్ కూడా నడుస్తుంది. కానీ వాళ్ల ప్రశ్నలతో క్లారిటీ రాకుండా, మిస్టరీ మరింత పెరుగుతుంది. ఇవన్నీ కేవలం స్టార్ట్ మాత్రమే, ఇక్కడి నుంచి ఇంకా టెర్రిఫిక్ ట్విస్ట్ మొదలౌతుంది. . తన ప్రత్యేకమైన నేరేషన్‌తో వెంకటేశ్ మహా మరోసారి తన స్టోరీటెల్లింగ్‌కి స్పెషల్ మార్క్ వేశారు. డ్రామా, సైకాలజికల్ థ్రిల్, డార్క్ హ్యూమర్ థ్రిల్ చేశాయి. హీరో సత్యదేవ్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. యవ్వనం నుంచి వృద్ధాప్యం వరకు వేర్వేరు లుక్స్‌లో, వేర్వేరు భావాలతో పాత్రను అద్భుతంగా పోషించాడు. అతని నటనలోని డెప్త్, న్యూయాన్స్ కట్టిపడేశాయి. అతనితో పాటు వికాస్ ముప్పాల, దీపా థామస్, ఆనంద్ భారతి లాంటి ప్రధాన పాత్రలను కూడా పరిచయం చేశారు. సినిమాటోగ్రాఫర్ కార్తిక్ పర్మార్ విజువల్స్ ట్రీట్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ స్మరన్ సాయి బ్యాక్‌డ్రాప్‌ని ఎలివేట్ చేశారు. ప్రొడక్షన్ డిజైనర్ రోహన్ సింగ్ సెట్‌లతో రియలిస్టిక్ ఫీల్ ఇచ్చాడు. మొత్తంగా గ్రాండ్ సినిమాటిక్ విజన్ కనపడుతుంది.నాట్ ఈవెన్ ఎ టీజర్"తో క్యూరియాసిటీ రెట్టింపైంది. రావు బహదూర్ తెలుగుతో పాటు ఇతర భాషల సబ్టైటిల్స్‌తో 2026 సమ్మర్‌లో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అవుతుంది. తారాగణం: సత్య దేవ్, వికాస్ ముప్పాల, దీపా థామస్, బాల పరాసర్,ఆనంద్ భారతి, ప్రణయ్‌వాక, మాస్టర్ కిరణ్,సాంకేతికసిబ్బంది: రచన, దర్శకత్వం, ఎడిటర్: వెంకటేష్ మహాసమర్పణ: మహేష్‌బాబు,నమ్రత శిరోద్కర్ జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్ ,నిర్మాతలు: చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి ,శరత్ చంద్ర ప్రొడక్షన్ బ్యానర్స్: ఎ+ఎస్‌మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్.



## సోనీ పిక్చర్స్ఎంటర్‌టైన్‌మెంట్ "డీమన్ స్లేయర్ : విడుదల

క్రంచిరోల్, సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్, ఈ ఎపిక్ ట్రైలజీ యొక్క మొదటి చిత్రాన్ని భారతదేశంలోని థియేటర్లలో 2025 సెప్టెంబర్ 12న విడుదల అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా యానిమేకు ఒక బెంచ్ మార్క్ అయిన క్రంచిరోల్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'డీమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా - ఇన్ఫినిటీ క్యాసిల్" తమిళ, తెలుగు ట్రైలర్లను రిలీజ్ చేసింది. ఈ ఎపిక్ ట్రైలజీ యొక్క ఫస్ట్ పార్ట్ ని భారతదేశంలో 2025 సెప్టెంబర్ 12న ప్రత్యేకంగా థియేటర్లలో మాత్రమే విడుదల అవుతుంది. ఇందులో, ఇంకా ప్రీమియం లార్జ్ ఫార్మాట్‌లలో కూడా రిలీజ్ కాబోతుంది. ఈ సినిమా జపనీస్‌లో ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ్, తెలుగు భాషల్లో డబ్బింగ్ చేశారు.కథ విషయానికి వస్తే: టాంజిరో కామాడో అనే పిల్లోడి ఫ్యామిలీని ఒక రాక్షసుడు చంపేస్తాడు. అతని చెల్లెలు నెజుకో రాక్షసిగా మారుతుంది. ఆమెను మళ్లీ మాములు మనిషిలా తిరిగి మార్చాలనే సంకల్పంతో టాంజిరో డీమన్ స్లేయర్ కార్ప్స్ చేరతాడు.ఈ సిరీస్, మనుషులు, రాక్షసుల మధ్య జరిగే విషాదగాథ, కత్తి యుద్ధాలు, ఆకట్టుకునే కారక్టర్స్, కామెడీ సీన్స్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరిస్తుంది. ఈ సినిమా మొత్తం త్రీ పార్ట్‌లో రానుంది: ఈ త్రీ పార్ట్ సినిమాటిక్ మూవీ, అత్యంత ప్రజాదరణ పొందిన అవార్డు గెలుచుకున్న షోనెన్ యానిమే సిరీస్ యొక్క లాస్ట్ ఆర్క్ గా నిలుస్తుంది. ఈ చిత్రాన్ని జపాన్ కొన్ని ఆసియా దేశాల్లో తప్ప, ప్రపంచవ్యాప్తంగా క్రంచిరోల్ సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ వాళ్ళు రిలీజ్ చేయనున్నారు.



## పరదా నా కెరీర్ లో బెస్ట్ ఫిల్మ్



సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరద్దా అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాగ్ మయూర్ ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'పరద్దాఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. డైరెక్టర్ ప్రవీణ్ చాలా ప్యాషన్‌తో ఈ సినిమా తీశారు. ఆయన ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తారు. నిర్మాతలు విజయ్ శ్రీధర్ ఎన్ని అడ్డంకులు వచ్చినా ఈ సినిమాని బలంగా నమ్మి ఎక్కడ రాజీ పడకుండా చాలా అద్భుతంగా నిర్మించారు. చిరంజీవి బర్త్ డే ఆగస్టు 22 నఈ సినిమా థియేటర్స్ లో రిలీజ్ అవుతుంది. దర్శనకి తెలుగు ఇండస్ట్రీకి వెల్కమ్ చెప్తున్నాను. దర్శన ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసింది. ఒక తెలుగు అమ్మాయిలాగే డైలాగ్స్ అన్నీ నేర్చుకుంది. సంగీత ఈ సినిమాకి మరో బిగ్ పిల్లర్. అందరూ రిలేట్ చేసుకునే క్యారెక్టర్ చేశారు. ఈ సినిమాలో పనిచేసిన నటీనటులకు టెక్నీషియన్స్‌కి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నా కెరీర్ లోనే బెస్ట్ ఫిలిం పరదా. ఆగస్టు 22 మీరు కూడా అదే చెప్తారని నమ్మకం నాకుంది. మీరు సినిమా చూడండి. నచ్చితే ఫ్రెండ్స్‌కి సజెస్ట్ చేయండి. రివ్యూస్ చూసే థియేటర్స్‌కి వెళ్ళండి. మీకు తప్పకుండా సినిమా నచ్చుతుంది. అందరికీ థాంక్యు. దర్శన రాజేంద్రన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. పరదా చాలా స్పెషల్ ఫిలిం. ఆగస్టు 22న తప్పకుండా ఈ సినిమా చూడండి. ఒక మ్యాజిక్ ని ఎక్స్పీరియన్స్ చేస్తారు. అనుపమ స్క్రీన్ పై గ్రేట్ మ్యాజిక్ చేస్తుంది. ఈ సినిమాల్లో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. మీకు చాలా గ్రేట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల మాట్లాడుతూ, పరదా చాలా మంచి ఫిలిం. తెలుగులో విమెన్ సెంట్రిక్ ఫిలిమ్స్ చాలా తక్కువగా వస్తాయి. ఈ సినిమా సక్సెస్ అయితే ఇలాంటి మరెన్నో సినిమాలు వస్తాయి. అనుపమ కూడా పెద్ద స్టార్. మీరందరూ కూడా ఫ్యామిలీతో కలిసి వెళ్లి ఈ సినిమా చూడండి. అనుపమ సంగీత దర్శన ఇలా అద్భుతమైన పెర్ఫార్మన్స్ తో ఈ సినిమా తీయడం జరిగింది. ఈ సినిమా డబ్బులు వస్తే మిగతా ప్రొడ్యూసర్స్‌కి ఒక మంచి హోప్‌ని ఇస్తుందని భావిస్తున్నాను. పరదా సినిమా మలయాళం లో బ్లాక్ బస్టర్ అవ్వాలి. మన తెలుగు సినిమా మలయాళం లో బ్లాక్ బస్టర్ అవ్వాలి. అది నా కోరిక.

## మ్యూజికల్ లవ్ స్టోరీ



'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' చాలా మంచి మ్యూజికల్ లవ్ స్టోరీ. కథ, మ్యూజిక్, విజువల్స్ ఆడియన్స్‌కి గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇస్తాయి: నిర్మాత ఉమా దేవి కోట డైరెక్టర్ విపిన్

యంగ్ హీరోనరేష్అగస్త్య, దర్శకుడువిపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పైఉమాదేవి కోటనిర్మించిన మ్యూజికల రొమాంటి క్డ్రామా 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. చిత్రంలో రబియా తూన్ కథా నాయిక. ఇప్పటికే రిలీజ్ అయినరెండు టీజర్లు,సాంగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ చిత్రం ఆగస్ట్ 22న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత ఉమా దేవి కోట, డైరెక్టర్ విపిన్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మా డైరెక్టర్ తెలుగు ప్రియుడు, కవి.ఈ ప్రేమ కథలో కొత్తదనం ఏమిటి?**

ఒక మనిషి మరో మనిషి చూసినప్పుడు ఎలా ఇన్స్పైర్ అవుతారు .ప్రేమ ఎలా పుడుతుంది అనేది ఈ కథలో మీరు చూస్తారు. ప్రేమ ఇన్స్పైర్ తో పాటు కొన్నిసార్లు ఇన్ఫ్లుయెన్స్ కూడా చేస్తుంది. ఆ ఆ కోణం కూడా ఈ కథలో ఉంటుంది.

**రాధిక క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

-ఇందులో రాధిక హీరో గ్రాండ్ మదర్‌గా కనిపిస్తారు. ఆవిడ చాలా మంచి సింగర్. కానీ కొన్ని కారణాల వల్ల పాడడం మానేసి మామూలు ఫ్యామిలీ లైఫ్ గడుపుతారు.

**అలా గడిపినప్పుడు ఆవిడ ఎంత ఫీలై ఉంటారు?**

ఆ క్యారెక్టర్‌లో చాలా అద్భుతంగా చూపించడం జరిగింది. రాధిక స్క్రీన్ ప్రజెన్స్ చాలా అద్భుతంగా ఉంటుంది ఒక డివైన్ ఫీలింగ్ వస్తుంది. హీరో క్యారెక్టర్ ని ఇన్స్పైర్ చేసే క్యారెక్టర్ అది. ఈ సినిమా రోలింగ్ వరకు కూడా చూడాలని కోరుకుంటున్నాను. రోలింగ్ టైటిల్ వచ్చే సీన్ అందరికీ నచ్చుతుంది.

**ఇది మ్యూజికల్ స్టోరీనా?**

-ఇందులో హీరోది మ్యూజికల్‌గా ప్రూవ్ చేసుకోవాలనుకునే క్యారెక్టర్. ఈ సినిమా కోసం ట్రావెన్ కోర్ ప్రిన్స్‌ని నటింప చేయడం జరిగింది. ఆయన శాస్త్రీయ సంగీతం కోసం చేసిన సేవ మనం ఊహించలేము. అలాంటి ఒక క్యారెక్టర్‌ని పరిచయం చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. **భవిష్యత్తులో ఇంకా ఎలాంటి సినిమాలు నిర్మించాలనుకుంటున్నారు?**


నాకురియలిస్టిక్‌డ్రావఉండేసినిమాలుఅంటేఇష్టం.

భవిష్యత్తులో కూడా రియల్ ఎమోషన్స్ ఉండే సినిమాలు తీయాలని వుంది . థాంక్ యూ.

## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో

# భారత్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో భారత్ జట్టుకు రజతం దక్కింది. మొదటి రోజు క్వాలిఫికేషన్‌లో ఆర్పీఓ షూటర్లు మెరిసిపోవడంతో అన్మోల్ జైన్ ఫైనల్‌కు చేరుకోగా, సౌరభ్ చౌదరి ఈ రేసు నుంచి తప్పుకున్నాడు. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో సోమవారం జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌ల ప్రారంభ రోజున భారత పురుషుల



షూటింగ్ జట్టు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జట్టు రజత పతకాన్ని గెలుచుకుంది. భారత త్రయం అన్మోల్ జైన్, ఆదిత్య మల్రా మరియు సౌరభ్ చౌదరి మొత్తం 1735 స్కోరుతో రజతం గెలుచుకున్నారు. చైనా 1744 స్కోరుతో పోడియంలో అగ్రస్థానంలో ఉండగా, ఇరాన్ 1733 స్కోరుతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. జట్టు మొత్తం మీద బలమైన ప్రదర్శన ఇచ్చినప్పటికీ, 2016 యూత్ ఆసియా ఛాంపియన్ అన్మోల్ జైన్ దేశం నుండి వ్యక్తిగత ఫైనల్‌కు చేరుకున్న ఏకైక షూటర్. అతను 580 స్కోరుతో (ఆర్పీఓ లేకుండా) ఏడవ స్థానంలో అర్హత సాధించాడు. అలాగే ఆదిత్య మల్రా (579) మరియు సౌరభ్ చౌదరి (576) అర్హత రౌండ్‌లో (ఆర్పీఓ లేకుండా) వరుసగా 11వ మరియు 19వ స్థానాల్లో నిలిచారు. అమిత్ శర్మ 588 స్కోరుతో అర్హత రౌండ్‌లో అగ్రస్థానంలో, వరుణ్ తోమర్ 584 స్కోరుతో నాల్గవ స్థానంలో నిలిచాడు.

# శ్రీరామ్, రిత్విక్ జోడీ ఓటమి

**న్యూఢిల్లీ:** ఎటిపి 125 ఛాలెంజర్-2025లో భారత్ టెన్నిస్ పురుషుల డబుల్స్ జోడీ బొల్లిపల్లి రిత్విక్, శ్రీరామ్ బాలజీ ఓటమి పాలైయ్యారు. అమెరికాలోని సమ్టర్‌లో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్లో భారత్ ద్వయం అమెరికా జంట చేతిలో పరాభం చెందారు. ఫైనల్లో రెండో సీడ్ భారత్ జంట రిత్విక్, శ్రీరామ్ 4-6, (3) 6-7 తేడాతో అమెరికా జంట ర్యాన్ సెగర్మాన్, పాట్రిక్ ట్రాక్ తో జరిగిన పోరులో వరుస సెట్లలో ఓడిపోయింది. మ్యాచ్ తొలి గేమ్‌లోనే బాలాజీ, బొల్లిపల్లి సర్వీస్ బ్రేక్ అవ్వడంతో నాల్గవ సీడ్ అమెరికన్లపై




అత్యుత్తమ ఆరంభాలను పొందలేకపోయారు. తదుపరి సెగర్మాన్, ట్రాక్ ఎటువంటి తప్పిదానికి అవకాశం ఇవ్వకపోవడంతో భారత జట్టు క్యాచ్‌అప్ ఆడింది. మొదటి సెట్‌లో బాలాజీ, బొల్లిపల్లి ఆ పాయింట్ నుండి మ్యాచ్‌ను సమం చేయడంలో విఫలమయ్యారు. అంతేకాకుండా దాన్ని 4-6తో వదులుకున్నారు. బాలాజీ, బొల్లిపల్లి రెండవ సెట్‌లో తమ మంచి ప్రదర్శన కొనసాగించి వారి అన్ని సర్వీస్‌లను నిలుపుకున్నారు. అయితే, మొదటి సెట్‌లో జరిగినట్లుగా, వారు బ్రేక్ చేయడంలో విఫలమయ్యారు. దీని వలన సెట్ టైబ్రేకర్ అయింది. దీంతో సెగర్మాన్, ట్రాక్ టైబ్రేకర్లలో చాలా దూకుడుగా వ్యవహరించి టర్నీని 3-7 తేడాతో గెలుచుకుని టైటిల్‌ను దక్కించుకున్నారు.




## మలేసియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్..

# దేవికకు టైటిల్

**న్యూఢిల్లీ:** తొలి ఇంటర్నేషనల్ ఛాలెంజ్-2025 టైటిల్‌ను భారత్‌కు చెందిన దేవికా సిహాగ్ కైవసం చేసుకుంది. మహిళల సింగిల్స్ ఫైనల్లో దేవికా తన ప్రత్యర్థి ఇషారాణి బారువాను ఓడించింది. మలేషియాలో సోమవారం జరిగిన మలేషియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్-2025లో భారత షట్లర్ దేవికా సిహాగ్ (20) మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇపోహ్‌లోని అరేనా బ్యాడ్మింటన్ పెరాక్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో, దేవిక ఆల్ ఇండియన్ ఫైనల్‌లో 15-7, 15-12తో స్వదేశానికి చెందిన ఇషారాణి బారువాను ఓడించింది. ఈ మ్యాచ్ బిడబ్ల్యూఎఫ్ ప్రయోగాత్మక 3+15 స్కోరింగ్ ఫార్మాట్ కింద జరిగింది. ప్రపంచ ర్యాంకింగ్ 100తో ఉన్న దేవిక ఉన్నత ర్యాంక్ ఉన్న ప్రత్యర్థులను ఓడించడం ద్వారా ముందుకు సాగింది. క్వార్టర్ ఫైనల్స్‌లో, ఆమె జపాన్‌కు చెందిన ప్రపంచ 36వ ర్యాంకర్ మనామి సుయిజును 15-10, 15-11 తేడాతో ఓడించింది. ఆ తర్వాత ఆమె సెమీఫైనల్లో మాజీ జూనియర్ ప్రపంచ నంబర్ 1 తస్నిమ్ మీర్‌పై 11-15, 15-9, 161-4 స్కోరుతో విజయం సాధించింది. ఇక మహిళల సింగిల్స్ డ్రాలో, అష్మితా చలిహా తన రౌండ్ 32 మ్యాచ్‌లో గెలిచింది కానీ రౌండ్ ఆఫ్ 16లో ఓడిపోయింది, ఇరా శర్మ కూడా రౌండ్ ఆఫ్ 16కి చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో ఇషారాణి బారుహ్ ముటియారా ఆయు పుష్పితారిని, సెమీ ఫైనల్స్‌లో కీషా ఫాతిమాను ఓడించిన తర్వాత ఫైనల్ చేరుకుంది. కాగా పురుషుల సింగిల్స్ ఈవెంట్‌లో మిథున్ మంజునాథ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. క్వార్టర్ ఫైనల్స్‌లో అతను 13-15, 15-11, 15-5 స్కోరుతో అడే రెస్కీ ద్విచాయోను ఓడించాడు. సెమీఫైనల్లో జాన్ జిరే లీ చేతిలో 16-18, 3-15 స్కోరుతో అతను ఓడిపోయాడు. మన్రాజ్ సింగ్ మరియు అలప్ మిశ్రా కూడా ఓడిపోయే ముందు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

# టీమిండియాలో ఫ్యూచర్ ఫాస్ట్ బౌలర్స్

## డేంజరస్ ప్లేయర్ల ఎంట్రీ

### 22 మందిని సిద్ధం చేసిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** టీమిండియాలో కొత్త రక్తం ఎక్కించి పటిష్టం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) దేశంలో కొత్త తరం ఫాస్ట్ బౌలర్లను అభివృద్ధి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తోంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ( నేషనల్ క్రికెట్ అకాడమీ)లో 22 మంది యువ, అండర్19 ఫాస్ట్ బౌలర్లుకు శిక్షణ ఇస్తోంది. ఈ బౌలర్లు ఫిట్‌నెస్ కసరత్తులు, నైపుణ్యాలను మెరుగుపరచడం, వ్యూహాలను రూపొందించడంలో నిమగ్నమయ్యారు. ఈ శిక్షణకు ఫాస్ట్ బౌలింగ్ కోచ్ ట్రాయ్ కూలీ నాయకత్వం వహిస్తున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా భారత ఫాస్ట్ బౌలింగ్ దాడి చాలా పురోగతి సాధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా రవిశాస్త్రి, భరత్ అరుణ్ శిక్షణ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ నాయకత్వంలో రాటు దేలిన సంగతి తెలిసిందే. టెస్ట్ మ్యాచ్‌లలో కూడా టీం ఇండియా బౌలర్లు తమదైన శైలిలో ఉన్నారు. కానీ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ సందర్భంగా ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ గాయాల కారణంగా జట్టు ఇబ్బందులను ఎదుర్కొంది. దీని కారణంగా హర్యానా యువ బౌలర్ అన్షుల్ కాంబోజ్‌ను పిలిచారు. కానీ అతను తన మొదటి మ్యాచ్‌లో బాగా రాణించలేకపోయాడు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫాస్ట్ బౌలింగ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో 14 మందిని లక్ష్యంగా చేసుకుని, 8 మంది అండర్ 19 ఫాస్ట్ బౌలర్లకు శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల సంవత్సరాల్లో ఈ కార్యక్రమం ముఖ్యమైన అడుగు. ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను పరీక్షించడంతో పాటు, వారు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటున్నారు. రాబోయే సీజన్‌కు పూర్తిగా సిద్ధం కావడానికి కోచ్ ట్రాయ్ కూలీ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. తుషార్ దేశ్‌పాండే, సిమర్‌జీత్ సింగ్ వంటి బౌలర్లతో పాటు, సీనియర్ వన్డే బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్ కూడా ఇందులో పాల్గొంటున్నారు. కానీ మయాంక్ యాదవ్, ఉమ్రాన్ మాలిక్ వంటి బౌలర్లు దీర్ఘకాలిక గాయం కారణంగా లేకపోవడం ఫిట్‌నెస్ నిర్వహణ గురించి ప్రశ్నలను లేవనెత్తింది. కాగా అండర్ 19 జట్టు వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. సెప్టెంబర్‌లో జరిగే ఆస్ట్రేలియా పర్యటనలో ఈ యువ బౌలర్లలో కొంతమందిని టీమిండియాలో ఎంపిక చేస్తున్నారు. భారత అండర్19 జట్టు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 7 వరకు అక్కడ మూడు వన్డేలు, రెండు మల్టీడే మ్యాచ్‌లు ఆడనుంది.

# కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో నైట్ రైడర్స్ గెలుపు

## 12 రన్స్ తేడాతో సెయింట్ కిట్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ 12 రన్స్ తేడాతో సెయింట్ కిట్స్‌ను ఓడించింది. ఈ లీగ్‌లో నైట్ రైడర్స్ తమ తొలి మ్యాచ్‌లో భాగంగా సెయింట్స్ కిట్స్ జట్టుతో తలపడింది. పరులుగు చేసింది. సెయింట్ కిట్స్ బౌలర్లలో కెప్టెన్ జేసన్ హోల్డర్, వకార్ సలామ్‌ఖీల్ రెండేసి, డొనిమిక్ డ్రేక్స్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన సెయింట్స్ కిట్స్‌కు మెరుగైన ఆరంభం దక్కింది. ఓపెనర్లు కైలీ మేయర్స్ (22 బంతుల్లో 32), ఆండ్రీ ఫ్లెచర్ (26 బంతుల్లో 41) రాణించగా, వన్‌డౌన్ బ్యాటర్ రీసీ రోసోవ్ (24 బంతుల్లో 38) కూడా






వార్నర్ పార్క్ వేదికగా టాస్ గెలిచిన సెయింట్ కిట్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన నైట్ రైడర్స్‌కు ఓపెనర్లు కొలిన్ మున్రో, అలెక్స్ హేల్స్ అదిరిపోయే ఆరంభం అందించాడు. మున్రో 50 బంతుల్లోనే శతక మార్కు అందుకున్నాడు. మొత్తంగా 57 బంతులు ఎదుర్కొని 14 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో ఏకంగా 120 పరుగులు చేశాడు. అయితే కెప్టెన్ నికోలస్ పూరన్ (13)తో పాటు, కీరన్ పొలార్డ్ (19) విఫలం కాగా, కేసీ కార్టీ ఆఖర్లో మెరుపులు (8 బంతుల్లో 16 నాటౌట్) మెరిపించాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో నైట్ రైడర్స్ 5 వికెట్లు నష్టానికి 231 ఫర్వాలేదనిపించాడు. ఇక కెప్టెన్ జేసన్ (22 బంతుల్లో 44) ధనాధన్ దంచికొట్టగా, మిగిలిన వారిలో డొమినిక్ డ్రేక్స్ (12 బంతుల్లో 20 నాటౌట్), నసీం షా (5 బంతుల్లో 17 నాటౌట్) జట్టును విజయతీరాలకు చేర్చే ప్రయత్నం చేశారు.

అయితే నైట్ రైడర్స్ బౌలర్ల విజృంభణ కారణంగా సెయింట్స్ కిట్స్ గెలుపుకు 12 పరుగుల దూరంలో నిలిచిపోయింది. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 219 పరుగులు చేసిన సెయింట్స్ కిట్స్, నైట్ రైడర్స్ చేతిలో ఓటమిపాలైంది.

# వాణిజ్యం



# భారత్‌లో 'ఐఫోన్ల తయారీ

**హైదరాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త:** భారత్‌లో ఐఫోన్ తయారిని ప్రారంభించినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. బెంగళూర్‌లో ఐఫోన్ 17ఉత్పత్తిని చెన్నైలో ఒక ప్లాంట్ ఉన్న తైవాన్ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఫాక్స్‌కాన్ 2.8బిలియన్ డాలర్ల (దాదాపు 25వేల కోట్లు) పెట్టుబడితో ఏర్పాటు చేశారు. 2024-2025 సంవత్సరంలో 3.5 కోట్ల నుంచి 4కోట్ల వరకు తయారీకి యాపిల్ నిర్ణయించింది.

ఈ ఏడాదిలో వాటిని 6కోట్లకు పెంచాలని భావిస్తుంది. అయితే వందలమంది చైనీస్ ఇంజనీర్లు ఆకస్మాత్తుగా తిరిగి వెళ్లడంతో ఉత్పత్తి ప్రారంభానికి ఆలస్యమైందని వివరించింది. వేర్వేరు దేశాల నుంచి ఇంజనీర్లను ఆహ్వానించడం ద్వారా ఉత్పత్తి ప్రక్రియ సజావుగా సాగేలా ఫాక్స్‌కాన్ చర్యలు చేపట్టింది. గత ఆర్థిక ఏడాదిలో యాపిల్ 22బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను అసెంబుల్ చేసిందని పేర్కొంది. 2025 జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయమైన ఐఫోన్లన్ని భారత్‌లో తయారైనవేనని సంస్థ సీఈవో టిమ్‌కుక్ బోర్డు సమావేశంలో వెల్లడించారు. 2024లో 7.59కోట్ల ఐఫోన్లు అమెరికాలో అమ్ముడుపోయాయయని ఎస్ అండ్ గ్లోబల్ వివరించారు. మన దేశంలో ఐఫోన్ల సరఫరాలు 21.5శాతం పెరిగి 2025లో 59లక్షలకు చేరాయని పేర్కొన్నారు.


# వాడిన వంటనూనెతో 'విమాన ఇంధనం

### -ఐఒసి ఛైర్మన్ అరవిందర్ సింగ్



**హైదరాబాద్,ఆగస్టు18, ప్రభాతవార్త:** సంపన్నుల ఇళ్లు, బడా స్టార్ హోటళ్లలో వంటకు ఒకసారి ఉపయోగించిన వంటనూనెను మళ్లీ వాడకుండా పారబోస్తారు. అయితే వృధాగా పోతున్న వంటనూనెతో సుస్థిర విమాన ఇంధనం (ఎస్ఎఎఫ్) ఉత్పత్తి చేసేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) రిఫైనరి సర్టిఫికేషన్ పొందిందని కంపెనీ ఛైర్మన్ అరవిందర్ సింగ్ సాహ్నీ వెల్లడించారు. సంప్రదాయ విమాన ఇంధనాన్ని (ఎటిఎఫ్)కు ప్రత్యామ్నాయంగా వినియోగించే వీలున్న ఇంధనం ఎస్ఎఎఫ్‌ను పెట్రోలియంయేతర ఉత్పత్తుల నుంచి తయారు చేస్తారు. లభ్యతకు అనుగుణంగా ఎటిఎఫ్‌లో 50శాతం వరకు కలపవచ్చన్నారు. 2027 నుంచి అంతార్జాతీయ విమానయాన సంస్థలకు విక్రయించే విమాన ఇంధనంలో 1శాతం ఎస్ఏఎఫ్ కలపడాన్ని మనదేశం తప్పనిసరి చేసింది. ఈ నేపథ్యంలో ఎస్ఏఎఫ్ తయారికి సంబంధించి హరియాణలోని ఐఒసి పానిపట్ రిఫైనరి, అంతర్జాతీయ సివిల్ ఏవియేషన్ సంస్థ ఐఎస్‌సిసి కార్సియా సర్టిఫికేషన్‌ను పొందిందని వివరించారు. దేశంలో ఇది పొందిన ఏకైక సంస్థ ఐఒసినే అని పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబరు నుంచి వార్షికంగా 35,000 టన్నుల ఎస్ఏఎఫ్‌ను రిఫైనరి నుంచి తయారి చేయాలనేది లక్ష్యమని వెల్లడించారు. 2027లో 1శాతం బ్లెండింగ్ నిబంధనలను అందుకోడానికి ఈ ఉత్పత్తి సరిపోందన్నారు. అయితే వంటనూనే సమీకరణను హోటళ్లు, రెస్టారెంట్లు, హల్దీరామ్ వంటి స్నాక్స్, స్వీట్స్ తయారి సంస్థల నుంచి ఎజన్సీలు సేకరించి ఐఓసీ పానిపట్ రిఫైనరికి సరఫరా చేస్తాయి. దీంతోనే ఎస్ఎఎఫ్‌ఏను సిద్ధం చేస్తారు. రంగుల తయారిలో ఉపయోగించే బుటైల్ అక్రిలేట్‌ను ఉత్పత్తి చేసేందుకు గుజరాత్‌లోని కొయాలీ రిఫైనరీలో రూ.5వేల కోట్లతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీపిసిఎల్ కోచి రిఫైనరీ తర్వాత మనదేశంలో ఇదే పెద్దదని, వార్షిక సామర్థ్యం 1లక్ష 50వేల టన్నులు. ప్రస్తుతం దేశంలో 3లక్షల 20వేల టన్నుల బుటైల్ అక్రిలేట్‌ను దిగుమతి చేసుకుంటూ..తగ్గిస్తుందన్నారు. ఏడాదికి 10వేల టన్నుల హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసే యూనిట్‌నూ పానిపట్ రిఫైనరీ వద్ద ఏర్పాటు చేసి ఎల్‌అండ్‌టీ నిర్మిస్తున్న ఈ ప్లాంట్ వచ్చే రెండుఏళ్లలో ఏర్పాటుచేయనున్నారని వివరించారు.

## జిఎస్టి తగ్గింపుతో చౌకగా వాహన ధరలు




**హైదరాబాద్,ఆగస్టు18, ప్రభాతవార్త:** జీఎస్టి విధానంలో మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్రప్రభుత్వం భావిస్తుంది. ప్రస్తుత విధానంలో నాలుగు పన్ను శ్లాబులు (5,12,18,28) శాతాలు ఉండగా ఇకపై రెండు శ్లాబులు (5,18)శాతకే పరిమితం చేయనుంది. అయితే హానికరమైన వస్తువులపై మాత్రం 40శాతం పన్ను ఉంటుందని సమాచారం. ప్రస్తుతం సంప్రదాయ వాహనరంగం అత్యధిక పన్ను రేటు 28శాతం శ్లాబ్‌లో ఉందని, అయితే అదనంగా వాహన రకాన్ని బట్టి 1-22శాతం వరకు సెస్ విధిస్తున్నారు. ఫలితంగా ఇంజిన్ సామార్థ్యం, పొడవు ప్రకారం చిన్న పెట్రోల్ కార్లపై 29శాతం నుంచి ఎస్‌యూవీలపై 50శాతం వరకు పన్ను ఉంది. అయితే విద్యుత్తు వాహనాలపై మాత్రం 5శాతం ఉంది. దీపావళి వరకు జీఎస్టి రేట్లు తగ్గితే అందుబాటు ధరలో వాహనాలు ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు.

ప్రస్తుత జీఎస్‌టి విదానంలో ఇంజిన్ సామార్థ్యం, వాహన పరిమాణానికి సంబంధించిన వర్గీకరణ వివాదాలను కొత్త పన్ను రేట్ల ప్రతిపాదన పరిష్కరిస్తుందని భావిస్తున్నారు. ఇంజిన్ సామార్థ్యం, పొడవు ఆధారంగా వర్గీకరణతో వివాదాలను పరిష్కరించేందుకు అన్ని వాహనాలను ఒకేశ్లాబ్ విధానం ఉంచే అవకాశం ఉందని తెలుస్తుంది. తక్కువ జీఎస్‌టి రేటుతో కార్లధరలు తగ్గనున్నాయి.

# లాభాల బాటలో దేశీయ మార్కెట్లు

## వేగంగా పరుగులు తీసిన సూచీలు




**హైదరాబాద్,ఆగస్టు18, ప్రభాతవార్త:** దేశీయ మార్కెట్లు భారీ లాభాల్లో ప్రారంభమ్యాయి. అంతర్జాతీయంగా అరకొర సంకేతాలు ఉన్నప్పటికీ సోమవారం మన సూచీలు వేగవంతంగా పరుగులు తీస్తున్నాయి. ఉదయం 9.30గంటల సమయంలో సెన్సెక్స్1107 పాయింట్ల లాభంతో 81,704 వద్ద ఉంది. నిఫ్టీ 361 పాయింట్లు పుంజుకొని 24,999 వద్ద ట్రేడవుతుంది. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 87.47గా నమోదైంది.

**లాభానష్టాలు...**

హీరో మోటర్‌కార్స్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఆటో, ఎంఅండ్ఎం షేర్లు లాభాల్లో ఉన్నాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, లార్సెస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఓఎన్‌జీఎస్, టీసీఎస్, స్టాక్స్ నష్టాల్లో కదలాడగా...దీపావళి వరకు జీఎస్టి భారాన్ని తగ్గిస్తామంటూ ప్రధాని నరేంద్రమోడీ చేసిన ప్రకటన స్టాక్‌మార్కెట్లకు కొత్త ఉత్సాహం నింపింది. అయితే మన దేశ రేటింగ్‌ను బిబిబి నుంచి బిబిబికి ఎస్ అండ్ పి గ్లోబల్ రేటింగ్స్ సవరించడం సానుకూలంగా మారింది. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌స్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల నడుమ జరిగిన చర్చల ఫలితం వెల్లడికాకున్న..సానుకూలంగా ముగిసాయని ఇరువర్గాలు ప్రకటించాయి. అయితే చర్చలతో రష్యా నుంచి చమురు కొనుగోలు చేసునతన్న భారత్‌కు అమెరికా సుంకాల విషయంలో ఊరట లభించవచ్చేమోనని అభిప్రాయం వ్యక్తమవుతుంది.

**జీఎస్టిపై మోడీ ప్రకటన లాభాదాయకమే..**

స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా చేసిన మోడీ ప్రసంగంలో జీఎస్టి సంస్కరణల గురించి వ్యాఖ్యనించారు. అయితే సంసంస్కరణలకు సంబంధించిన ముసాయిదాను రాష్ట్రాలకు కేంద్రం పంపించిందని, ఇందుకు అన్ని రాష్ట్రాలు సహకరిస్తాయని ఆశిస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రతిపాదత రెండు శ్లాబుల విదానాన్ని జీఎస్టి మండలి ఆమోదిస్తే, ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల్లో 12, 28 శాత శ్లాబులు తొలగిపోనున్నాయి. 5,18శాతం శ్లాబులు మాత్రమే ఉండనున్నాయి. ఇది కొత్త సంస్కరణగా మిగిలిపోతుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే ఆమోదం పొందితే ఆటో, సిమెంట్ రంగాలకు లాభాదాయకంగా మారనుంది. ప్రస్తుతం ఈ రంగాలపై 28శాతం జీఎస్టి ఉంది. దీంతో ఇన్సూరెన్స్ కంపెనీలకు కూడా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. దీపావళికి జీఎస్టి రేట్లు తగ్గితే అందుబాటు ధరలో కార్లు వినియోగదర్లను మరింత ఆకర్షిస్తాయని అంచన వేస్తున్నారు. పండుగ ఉత్సాహకానికి ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ప్రస్తుత జీఎస్టి విధానంలో ఇంజిన్ సామర్థ్యం, వాహన పరిణామానికి సంబంధించిన వర్గీకరణ వివాదాలను కొత్త పన్ను రేట్ల ప్రతిపాదన పరిష్కరిస్తుందని అశిస్తున్నారు.

## 'విశాఖ' నుంచి విదేశాలకు ఉత్పత్తులు

**హైదరాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త:** అమెరికా, ఐరోపాల్లో విక్రయించాడానికి 20కి పైగా నూతన ఉత్పత్తులను కోరుతూ దరఖాస్తు చేయనున్నాం. విశాఖపట్నం యూజియా-వీ ప్లాంట్ నుంచి ఎగుమతి చేస్తామని అరబిందో ఫార్మ సీఎఫ్‌వో సంతానం సుబ్రమణియన్ తెలిపారు. ఇప్పటి వరకు బయోలాజిక్స్ సీఎంవో వ్యాపారంపై 30 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్లామని, 2027 మార్చికి మరో 100బిలియన్ డాలర్ల ఇన్వెస్టెమెంట్ పెట్టే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్థిక ఏడాది మూడో త్రైమాసికం (అక్టోబరు నుంచి డిసెంబరు)లో తమ చైనా ప్లాంట్ లాభనష్టాలు లేని స్థాయికి చేరే అవకాశం ఉందని భావించారు. 200కోట్లకు పైగా ట్యాబ్లెట్లు ఉత్పత్తి సామార్థ్యం ఉంటే చైనా ప్లాంట్‌ను విస్తరించనున్నట్లు వెల్లడించారు. రాబోయే త్రైమాసికాల్లో గణనీయ ఆదాయాన్ని ఈ ప్లాంట్ అందిస్తుందన్నారు. 2024 నవంబరులో ప్రారంభమైన ప్లాంట్‌పై దాదాపు 145 మిలియన్ డాలర్లు (రూ.1200 కోట్లు) పెట్టుబడులు పెట్టారు. అమెరికాలోని రెండు ప్లాంట్లపై దాదాపు 70 మిలియన్ డాలర్ల (సుమారు రూ.600కోట్లు) పెట్టుబడులు పెట్టామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాటి ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశం ఉందని వివరించారు. భవిష్యత్తులో స్థిరవృద్ధిని కొనసాగించడంపై ఆశవాహకంగా ఉన్నామని, సామార్థ్యాల విస్తరణ, కొత్త ఉత్పత్తుల విడుదల, స్థిరమైన ధరలే ఇందుకు కారణమని, అమెరికా, ఐరోపా విపణులు రాబోయే త్రైమాసికాల్లో ఆదాయం వృద్ధి చెందడంతో పాటు మార్జిన్లు మెరుగుపడుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 20-21శాతం మార్జిన్ లక్ష్యాన్ని సాధించడంపై ధీమాగా ఉన్నామన్నారు. ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో అరబిందో ఫార్మ ఏకీకృత నికర లాభం 10శాతం తగ్గి రూ.824కోట్లకు పరిమితమైంది.



# బంగారం దిగేనా!

**హైదరాబాద్,ఆగస్టు18, ప్రభాతవార్త:** బంగారం ఆగస్టు కాంట్రాక్టు రూ.99,275ల కంటే దిగితే రూ.98,701- 97,941 వరకు దిద్దుబాటు అయ్యే అవకాశం ఉంది. రిస్కు తీసుకునే వాణిజ్యవేత్తలు రూ.99,484 దిగువన విక్రయించి మరింతగా దిగితే కొనుగోలు చేయడం మంచి వ్యూహమంటున్నారు నిపుణులు. ఒక వేళ సానుకూలంగా కదలాడితే రూ.1,.1,773- 1,02,347 వరకు పెరగవచ్చు. ఇంకా పెంపు అయితే రూ.1,02,811గా ఆగవచ్చు. అయితే రూ.1,00,226పైన కదలాడితే పసిడి సానుకూలంగా ఉండే అవకావశం ఉంది. అదేవిధంగా వెండి సెప్టెంబరు కాంట్రాక్ట్ కేజీ రూ.1,12,672 కంటే దిగువన ఉంటే రూ.1,09,971 వరకు ఉండొచ్చు. ఒక వేళ రూ.1,15,373 కంటే ఎగువన కదలాడితే రూ.1,16,771 నుంచి 1, 18, 074 వరకు పెరగవచ్చు ఇక ప్రాధమిక లోహాలైతే రాగి ఆగస్టు కాంట్రాక్టు సానుకూల ధోరణిలో ఉంటే రూ.893.95 కు చేరొచ్చు. అధిగమిస్తే మాత్రం రూ..900.45 నుంచి 905.45 వరకు ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.